(3) విశ్వవిద్యాలయవిద్యఅనగా కాలేజివిద్య లాభంలేదనీ, ప్రాథమిక సెకండరీ విద్యా విధానాలను బ్రతుకు తెరువుకు మార్గదర్శకాలుగా ఉండేట్లు సంస్కరించవలెనని, నేటికాలపు విద్యా ప్రముఖులు తెలుపుతున్నారు. విశ్వవిద్యాలయపు విద్య పొట్టపోషణకి నివ్వజాలదని ఆంఏరూ నిందిస్తున్నప్పుడు, ఇండియా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు పంచిపెట్టడానికిడబ్బే గనుక మిగిలేట్టయితే, రాష్ట్రాలలో ప్రాథమిక సెకండరీ విద్యావ్యాప్తి అయ్యేందుకు నిమిత్తం పంచిపెడుతుంది గాని, క్రొత్త విశ్వవిద్యాలయముల స్థాపనకోసం పంచిపెట్టదు. ఇది న్యాయం కూడానూ." ఇదే బాజ్‌పాయిగారి వాదం.

సభ్యుల అనుకూల్యం

ప్రాథమిక సెకండరీ విద్యావిధానాలే ఎక్కువ ముఖ్యమని చెపితే, కాలేజివిద్య అనవసరమని దాని కర్థంగాదని యామిక్‌ఖాక్‌గారునూ, దేశాదాధ్యాన్ని పట్టే మనోధార్ఢ్యమూ తెలివితేటలూ ఉంటవి ఇతర రాష్ట్రాల వారికన్న ఎక్కువ ధార్ఢ్యం పరిహద్దురాష్ట్ర వాసులకున్నది గనుక ఇతియులకన్న వారికి మనోధార్ఢ్యమూ తెలివితేటలూ ఎక్కువగా ఉంటవి, కాలేజి విద్య నేర్పితే, చస్పన అందుకపోగలరు, ఎక్కువ ఫలితం కల్గుకుంది, ఇతర రాష్ట్రాలతో పాటి చెప్పకుండా పరిహద్దురాష్ట్ర విశ్వవిద్యాలయ స్థాపనకి ఒప్పుకొనవలసిన దని మూర్తిగారునూ తీర్మానాన్ని బలపరిచిరి.

"ఏట 1¾ లక్షలివ్వలేరా? క్వయాం గారు"

"పరిహద్దురాష్ట్రవిశ్వవిద్యాలయానికిఏటపోతే ఖర్చు 2¾ లక్షలు. సగపాలు పరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారే భరిస్తారు. 1¾ లక్షలు ఏట ఇండియా ప్రభుత్వమివ్వలేదా? తను కణిగి మణిగిఉండే పరిహద్దురాష్ట్రపు కొండజాతులను పంతోషపెట్టడానికి ఏర్పాటుచేసే విద్యాలకే అవుతున్న జే 2¾ లక్షలఖర్చు. అల్లరి చెయ్యకుండా ఉండటము కోసము, కొండజాతులవారికిచ్చేలంచాల క్రింద 7½ లక్షలు ఖర్చవుతున్నదే. ఈ సొమ్ములు ఫలించి విద్యనేర్చితేనే వారు బాస్యతను నుద్రించిన మంచి పౌరులుగా తయారవుతారు. కాంతి కష్టపడే అవకాశము కలుగుతుంది. వారి అల్లరులు మానిపోతవి ఇందు కోసము 1¼ లక్షలు ఖర్చు పెట్టి విశ్వవిద్యాలయము స్థాపించలేరా? పరిహద్దు రాష్ట్రపు కొండజాతులను యుద్ధములో ఆణిచి పెట్టడానికి ఏటా 2 కోట్లు ఖర్చు పెడుతూ కాశ్వత్‌ప్రయోజన కారియైన విశ్వవిద్యాలయము కోసము 1¼ లక్షలు ఖర్చు పెట్టడము గణ్యమా" అని తీర్మాన ప్రతిపాదకులైన జుబ్బుల్ క్వయాంగారు ఘాటైన ప్రశ్న లడిగిరి.

"ప్రాథమిక సెకండరీ విద్యావిధానాలను మహా అభిమానించటే టట్టిప్పుడు చెపుతున్నాగ. 25 లక్షలమంది కొండజాతి ప్రజలకూ 5 సెకండరీపాఠశాలలున్నవి. ఇదేనా ప్రాథమిక సెకండరీవిద్యలకు రాష్ట్రాలలో వ్యాప్తి పొందించడం" అని బాజ్‌పాయిగారి వాదనను ఎదుర్కొనిరి.

తీర్మానం నెగ్గుట

వోట్లు లెక్కించకుండా తీర్మానం నెగ్గెను.

వర్తకపు టూడంబడికనుగురించి

తీర్మానం

"ఇంగ్లండుకు ఇండియాకున్నట్టి ఋణమున్న వర్తకపు సంప్రతింపులు ఫలిస్తే తదిరే వర్తకపు టూడంబడికనుగాని మరి ఏ ఇతరదేశానికో, ఇండియాకు మన్నట్టి తదిరే వర్తకపుటూడంబడికనుగాని భారత శాసన సభాభిప్రాయాన్ని కనుక్కొన్న తర్వాతగాని ఇండియా ప్రభుత్వంవారు స్థిర పరచరాదు."అనే తీర్మానాన్ని సత్యమూర్తిగారు నీరవంగా ఉండటంవల్ల కుర్చీలో కూర్చొనేప్రతిపాదించిరి.

ప్రభుత్వవాగ్దానాలను సంతానంగారు తెలుపుట

"ప్రభుత్వ సభ్యులైన ప్రభుత్వాగాను 1936 వలో వర్తకపుటూడంబడికల విషయంలో మాత్రం భారతశాసనసభకే నిర్ణయాధికారముస్తుంది. ఇండియాప్రభుత్వంవారు భారతశాసనసభలో చెప్పినట్లు నడుచుకుంటూగా. అని ఈ భారతశాసనసభలో తెలిపియుండిరి. కాని ఇంగ్లండుతో చేసుకొనే వర్తకపుటూడంబడిక మైన భారతశాసనసభాభిప్రాయాన్ని కనుక్కొనవలెనని మొన్నటి సమావేశంలో సత్యమూర్తిగారి ఆజ్ఞర్మెంటు ప్రతిపాదన వచ్చిన వచ్చినపుడు వర్తకపుటూడంబడికల విషయంలో పూర్తి అధికారం మాదే, భారతశాసనసభాభిప్రాయాన్ని కనుక్కొనవలసినదని మమ్మల్ను నిర్బంధించే చట్టం ఏదీ లేదని చెప్పిరి. మైదెండు ప్రభుత్వప్రత్యుత్తరాలు పూర్తిగా పరస్పరవిగుద్ధంగా ఉన్నవి.

భారతశాసనసభాభిప్రాయ ప్రకారంకాదు. ఇంగ్లాండులోని ఇండియా మంత్రి ఉత్తరువుల ప్రకారమే మేమునడవలసినది అని ఇండియా ప్రభుత్వం చెప్పటంవల్ల భారతశాసనసభకు మిలితమున్నది సలహాయిచ్చే అధికారమే, ఆ సలహా నడగవలసిన విధిహక్కా మాకు లేదని అంచే ఇహమూశేలేదు.

ప్రజలెన్నుకోటం మూలంగా సభ్యులైనవారిలో మూడవవంతును తమ మైపుకుత్రిప్పుకుంచే, ఎన్నుకోబడిన మిగత సభ్యు లందరూ కలిసినా ప్రభుత్వంవారికే ఆధికసంఖ్య లభిస్తుంది. ఎందుకంటే ప్రభుత్వంనామినీలు చేసినబలగంకెచ్చది. అట్లాఉండిమాకూడా ప్రభుత్వంవారు వర్తకపుటూడంబడికమీద వోట్లు పుచ్చుకోడానికి జంకితే; ఈమూడవవంతు మంది ఏనా తమ కనుకూలంగా వోటు చేయరేమో అనే భయమే కారణం. ప్రజలెన్నుకొన్న సభ్యుల కెవ్వరికీ ఇష్టంలేని వర్తకపుటూడంబడికను ఇండియా నెత్తికెమట్టుతారా? అని సంతానంగారు ప్రశ్నించిరి.

ఆంగ్లేయసభ్యుడు తీర్మానాన్ని ఆమూలాగ్రంగా ఆక్షేపించుట

వర్తకపు టూడంబడికను ఇండియా ప్రభుత్వం వాత దీర్ఘ సంప్రతింపుల అనంతరం ఏకేళుతో నైనా తుదుర్చుకొన్న తరువాత భారతశాసన సభవద్దన్నా మార్పులుచేసినా, అంతకష్టపడి ఒడంబడికను తుదుర్చుకొన్నా భారతశాసనసభ వద్దంటుందన్న కోపంతోనేమోగాని ఇండియా ప్రభుత్వం ఒడంబడిక చేసుకోటానికి ముందుకోరాదు. ఈ ఒడంబడిక కోపం సంప్రతింపులు జరుగుతున్న సమయంలో భారతశాసనసభయొక్క అభిప్రాయాన్ని కనుక్కోటానికి ఎట్లాపిలుస్? ఇంకా ఏమినిర్ణయం కాలేదు గనుక, భారతశాసన సభయొక్క అభిప్రాయాన్ని దేన్నిగురించి కనుక్కోటం? కాబట్టి ఒక్కటీకేడెన్నది. భారతశాసనసభ ఎన్నుకునే ఒక చిన్న ఉపసంఘానికి, సంప్రతింపులు ఎప్పుడెప్పుడెట్లా జరుగుతున్నదని ప్రభుత్వంవారు తెలియచెప్పడం సభాభిప్రాయాన్ని ఈవిధంగా మాత్రమే కనుక్కోటానికి పిలున్నది. ఒటావా ఒడంబడిక సమయంలో ఇట్లాంటి ఉపసంఘ నియామకానికి కాంగ్రెసు పార్టీ అంగీకరించలేదు." అని జేమ్సుగారు తీర్మానాన్ని ఆమూలాగ్రంగా ఖండించిరి.

ప్రభుత్వ సమాధానం

ప్రభుత్వ కార్యదర్శి జేగారు తమ వాదంలో ని విషయాలను తెలిపిరి. (1) కార్యనిర్వహణ బాధ్యతలేని, భారతశాసనసభ చెప్పే సలహాలలో సబబు ఉండదను.

ఒడంబడిక కుదురుచా?

(2) ఇంకా వర్తకపు టూడంబడిక కుదురుతుందో కుదురదో ఆనే సందేహము గడవలేదు గనుక భారతశాసన సభాభిప్రాయాన్ని కనుక్కొనుట సుసాధ్యం తీసుకోడమా తీసుకోకపోవడమా అనేవిషయం ప్రభుత్వంవారు యోచించలేదు.

"ఆర్థికస్వాతంత్ర్యమున కర్థం"

(3) ఇండియాకు ఆర్థికస్వాతంత్ర్యమున్న దనటానికి ఆధారం ఇండియా ప్రభుత్వం భారతశాసనసభ కలిసి వర్తకపు టూడంబడికల విషయమువంటిగాని ఇతర ఆర్థిక విషయాలలోగాని చేసే నిర్ణయాన్ని ఇంగ్లండు కొదనదను ఆనటమే.

జిన్నాగారి ప్రశ్న

భారతశాసనసభకు ఇండియా ప్రభుత్వానికి ఏకాభిప్రాయం కుదరకపోతే ఏమవుతుంది అని జిన్నాగారడిగిన ప్రశ్నకు ఇండియా ప్రభుత్వపు మూలే చెల్లుతుందని ప్రభుత్వ కార్యదర్శి బదులు చెప్పెను.

జిన్నాగారు:— ఐతే ఇండియాకు ఆర్థిక స్వాతంత్ర్యం ఏదీ?

ప్రభుత్వ కార్యదర్శి:— ఇండియా ప్రభుత్వంతో భేదాభిప్రాయపడ్డప్పుడు భారతశాసనసభకు ఈ ఆర్థికస్వాతంత్ర్యం లాభించదు.

సుంకముల హెచ్చింపును వోటుకు పెట్టుదురు

ఇంగ్లండుతో కుదిరే వర్తకపు టూడంబడిక ప్రకారము ఇప్పటికన్న సుంకములు హెచ్చిస్తే, ఆసుంకముల హెచ్చింపులను భారతశాసనసభలో వోటుకుపెట్టెదరు. ఇదే ప్రభుత్వపక్షమునకు చెప్పగలిగినమాట.

ఒడంబడికను మార్చటియన్న నక్కరలేదు

ఒడంబడికలో భారతశాసనసభను మార్పులు చెయ్యనియ్యనక్కరలేదు. ఇష్టమూ అయిష్టమూ అని మోడీగారను బతోరీగారును తెలిపిరి. ఒడంబడిక దేశానికి లాభకరమైతే వోటుకుపెట్టడాని కిభయమెందుకు అనిశ్యాంలాల్‌గారు డికించిరి.

జిన్నాగారు

ఇండియా ప్రభుత్వంతో భారతశాసనసభ ఏకీభవిస్తే ఇండియాకున్న ఆర్థికస్వాతంత్ర్యాన్ని అనభవించటానికి వీలుకుంటుందని చెప్పినమాటకు జిన్నాగా శ్చర్యపడుతూ, ఇండియా ప్రభుత్వంతో భేదించుటానికిభారతశాసనసభకు సమర్థత వీనాటికి కలగకుండుటకు సాక్ష్యమిదా ప్రశ్నించిరి.

"సుంకాలుహెచ్చే విషయాలలోమాత్రం వోటుతీసుకోడం రాజ్యాంగబద్ధప్రకారం తప్పని పరి. ఒడంబడిక ఆలకటిపైనా సభాభిప్రాయం కనుక్కోకలసిందనే మూఢవిశ్వాసం వీడాలి. ఇట్లాంటి అవకాశం కల్పించకపోతే, ఏమో గుఱ్ఱము ఎగురవచ్చు ఉన్నది అని ఒడంబడికను ప్రజలు సందేహిస్తారు. ప్రజలసందేహం అపనమ్మకం ప్రభుత్వద్రోహానికి కారణమా?"అని జిన్నాగారు హితవుచెప్పిరి.

తీర్మానం నెగ్గుట

ఈ తీర్మానంగూడా వోటుచేకుండా నెగ్గెను.

(అ పె)

రాజమండ్రి మునిసిపల్ వ్యవహారములు

మినిటు బుక్కును లాగుకొనుటకు ప్రయత్నము

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, మార్చి 31:—


12 మరు సభ్యులు వ్రాతమూలకముగా పంపిన కోరిక ప్రకారము చుక్కా ఆప్పలస్వామిరెడ్డి, చైర్మన్‌గారు 31 తారీఖు, మరువారం మధ్యాహ్నం గం 11-30 లకు మ్యూనిసిపల్ హాలులో పురపాలక సంఘసమావేశమును బిలిచిరి. 24 మరు సభ్యులు సభకు హాజరైరి. చైర్‌మన్ గారు గం 11-40 టలకు అధ్యానాధిపత్యము వహించిరి.

చైర్‌మన్ గారు, కార్యక్రమమును జరిగించుటకు కష్టపడే పదినిమిషములు గడచినదనియు, కాబట్టి సభ్యులు కాలహరణము చేయక 'ఏజెండా'లోని హంశములన్నియు జరిగించవలెనియు, మొదటి విషయమైన బజ్జెటును తాను చదువుచున్నానియు నుడివిరి. రావుబహదూర్ పోకల గోవింద రావు నాయుడుగారు మాట్లాడుచు కాలపరిమితి తక్కువగా నుండుటచే కడపటివిషయమును మొదట ప్రారంభించవలెనని రి. ఆయభిప్రాయము ఖండించుచు పప్ప ఆప్పలస్వామిగారు ప్రజలకు సంబంధించినవగుటచేత బజ్జెటునే మొదట లెక్కించవలెనని రి. శివరాజు వెంకట రామారావుగారు కూడ బజ్జెటును ప్రథమముననే ప్రారంభించవలెనియు, అందు సైకిల్ పన్ను ఇంకవరకు కొన్నిలలవారు తీర్మానించిన ప్రకారము ఒకరూపాయకు తగ్గించి చూపించవలెనియు నుడివిరి. చైర్మన్‌గారు జవాబు నిచ్చుచు సైకిల్ పన్నువిషయములో యిదివరకు కమీషనరు గారు తగ్గించి బజ్జెటులో చూపలేదనియు, పిమ్మట పౌరులవద్దనుండి మహజరు పిటీషనులు వచ్చుటచేత తగ్గించి చూపిరనియు పన్ను తగ్గించియే వనూలు చేయుటకు నిర్ణయ నుడివిరి.

పిమ్మట దంగేటి నారాయణస్వామిగారు బజ్జెటు నింక తొందరగా ఆమోదించుట భావ్యము కాదనియు, సెమ్మరిదిమాద యోచించవలసియుండెనను కాబట్టి ఈ విషయమును ప్రస్తుత మాపుచేయవలెనియు నుడివిరి. షేక్ అబ్దుల్లా గారు మాట్లాడుచు సైకిలుపై పన్ను తగ్గించుట న్యాయ మనియు, ఆపన్ను తగ్గించుచు ప్రజలకు సంబంధించిన దనటచేత బజ్జెటు నామోదించవలెనియు, నుడివిరి. ఉండవల్లి శంకరకోటీశ్వర రావుగారుకూడా బజ్జెటు విషయము మొదటనే తీర్మానించవలెనిరి. అప్పటికి పది నిమిషములు తక్కువగా పంద్రెండుగంట లగుటచేత సభ్యులు యాపన్యాసములకు వెంట వెంటనే సహాప్తము చేయవలెనియు చైర్మన్ గారు కోరిరి. పిమ్మట దంగేటి నారాయణస్వామిగారు తమ ఆబ్జక్షన్ మెంటు మోషన్‌పై మాట్లాడుచుండగా, కాలవ్యవధి తక్కువగా నున్నదనియు, కాబట్టి బజ్జెటు ప్రసంగమునకే చర్చించుటకు సభ్యు లభిప్రాయపడుచున్నా రనియు, అందువలన బజ్జెటులోని అంశములను చదువుచున్నామనియు, నుడువుచు బజ్జెటు హంశములను చదువ నారంభించిరి. అప్పటి మాట్లాడుచున్న ఆల్లాన సోమలింగంగారు బజ్జెటు నావిభముగా వ్యాకు చేయుట న్యాయము కాదనియు, అరగంట కాలములో ఆన్ని హంశములను పూర్తిచేయుట నమ్మి దగినవి కాదనియు, నుడివిరి. చైర్మన్ గారు తిరిగి బజ్జెటులోని హంశములను చదువ నారంభించు నప్పటికి సభ్యులలో కోలాహలము ప్రబలి అంతకంతి కెపుడ్వయయ్యెను అప్పటికి పంద్రెండు గంటలకు రెండు నిమిషములు మాత్రమే తిప్పవ యుండెను. చైర్మన్ గారు, బజ్జెటు నామోదించుట మీకు సమ్మతమేనా యని కొందరి సభ్యుల పడుగగా వారు సమ్మతించిరి. ఆ ప్రకారముగా 'మినిటు బుక్కు'లో చైర్మన్ గారు వ్రాయుచుండగా ఒక కౌన్సిలరు చైర్మన్ గారి ఆచరణను నిరసించుచు సమ్మతించినట్లు వ్రాయవలదని మినుటు బుక్కులు లాగుటకు ప్రయత్నించి. కాని షేక్ అబ్దుల్లా, దాసరి కన్నయ్యరెడ్డిగార్లు మొదలయినవారు అడ్డువచ్చిరి. అప్పటికి సభలో షేకలు కలకలము యెక్కువకుటచే కమీషనరుగారు పరిస్థితులు ప్రమాదించక పూర్వమే మినిటు బుక్కును కాపాడిరి. మినిటు బుక్కులో బజ్జెటు ఆమోదించినట్లు వ్రాసిరి.

సమావేశము పూర్తియయి చెయిర్మన్‌గారు తమ పదవిని వదలు నప్పటికి గం 12-2 నమిషములయినవి.

సమాజముగానే మీరు
"బక్కపలచనగాను"
జబ్బుగాను, బలహీనముగాను
నీరసముగాను ఉన్నప్పటికి



మందులు మాకులు లేకుండ 10 రోజులలో పరిపూర్ణమైన ఆరోగ్యము, పుష్టి, బలము, 5 పౌండ్ల గట్టి మాంసము, సమకూర్చుకొనుడు.

"వైకెల్పు" మాత్రలు అద్భుతమైనవి. వీటిలో సముద్రసంబంధమైన ఖనిజములు గలవు. అయోడిన్ ఆహారము కలదు. పుట్టుకతోనే బక్కపలచనగాను, బలహీనముగాను నీరసముగాను నున్న వేలకొలది స్త్రీపురుషులకు మంచి యౌవనము, దేహ సౌష్టవము పుష్టి కలుగజేసినవి.

పుట్టినపుడే బలహీనముగా నుండి యేది భుజించినను పీసమెత్తు బలమైనను పొందకుండ యున్న స్త్రీపురుషులకు ఇపుడు మంచి మార్గము దొరికినది. ఈ క్రొత్త సాధనమువలన వారు పదిరోజులలో 5 పౌండ్ల బరువు తూగెదరు. ఒక నెలలో 20 నెలలు 40 పౌనుల వరకు బరువు హెచ్చుట అసాధారణమైన విషయము కాదు.

"వైకెల్పు" మాత్రలు త్వరగా ఆరుగునట్టి పసిఫిక్ మహాసముద్ర సంబంధమైన ఖనిజములతోను అయోడిన్ ఆహారముతోను తయారు చేయబడినవి. బలహీనముగా నున్నవారికి ఎంతో మేలొనగూర్చి భీమబలము నిచ్చును.

6 వైకెల్పు మాత్రలలో 15 పౌనుల "టూమెటోస్" లో కంటే యెక్కువ లోహాము, తామ్రముగలదు. ఒకపౌను "క్యాబేజీ"లో కంటే యెక్కువ ఖనిజము కలదు. పచ్చముల్లంగిలో కంటే యెక్కువ భాస్వరము కలదు. మీరిది వరకు యెన్ని మందులు వాడినను, నేటినుండియీ వైకెల్పు మాత్రలను వాడి చూడుడు. ఖర్చు ఆణాలు ఖర్చుకు యోచింపవద్దు. కండపుష్టి, బలము ఆరోగ్యము, నరముల పటుత్వము గలిగి సౌఖ్యమొందెదరు.

వైకెల్పు మాత్రలను సేవించిన యెడల చలిజ్వరము, బలహీనత, చికిత్సబోవుట, నీరసముగా నుండుట మొదలయిన వాటిని యెదుర్కొనుటకు కావలసినంత శక్తి, పటుత్వము జీవామునకు సమకూరును. ఇదివరకు మీరు యెన్ని, ఔషధములను వాడినను, యెన్ని చికిత్సలకు లోనయినను, యీ నూరు వైకెల్పు మాత్రలను వాడియాడుడు.


ఈ మాత్రలు మీ డీలరువద్ద లేనిచో, 100 మాత్రలకు రు 2-12-0 లు గాని లేక 225 మాత్రలకు రు 5-4-0 లు గాని దిగువ అడ్రసునకు పంపి లెప్పించుకొనుడు.

ముల్లర్ అండ్ ఫిప్పు (ఇండియా) లిమిటెడ్. 15 (41-15) సంకురాయచెట్టిపేట్, మదరాసు.

లోహము.	భాగస్వేయంను.
అయొడిన్.	గొంతుబిళ్లలు నిస్సత్తువ
ఇనుము ..	చెడుచర్మము-నరములు పాండు, తలనొప్పి, నీరసము,
రాగి ..	పాండు, దుర్బలత
కాల్షియం.	కడుపులో బాధ, చర్మవ్యాధి, గర్భిణీల పుప్పిపండ్లు
ఫాస్ఫరస్.	మెదడుయొక్క బలహీనత, యెదుగకుండుట.
సోడియం.	కడుపు, మూత్రపిండముల వ్యాధి, కీళ్ల నొప్పులు.
ఔరము ..	ఆమ్లాధిక్యత, గుండెజబ్బు, మలబద్ధకము.
మెగ్నీషిం	తక్కువబరువు, చర్మవ్యాధులు.
గంధకం..	మలబద్ధకము, రక్తము, లీవర్ బలహీనత.
మాంగనీజ్	పాండు, వాతరోగములు, పిప్పిపన్ను.


"వైకెల్పు" మాత్రలు రోగనిరోధకముగా తూకము హెచ్చించి ఆరోగ్యమును పెంపొందించును.

VIKELP
HEALTH and BODY BUILDING TABLETS
"వైకల్పు"



రెండుగ్రుడ్లు మంచివిగా నుండవలెను





అనుమానమునుగాన్న ఒక్కస్రద్ధు రొట్టెంతయును చెరుపును.

నిర్దుష్టమైన మంచి భీమాసహాయము ఆగర్భ జీయమైన పాలిసీ లక్షణములతో ప్రారంభమై క్లెయిముల శీఘ్రపరిష్కారముతో నుగియును. ఈరెంటిలో యేది లేకపోయినను భీమా ఉద్దేశ్యముల కన్నిటికి భంగముచేయును. అసహాయమైన భీమావారసుల దాగుల ప్రయోజనముల కక్కరపడవచ్చుటలు వార్డన్ యొక్క ఇన్సూయిసుపరిష్కారపద్ధతులు ప్రత్యేకముగా యేర్పాటు చేయబడినవి. ఆవశ్యమైన కాగితములను తయారుచేయించుటకును, ఇన్సూయిసులను శీఘ్రముగా పరిష్కరించుటకును కంపెనీవారు తమ ప్రతినిధులనే నియమించెదరు. పాలిసీహోల్డర్లయిందు వార్డన్ కంపెనీవారికి గల సేవాసహాయ సౌహార్దదృష్టికి యిది యొక నిదర్శనము.

మీ వ్యక్తిగతరక్షణపు జేర్పాటులకై అవధారయంతమైన మా సలహాను పొందుడు.

The WARDEN

యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు : అహమ్మదాబాదు

బ్రాంచీలు: 235, హారిస్‌రోడ్, బొంబాయి - 21, ఓల్డుకోర్టు హౌస్ స్ట్రీటు కలకత్తా. 180, బుద్వార్‌పేట, పూనా - 5, యెర్రబాలుచెట్టిపేట్, మదరాసు.

సబ్ బ్రాంచీలు, యేజన్సీలు హిందూదేశమంతటను గలవు.

మదరాసు లెజిస్లేటివ్ నిబంధనలు

భాషాప్రయుక్తరాష్ట్ర విభజన తీర్మానము

'మదరాసురాష్ట్రము కృత్రిమకుటుంబముగాని సహజమైనదిగాదు'

సర్ కె. వి. రెడ్డినాయుడుగారి సవరణ ఓడిపోవుట

మదరాసు, ఏప్రిల్ 8:—

మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలు, మొన్న సాయంత్రము మరల సమావేశమైనప్పుడు భాషాప్రయుక్త రాష్ట్రవిభజన తీర్మానము చర్చకు వచ్చినది.

తమిళ, తెలుగు, కన్నడ, మళయాళభాషలు ఎక్కువగా మాడబడుచున్న ప్రాంతములను స్వతంత్ర పరిపాలనగల రాష్ట్రములుగ వలయు నంతిత్వరలో ఏర్పాటుచేయుటకు ప్రయత్నము చేయవచ్చునని, ఈ సభవారి అభిప్రాయమును, ఇండియా ప్రభుత్వచట్టము 290 సెక్షను ప్రకారము సార్వభౌమనిప్రభుత్వమునకు తెలుపవలసి వదిగ యీ సభవారు సిఫార్సుచేయుచున్నారు.

వైతీర్మానమును కాశీనాధుని పూర్ణచంద్రి కార్జునుడుగారు ప్రతిపాదించుచు, భాషాప్రయుక్త రాష్ట్రవిభజనము కొరయుటను ఆంధ్రోశవ ఎన్ని ఏండ్లమండి జరుగుచున్నను, నేము యీ విషయమున శ్రద్ధతో పనిచేయవలసిన అవసరము వచ్చినదనియు, రాష్ట్రపరిపాలన సక్రమముగ సాగవలయుటనిన, ఏకభాషా రాష్ట్రముగా నుండుట కంటె ద్విభాషా రాష్ట్రముగా నుండుట మంచిదికాదనియు, ఏకభాషా రాష్ట్రముగా నున్నపుడు ప్రజలు పరిపాలనయందు ఎక్కువ శ్రద్ధతీసుకొని ఉత్సాహముతో పనిచేయుదురనియు, ప్రస్తుతమున్న రాష్ట్రముల నిర్మాణము ఎంతమాత్రమును యుక్తమైనది కాదనియు, విదేశీయులు తమ పరిపాలనను దృఢముగా సాగించుకొనుటకు రాజనీతి నుపయోగించి యిట్లు చేసిరనియు, యీ రాష్ట్ర నిర్మాణవిధానమును పూర్తిగా మార్చవలయుననియు, అనేకమంది ప్రభుత్వాధికారులు, సుప్రసిద్ధ రాజకీయవేత్తలుగూడ భాషాప్రయుక్త రాష్ట్రవిభజనమే పరిపాలనకు సక్రమమయిన పద్ధతియని చెప్పియుండిరనియు, కాంగ్రెసువారు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానకు గ్రహించియే, కాంగ్రెసు రాష్ట్రములు భాషాప్రయుక్తముగ విభజించిరిగాని, భాషాభివృద్ధికిగాని, జనాభ్, రాష్ట్రాదాయములను పరిగణించిచూడినచో తమిళ, ఆంధ్ర, కన్నడ, కేరళరాష్ట్రములను వేరువేరుగ ఏర్పాటు చేయుటకు వీలున్నదనియు, ఆంధ్రరాష్ట్రనిర్మాణమును గురించి యిక ఆలస్యము చేయుటకు వీలులేదనియు, ప్రజాభీష్టమున పాత్రులగు ప్రభుత్వమువారు వెంటనే ఆంధ్రులకు ఎన్నో ఏండ్లనుండి ప్రత్యేక రాష్ట్రమునకు చేయుచున్న ఆందోళనకు ఊరటనిచ్చి వారిలోలిక ఫలితమునట్లు చేయుగల బాధ్యత ప్రభుత్వమువారిదనియు, పలికిరి.

తరువాత వి. వి. జోగయ్యపంతులుగారు మాట్లాడుచు పరిపాలకులను, ప్రజానాయకులనుగూడ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాపేక్షలిసి, ప్రత్యేక రాష్ట్ర ముగానుండుటకు ఆంధ్రదేశమునకునగల అర్హతలను గుర్తించియే యున్నారనియు, కాని అల్లు ప్రత్యేకరాష్ట్రమును సిర్మించుటపోవుటకు కారణము. బ్రిటిషువారు ఫెడ్డగా బ్యూతనుపంపాదించు కోరికను మాత్రమే కలిగియుండిరిగాని, ఆరాజ్య మును సక్రమముగా పరిపాలించు ఉద్దేశము నుకలిగియుండకపోవుటయే అనియు, ఆంధ్ర, తమిళ, కన్నడ, కేరళ దేశములలోని సుప్రసిద్ధనాయకులు, ఆయాదేశములను ప్రత్యేక రాష్ట్రము లుగా నేర్పరచుట కెదిపరకే అందోళనచేయుచుండిరనియు, కాంగ్రెసువారుకూడ భాషాప్రయుక్త రాష్ట్ర విభజనావశ్యకతను గుర్తించియే, కాంగ్రెసురాష్ట్రములను అట్లు విభజించిరనియు, సైమనుకమిషను వారు ప్రత్యేకరాష్ట్రము గానుండుటకు ఈయిరాష్ట్రములను గలిగియుండవలయునని తొన్ని నిర్ణయములు చేయుగా, ఆ నిర్ణయము ప్రకారము అన్ని యోగ్యతలను కలిగియున్నది. ఆంధ్రదేశ మెక్కువకాలము ఆలనియు, ప్రత్యేక విశ్వకళాపరిషత్తు, ఎన్నో హైకోర్టులు, ఎన్నో వ్యాపార కేంద్రములు కలిగియున్నను, ప్రత్యేకహైకోర్టు, ప్రత్యేకగవర్నరును కలిగియుండకపోవుటచే ఆంధ్రదేశము ప్రత్యేకరాష్ట్రము కాలేకపోయినదనియు, ప్రత్యేకరాష్ట్రమువచ్చినచో, అంతకు కాలవసిన పరిపాలకోద్యోగులను ఆసమస్యమయిదేశంనుండే అమర్చుకొనవచ్చుననియు పలికిరి.

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు తీర్మానమున కొకసవరణను ప్రతిపాదించిరి. తీర్మానమున '290 సెక్షను' అనుపదమును తొలగించవలెనని యును, తీర్మానమునందలి భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతము నాచరణయం దంచుటకు మొట్టమొదటి నియు, తొమ్మిది మంత్రిపుంగవులు, సర్ కె. వి. రెడ్డి నాయుడుగారు తెలిపిన చట్టసంబంధ మును ఆపత్తిపరణలకు వినూధాన మొదగెదనియు నుడివిరి. భారతిప్రభుత్వనిర్మాణ శాసనమునందలి 290 వ సెక్షనుక్రింద, శాసనసభలవారి రిపు డీ భాషావిభక్తరాష్ట్రాల గోయమన్నా రని చెలం పుబలవలన, సత్వరసిద్ధి కాలంకము గలుగునని రెడ్డి గారు వ్యాఖ్యాన మొనర్చిరి. అది పొరబాటు. నిసెక్షనును ఉదహరింపకపోయిననుగూడా, ఇపు డా సెక్షనుక్రిందనే చర్యతీసుకొనవలసియుండు ను. ఇండియా మరియొక సెక్షనులేదు. ప్రొవిన్సన్ మెంటు ఆఫ్ ఇండియా ఆక్టు ఇపుడు అమలులో లేదు. కనుక, ఆ యాక్టుక్రింద చర్య తీసుకొనుటపు వీలులేదు. 290 సెక్షనునందు ఫెడరలు ప్రభుత్వము ఫెడరలు శాసనసభలను, గూర్చి శిఫార్సు చేయవలెనని యుండుటచే, సదరు ఫెడరేమను వచ్చువరకును, ఈ తీర్మానమునందలి భాషాభక్తరాష్ట్రనిర్మాణము నిలచియుండవలసివచ్చు నని రెడ్డినాయుడుగారు మరియొక పండితయుక్తిని చెలిపి. ఆపండితయుక్తి నిరాధారమైనది. నూతన రాజ్యాంగశాసనముందలి 313, 316 సెక్షనులను పరిశీలించినయెడల, ఫెడరేమను వచ్చువరకు, ప్రస్తుతమున భారత ఆసెంబ్లీ, స్టేటుకౌన్సిలు లే ఫెడరలు శాసనసభలకు బదులు వ్యవహరించునని స్పష్టపరుపబడెను. కనుక ఆట్టి పండితయుక్తులు అక్కరలేదు. రాజ్యాంగచట్టమును పురస్కరించుకొనియే ఈ తీర్మాన మొనర్పబడెనని చెలం పుబడుగానా, ఇదివరకటి తీర్మానములవలె దీనిని గుండ, కేవలము అభిప్రాయప్రకటనమాత్రము నుండేరా దను భావముతో, ఈ తీర్మానమునకు గల ఆధికారమును వ్యాఖ్యానించుకొనుగానా నీసెక్షను ఉదహరింపబడెను. ఇందువలన, ప్రభుత్వమువా రీవిషయమున జంటసే నిరాలచ్యముగ వ్యవహరించుటకు వీలుపండును.

ఇతరప్రాంతములను కాలక్రమమున ప్రత్యేక రాష్ట్రములుగ నిర్మించినను, సిద్ధముగనున్న ఆంధ్రరాష్ట్రనిర్మాణమును వెంటనే నిర్మింపవలెనని గోరుచు, రెడ్డినాయుడుగారి రొక పవరణనుప పాదించిరి అన్ని విషయములను బాగుగ నాలోచించియే, తీర్మానమీ విధముగ రచింపబడెను తీర్మానము రెడ్డినాయుడుగారు సూచించినరితిని రచింపబడకపోవుటకు బలమగుకారణములుగలవు. ఏ విషయమునగాని మూలసూత్రమును గురించి, ఏకీభావము కుదిరినయెడల, మిగిలిన ఇతరవివరములనుగురించి సులభముగ ఏకీభావములభించును. అటులగాక, వివరములగురించిగూడ ఇపుడేచర్చల ప్రారంభించి, వివాదములతో కలహించుకొనుసెడల, అపజయమే కార్యసాధనకు ప్రతిబంధకమగునన్నదను విషయమును గమనింపవలెను. అన్నిటికంటెను ప్రస్తుతము ముఖ్యమయినది చరిహద్దు వివాదములనుగాని యితర వివాదములగాని సంభవింపకుండచేయుటప్రధానమంత్రిగారు ముగించుచు, ఈ తీర్మానమును తీర్మానమునంటలి ఆశయమును నాశపమొనర్పుట నాయభిప్రాయ మైయెడల సర్. కె. వి. రెడ్డినాయుడుగారి పవరణను ఆంగీకరించియుండును. కాని నా కట్టియుద్దేశము లేదు. భాషాసిభక్త రాష్ట్ర విభజనమునుగురించి నివ్వక్లలుపృదయముతో పర్యవసుగ సాధింపవలెననియే నేను కోరుచున్నాను. కనుక పవరణను నిరాకరింపవలె ననిగోరుచున్నాను అని రాజగోపాలాచారిగారు నుడివిరి.

జె. ఏ. పల్లానాగారు మాట్లాడుచు, రాష్ట్ర నిర్మాణమునకు తగినయోగ్యతలు ఎవరిపున్నవి, అని ఆలోచించిచేయుకార్యాలకరాష్ట్రాపేక్షప్రథమ గణనీయమునగాకున్నదనియు, కన్నడరాష్ట్రము రెండు భాగములు చేయబడి, బొంబాయి రాష్ట్రములోకొంత, మదరాసు రాష్ట్రములో కొంతచేర్చబడి యిరుపుకిచెయ్యలతోను వినుపుకొందినదనియు, దక్షిణకన్నడ జిల్లానుండి ముగ్గురు నేడు పార్లమెంబరీ కార్యదర్శులుగానున్నను వారు అపసవ్యస్థులనియు పలికిరి

అస్పృశ్యుడులేచి "అపసవ్య" లను మాట ఆక్షేపణీయముగానున్నదనిరి.

పల్లానాగారు ఆమాటను ఉపసంహరించుకొనుచు, రాష్ట్రపరిపాలనకు డబ్బున్నదా లేదా అని ఎవరును సందేహించ నక్కరలేదనియు, పెద్దజీతమును తీసుకొనుగవర్నరుకంటె, ప్రజలు ఎన్నుకొనిన ఒక అగ్ర్యరును పెట్టుకొని, ప్రధాన మంత్రికిలాలే తిరుక్కువశిక్షణమును అతినికియించి, తిప్పలికిక్ ఆటోమేటిగా కన్నడులు పరిపాలన సాగించుకొనవలెనని యుం చెప్పి.(పభలో నవ్వు)

డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు

డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు ప్రసంగించుచు, ఆంధ్రులలో చాలమంచితుం డీతీర్మానము యీమాత్రమును ఉత్సాహము గలిగింపని విషయము నిజమేనని చెప్పిరి ఈతీర్మానమును మంత్రివర్గము వారే, ప్రభుత్వమువారి తిరపు ప్రతిపాదించి యుండలేదనిని వారి యభిప్రాయము. అటులబ జరిగియున్నచో, తీర్మానమునకు ఎక్కువబలము, ప్రతిష్ఠ యుండెడిది. మాని కిప్పటి కంటె ప్రాధాన్యము గూడ హెచ్చెడిది. అంతియగాక ఆంధ్ర రాష్ట్రము విషయ మీ తీర్మానమున ఇతరరాష్ట్ర ముల తోబాటు ఉదాసారింపబడకపోవుట గూడ ఆంధ్రులలో చాలమందికి ఆశాభంగము గలిగించెను. ఈ తీర్మానమును గాంచినపుడు వచ్చినచో వాల్టరాష్ట్రములును వచ్చును. లేనిచో ఏదియునురాదు. ఆంధ్రరాష్ట్రము మిగతా రాష్ట్ర ములతోబాటు లభించునే గాని, ఇంతలో స్థింప దనుభావము గూడ ప్రజలలో నేర్పడెను. దీనికి దోదు, ప్రధానమంత్రిగారి నైజగిరి గురించి ప్రజలలో వ్యాపించియున్న భావములు, ప్రధాన మంత్రిగారు పబ్లిక్ యున్న వాక్యములు, ప్రజలలో, ఈ తీర్మానమును గురించి - అను మానములు అని చెప్పెను-నిరుత్సాహమువ్యాపించి యున్నది కాని, ప్రధానమంత్రిగారు నిన్న సాయంత్రము రాష్ట్రీయ శాసనసభలో ఒగత్సా హాంతములనివయమెటులున్నను, ఆంధ్రరాష్ట్ర మును మాత్రము సత్వరముగ, సాధ్యమైనంతి త్వరలో సిద్ధంపజేయుటకు ప్రయత్నించెదనని త్వరించిన ప్రకటనవలన, ఇదివరకు ప్రజలలో గల అనుమానములు తొలగవచ్చును. ఈతీర్మాన మునుగురించి నేను చెం పుచున్న ఆనుమానములు, నాయొ డివిగావు: చాలమంది ఆంధ్రుల అభిప్రాయమును నేను దెం పుచున్నాను.

ప్రధానమంత్రి:— మీరే నియోజకవర్గపుతర పున మాటలాడుచున్నారో తెలుపగలరా? (నవ్వు)

డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు:— నేను రాయల సీమతోసహా, ఆంధ్రదేశమున కంతకును గూడ ప్రతినిధి (వినుడు వినుడు ఆను కేకలు నవ్వు)

ఆంధ్రులలో అంతర్జాతి

సి. ఆర్. రెడ్డిగారు తమ యుపన్యాసమును సాగించుచు, ప్రధానమంత్రిగారు గడచినసాయం త్రము శాసనసభయం దీతీర్మానమునుగురించి ప్రసంగించుచు, దెలిపినఅభిప్రాయములు, ఆంధ్రులలో అలజడికిని అసంతృప్తులకును కారణమైన వని దెలిపిరి. ఆ యసంతృప్తులు పూర్తిగపరి యైనవని తానుచెప్పుటలేదు. ప్రధానమంత్రిగారు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణము యొడల సెక్కుబ్యయత్నాహమును కనబరచియుండలేదు. ఆందుచే ఆ యసంతృప్తులు అపహాజ్యములైనవని చెప్పుటకు వీలులేదు. రాయలసీమతో కలసికాని రాయలసీమ లేకుండగనేనిని, ఆంధ్రరాష్ట్రము నేర్పరుపవచ్చునని ప్రధానమంత్రిగారు నుడివిన టుల ప్రకటింపబడెను. ఆంధ్రదేశము నీవిధముగ విభజించి, భారతదేశమున నురియొక బ్లైండును ఆలవ్వరును సృష్టించుట ఆంధ్రుల కేమాత్రమును యిష్టములేదు. డివెలరాగారియొడల యొంతయో ఆభిమానమును ప్రకటించుచున్న కాంగ్రెసువారు, ఆంధ్రదేశము నంతను ఒకటిగ నిలపి, సంయుక్తాంధ్రరాష్ట్రమును స్థాపించుటకు ప్రయత్నించెదరని నమ్మచున్నాము" అని సి. ఆర్. రెడ్డిగారు నుడివిరి.

ప్రధానమంత్రిగా రీసమయమున ఆడ్డుపచ్చు "డివెలరాగారివలె అవసరమునుబట్టి విభజనమును మొదట ఆంగీకరించి తిరి. పిదప కలవులొంటకు యత్నించు రూరదృష్టి యుండవలెను"అని నుడివి నటుల విన్పించెను.

రెడ్డిగారు:—బ్లైండు విభజనమును మొదట ఆంగీకరించినది డివెలరాగారు కాదు. డివెలరా గా రారాజ్యాంగమును మొదట బహిష్కరిం చెను. అవిషయమును అటులుంచుడు. బ్లైండు లులో బ్రిటిషుప్రభుత్వమువా రెబుల ప్రవర్తిం చిరో, ఆంధ్రదేశమున కాంగ్రెసుగూడ అటుల ప్రవ ర్తించుట కాంగ్రెసు మంత్రివర్గమువారి యుద్దేశమా ?

ఎట్టి సమష్టికుటుంబము!

ప్రధానమంత్రిగారు శాసనసభలో తమప్రసంగమున ప్రస్తుత మెన్నరాష్ట్రమును సంయుక్త కుటుంబమునకు పోల్చిరి. వారిప్రసంగమునుచూడగా కుటుంబ కారణుడను తండ్రి తమ కులనియు, మిగిలినవారు వేరుపడెనమని అల్లరి చేయుచుండ తండ్రి ప్రశాంతముగ పరే మీనిభాగములు తీసు కొనిపొండని చెప్పుచున్నటు లుండెను. కాని వారు చెప్పిన సంయుక్తకుటుంబ మెంత నిజ మైనదో జూతుడు. ఈ కుటుంబమునకు ఒక్క భావలేదు. తండ్రిభావ భార్యకు తెలియదు, భార్యభావ తండ్రికి తెలియదు. ఇక వున్న ఇద్దర్యు బిడ్డలకును కరిభావ మరియొకరికి తెలియదు. తలిదండ్రుల భావ లపలే తెలియవు. (నవ్వు) ఇది ఎట్టి సమష్టికుటుంబమో తెలియకున్నది. పరస్పరసంబంధములేక సేర్పడిన కుటుంబమునకు ఆర్థము గలదు. కాని ఆట్టిదిగాదు. ఈ మనకుటుంబము, పరస్పరసంబంధములలో నిమిత్తములేని ఇతర కారణములచే బ్రిటిషువారిచే సేర్పడినది గాని, సహజమైనది గాదు.

సంకుచితభావము లేదు

రెడ్డిగారింకను ప్రసంగించుచు, ఆంధ్రులు సంకుచితమగు ప్రాంతీయాభిమానముచే ప్రత్యే కాంధ్రరాష్ట్రమును గోరుచుండిరను అభిప్రాయ మును పూర్తిగ ఖండించిరి. తెనకట్టి సంకుచితాభి మాన మెద్దియును లేదు. దక్షిణ హిందూదేశ సుందరి బ్రావిడవిజ్ఞానమును నిజమగ కెన్నియోపర్యాయములు ప్రశంసించి యుండెను. తమిళభాషయందును, తమిళవిజ్ఞానము నందునుగల బొన్నత్వమునుకొనియాడి యుండెను. ఆట్టి తానుపంకుచితమగు ప్రాంతాభిమానపూరితు డనై ఎవ్వరును చెప్పజాలరు. ఆంధ్రరాష్ట్రాంధో శనము ఆట్టి భావములచే సేర్పడదిగాదు. కర్జ నుకాలమున ఇరిగిన వంగరాష్ట్రవిభజనలో జులతో వంగీయులు గాని చిం ప్రభోత్సాహమును అంధోశన్న ఆంధ్రులయందు గల్గిన ప్రభోగముచే నీ ప్రత్యేక రాష్ట్రాంధోశనమా ప్రారంభమయ్యెను. ప్రత్యేకాంధ్రరాష్ట్రాంధోశన ప్రారంభమైనదాది ఇప్పటివరకును ఆనుపద్యవిచారిణియందు గమనిం చినచో, పంపుచితమగు ప్రాంతాభిమానముగాని, ఆంధ్రోద్యమమునకును ఎంతమాత్రమో తెలియ గలదు. సైమనుకమిషను భారతదేశమునకు వచ్చి నప్పుడు, ఇతరప్రాంతీయులవారు, రాయబారములు జెల్లిప్రత్యేకరాష్ట్రములుగోరిరి. ఆంధ్రులుగూడ, సైమనుకమిషనును యొయటపల్లి అడిగియుండిన యెడల వారికిని, ప్రత్యేకరాష్ట్రమిడివరకే సిద్ధించియుండెడిది. కాని ఆంధ్రులపుడేమి చేసిరి? వారా అయవకాశము నుపయోగించుకొనిరా లేదు. సంపూర్ణమగు జాతీయాభిమానముతో తమ ఆంధ్రరాష్ట్రో ద్యమమును ఇంచుమించు కట్టిపెట్టి సైమనుకమిషనును పూర్తిగ బహిష్కరించిరి భారతజాతీయోద్యమమున కవసరమైనపుడు, ఆంధ్రులు ఎట్టి త్యాగమునకు సిద్ధపడగలరో దీనిబట్టి తెలియవచ్చుచు. జాతీయోద్యమమునకు అవసరమైనపుడు ఆంధ్రులింకను సంపూర్ణోత్సాహముతో ఎట్టిత్యాగములైన యొర్చి, జాతీయోన్నతమును బలపరచుటకు సిద్ధముగనున్నారు. కనుక ఇట్టిసందర్భములో, ఆంధ్రులప్రత్యే కాంధ్రరాష్ట్రోద్యమము పంకుచితమను ప్రాంతికాభిమానమని చెప్పుట గాప్పపొరబాటు.

ప్రధానమంత్రిగారు అసెంబ్లీ ఉపన్యాసమున నుడివిన వాక్యముచే ప్రస్తుత మంత్రివర్గమువారు అందు ముఖ్యముగ ప్రధానమంత్రిగారు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణముపట్లఅంతయుత్సాహముగ నున్నటులు గన్పింపకపోయినను నిన్నటిసన శాసనసభయందును నేడీసభయందును గూడ, ప్రత్యే కాంధ్రరాష్ట్రనిర్మాణమునకు తమ ప్రభుత్వము కృషిచేయునని, ఆంధ్రులలోకొందరు వ్యామోహపడి వ్యక్తము పట్టుదలతో ఎనిచేసెదరని వాగ్దానమును నొసర్చిరి. ఆ వాగ్దానముల నేనగీ సంచిరున్నాను భారతదేశమునంతను భాషావిభక్తములగు రాష్ట్రములుగ విభజింపవలెనను సిద్ధాంతమునకు కాంగ్రెసువా రామోదించిరి. భారతజాతీయ పునర్నిర్మాణ సాధకములను ప్రధానపంచ్కరణము లలో నిదియొకటి: ఇట్టిపంచ్కరణమును ప్రారంభించు గౌరవము తమకు లభించినందులకు కాంగ్రెసుమంత్రివర్గమువారు గర్వింపవలెను. భారతజాతీయాభివృద్ధికిని, భారతజాతీ ఈ ఫెడరేమను నకును ఇదియే పునాది. ప్రభుత్వమును ప్రజలను సన్నిహిత మొనర్చుటకు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణము అవసరము. ఇందువలన దేశభాషల లో ప్రభుత్వన్యవహారముల జరుపుకొనుటకు సౌ ధ్యమి సను. బీహారు నందును, పంయుక్తరాష్ట్రములం దును గవర్నరులు, మరియితరులు తమ పలవోను ఆంగీకరింప నిరాకరించి నపుడు కాంగ్రెసుమంత్రులు రాజీనామాలనొసగి అధికారవర్గము సెటుల లొంగదీసిరో అందరకును దెలియును. ఆట్టుంచే ఈ భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణసమస్యగూర్చి - కర్దర్, మధ్యభాన నిషేధములవలె - ప్రధానమైన పమస్యయని మన ప్రధానమంత్రిగారు భావింపకలిగినయెడల ప్రత్యే కాంధ్రరాష్ట్రము అచిరకాలములోనే సిద్ధించు నని దృఢముగచెప్పవచ్చును, అని రెడ్డిగారు నుడివిరి.

ఆంధ్రులకు అన్యాయము

రెడ్డిగారింకను ప్రసంగించుచు కాంగ్రెసు ప్రభుత్వ పవరణను బలపరుచుట లేదనిచెలిపిరి. ఆంధ్రరాష్ట్రమును మంజూరునేర్ పరుపవలెనని తీర్మానమున స్పష్టపరచుట ఉపాయ జ్ఞతగాదనియు, కాసన పభవారు సిద్ధాంతము నంగీకరించినయెడల, మిగిలినపని మంత్రివర్గము వారు చూచెదరనియు ప్రధాన మంత్రిగారు వాగ్దాన మొనర్చిరి. సత్వరాంధ్రరాష్ట్రసిద్ధికి ఆదియే పునితమగు పద్ధతి యని మంత్రివర్గమువారు భావించుచో, మన మాక్షేపింపనక్కరలేదు.

సి. ఆర్. రెడ్డిగారు ముగించుచు, మంత్రి వర్గమువారు ప్రత్యేకాంధ్రరాష్ట్ర సిద్ధాంతమును అంగీకరించిరి కనుక, రాష్ట్రము సిద్ధించువర కును ఈలోగా, తెలుగు జిల్లాలలో, రాష్ట్ర నిర్మాణమున కవసరమగు సంస్థలను నిర్మించి పోషింపవలెనని గోరిరి. ప్రభుత్వాదాయమును పెచ్చించుటయందు, రాష్ట్రవిభజనము జరిగినటుల గనే భావించి, సామ్యమును పరిగ తెలుగు ప్రాంతములకు గూడ ఖర్చు పెట్టవలెనని పరస్పరవివాదములకు కారణములకు వాదముల ప్రారంభింపవలదని ప్రధానమంత్రిగారు హెచ్చ రించిరి. ఆట్టి యుద్దేశము తనకులేదు. కాని నాకెక ఎంత చెప్పకపోయినను ప్రారంభింపబడి తమిళజిల్లాలలో గల ప్రారంభింపబడి పోషింపబడుచున్న సంస్థలు, తెలుగుజిల్లాలలో జేవనవిమర్శనమును ఎవరును మరువ జాలరు. దీని కతకును ప్రభుత్వమువారే బాధ్యులు. ఆంధ్రరాష్ట్రము జయప్రదముగ సాగవలెనన్నా, ఆంధ్రులందుకు సిద్ధపడవలెనినిన ఆట్టి సంస్థలను ఆంధ్రప్రాంతములందు గూడ ప్రభుత్వమువారు ప్రారంభింపవలెను. అది ప్రభుత్వాధికారి విధ్యుక్తధర్మము. రాజధాని కళాశాలవంటి కళాశాల ఆంధ్రదేశమునందొక్కటైనా లేదు. వాయరల్ సైన్సు కళాశాలలేదు. ప్రభుత్వమువారు మదరాసు విశ్వవిద్యాలయమునకును అన్నామలై విశ్వవిద్యాలయమునకును పంపిన మొత్తమును, ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు వారు పంపిన మొత్తమును మంత్రివర్గము వారు పోల్చిచూచినయెడల పంగతులు తెలియును. ఆంధ్రవిశ్వవిద్యాలయములకొరకు దానిలో ఏకమైనను లంప్రవిశ్వవిద్యాలయమైన కొనసలలేదు. ఆంధ్రప్రాంతములకును ఇతర ప్రాంతములకు ప్రభుత్వము సామ్యపరిగ నే నెల్పింపబడుచున్నామను వాక్యము యథార్థము గాదు. మంత్రివర్గమువారుతెలిసి బుద్ధిపూర్వకముగ నటులజేయబడిరని నేనను. కొని పంగతులు పరికించియక లజ్ఞానముచే వారటులజేసియుండిరి. ప్రభుత్వాదాయమును వెచ్చించుటయందు, రాష్ట్రవిభజనము జరిగినటుల గానే భావించి, సామ్యమును పరిగ తెలుగు ప్రాంతములకు గూడ ఖర్చు పెట్టవలెనని ప్రధానమంత్రిగారు హెచ్చరించిరి. ఆట్టి యుద్దేశము తనకులేదు. కాని నాకెక ఎంత చెప్పకపోయినను ప్రారంభింపబడి తమిళజిల్లాలలో గల ప్రారంభింపబడి పోషింపబడుచున్న సంస్థలు, తెలుగుజిల్లాలలో జేవనవిమర్శనమును ఎవరును మరువ జాలరు. దీని కతకును ప్రభుత్వమువారే బాధ్యులు. ఆంధ్రరాష్ట్రము జయప్రదముగ సాగవలెనన్నా, ఆంధ్రులందుకు సిద్ధపడవలెనినిన ఆట్టి సంస్థలను ఆంధ్రప్రాంతములందు గూడ ప్రభుత్వమువారు ప్రారంభింపవలెను. అది ప్రభుత్వాధికారి విధ్యుక్తధర్మము. రాజధాని కళాశాలవంటి కళాశాల ఆంధ్రదేశమునందొక్కటైనా లేదు. వాయరల్ సైన్సు కళాశాలలేదు. ప్రభుత్వమువారు మదరాసు విశ్వవిద్యాలయమునకును అన్నామలై విశ్వవిద్యాలయమునకును పంపిన మొత్తమును, ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు వారు పంపిన మొత్తమును మంత్రివర్గము వారు పోల్చిచూచినయెడల పంగతులు తెలియును. ఆంధ్రవిశ్వవిద్యాలయములకొరకు దానిలో ఏకమైనను లంప్రవిశ్వవిద్యాలయమైన కొనసలలేదు. ఆంధ్రప్రాంతములకును ఇతర ప్రాంతములకు ప్రభుత్వము సామ్యపరిగన

ప్రకటన

బహుధాన్య సంవత్సరాది సంచిక మా చందాదారులు కానివారికి కూడ ఒకరూపాయికే ఇవ్వబడునని తెలియ జేయుటకు సంతసించుచున్నాము.

మేనేజరు.



ఆంధ్రపత్రిక

1938-వ సం॥ ఏప్రైలు నెల 2-వ తేది శనివారము

పెద్దలసవరణ

మద్రాసు చట్టనిర్మాణసభయు భాషా ప్రయుక్తరాష్ట్ర విభజన తీర్మానము సంగీకరించెను. కాని అచట సర్ కే. వి. రెడ్డిగారొక సవరణ నుపపాదించిరి 'సాధ్యమైనంత త్వరలో' అను మాటలను దీసివేసి వెంటనే ప్రత్యేకాంధ్రరాష్ట్రమును నిర్మింపవలెనని ఆ సవరణ కోరుచున్నది. ఆంధ్రరాష్ట్రము ఎప్పుడు వచ్చునా యని పరితపించుచున్నవారు అందరును ఈ సవరణతో తీర్మానము చెప్పిన భాగంజెడిదని అనుకోవచ్చును. కాని విధముగ తీర్మానము చేసినయెడల ఉండు నష్టములను సాధకబాధకములను, సవరణను ప్రతిపాదించినవారందరును స్పష్టముచేసి యుండిరి. డాక్టరు సి ఆర్ రెడ్డిగారును, గౌ॥ ప్రకాశంపంతులుగారును చేసిన ప్రసంగములను పాఠకులు ముఖ్యముగ గమనింప గోరెదము.

మద్రాసు శాసనసభలు రెండును అంగీకరించిన విధమున తీర్మానమున్ననూ ఆంధ్రరాష్ట్రము ఒక్కటి మాత్రమే వెంటనే యేర్పడుట కవకాశము కలదు. కాంగ్రెసు ప్రభుత్వము లేర్పడిన రాష్ట్రములన్నియు నిట్టి తీర్మానమును జేయుటయు ముఖ్యము సిద్ధాంతము అంగీకరించినపుడు వెంటనే యేయే రాష్ట్రములు నిర్మింప వీలగునో యేయే భాగము లే రాష్ట్రములక్రింద జేరదగునో ఆలోచనలోనికి రాగలదు. ఈ తీర్మానము రాష్ట్రవిభజనయందు యేర్పడదగిన సిద్ధాంతమును ప్రతిపాదించుచున్నది. ఇంతవరకు బ్రిటిషు ప్రభుత్వమున నేర్పడిన రాష్ట్రవిభజనము మారవలసిన యవసరమును సూచించుచున్నది "ఈ తీర్మానమును అందలి యుద్దేశమును పాడుచేయుననుద్దేశమున్న యెడల సర్ కే వి రెడ్డిగారి సవరణను సంతోషపూర్వకముగ అంగీకరించియుండును నాకట్టి భావము లేదు. నేను చిత్తశుద్ధితో ప్రసంగార్థిగ తీర్మానోద్దేశమును నమ్మినవాడ నగుటచేత యీ సవరణను త్రోసివేయవలెనని కోరుచున్నాను" అని ప్రధాన మంత్రి చెప్పిన వాక్యములు చాల ముఖ్యములైనవి అసెంబ్లీలో మాట్లాడు నపుడును ఆంధ్రరాష్ట్ర నిర్మాణమున కెట్టి ఆక్షేపణయు నుండదనియు భాషా ప్రయుక్తముగ విభజన జేయునపుడు ముందు ఆంధ్రరాష్ట్రమే యేర్పడు ననియు శాసనము చేసియుండిరి. ఆంధ్రులు ప్రధానమంత్రిగారి మాటలను నమ్మిన కెట్టినందియము నుండకుండ లేదు. కాని రాయలసీమ చేరకపోయినను ఆంధ్రరాష్ట్రమే యేర్పడగలదన్న మాటలు సరసముగలేవు. డాక్టర్ రెడ్డిగారు సూచించిన విధమున ఆంధ్రమండలములోకటిగ నుండగోరుచున్నవి. ఇపుడీతీర్మానమును భారతమంత్రికి పంపునపుడును మద్రాసుప్రభుత్వము వారు రాయలసీమతో చేరిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకుగల మహాదవకాశమును విస్పష్టముజేయుదురని నమ్మెదము.

ప్రత్యేకాంధ్రరాష్ట్రమేర్పడు నని యితరభాషలవారెవరును అసహనము తోను అసహిష్ణుతతో నుండకుండలేదు. అన్ని రాష్ట్రములును భాషలను బట్టి నిర్మించుటకు సంగీకరించినపుడు ముందువెనుకల లుండవచ్చును. ఆంధ్రరాష్ట్రమున కెక్కుడవకాశములు మాత్రము కలవు. అది యీ తీర్మానముతోనే సిద్ధించునని నమ్ముచున్నాము. శాసనసభలం దున్న ఆంధ్రసభ్యులందరును నియోజకవర్గములు ముండలము లైనను ఆంధ్రదేశమంతయు నైనను యిప్పటినుండియు ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకై భవిష్యత్తునందు జరుగవలసిన కార్యక్రమమునుగూర్చి యాలోచింపవలెననియు ఆంధ్రమహాసభ యుద్దేశించిన కార్యవిధానమునకు దోడ్పడవలెననియు కోరెదము. శాసనసభలందు ప్రభుత్వసభ్యుడు గాకుండ మరియొక రీతిని తీర్మానము నుపపాదించినను దాని పవిత్రత యేమాత్రమును తగ్గలేదు. ప్రభుత్వమువారు సంపూర్ణా మోదమును వెల్లిరి. ఆ తీర్మానమును ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులు డాక్టరు పట్టాభిసీతారామయ్యగా రంగీకరించి యందలి భావమును వ్యక్తముచేసిరి. చట్టముప్రకారము ఇక ముందు జరుగవలసిన కార్యక్రమము సక్రమముగ నెరవేరునని యాశించుచున్నాము.

బి. దాసు చట్టము

భారతశాసనసభవా రత్యధిక సంఖ్యాకబలముతో శారదాచట్టమును బి. దాసు చట్టముతో బిగువుచేసినసంగతి కభినందించుచున్నాము. సాంఘిక విషయముల శాసనముతో ప్రమేయము లేకుండ సంస్కరణము జరుగవలెననే మేము కోరెదము. కాని యిట్టి శాసనము లేకుండ సంస్కరణము జరుగుట కవకాశము లేదని తొమ్మిదేండ్లు అను భవము తెల్పుచున్నది. 1929 లో శారదాచట్టము అమలులోనికి వచ్చునని ముందే యెన్నియో అతిబాల్య వివాహములు జరిగెను. శారదాచట్టము వచ్చినను అవి ఆగలేదు. దానిబారి పడకుండ యేవిధముగ తప్పించుకొనవచ్చునో అన్నిమార్గములను ఆలోచించిరి. శాస్త్రమర్యాదలకు భంగము కలుగజేసిరి. అసత్యములకు లోబడిరి. అంతయును మతరహస్యముపేర జరిగినది ఇప్పుడందు కవకాశములేకుండ సంఘమును సర్వవిధముల బాగుజేయుట కీచట్టము ఉపకరించు స్థితిలోనికి వచ్చినది మరొకచోటకు బోయి పొట్లిగుడ్డ లాడించలేకు. ఊళ్లోనే బాల్య వివాహమును చట్టవిరుద్ధముగ జేసి తప్పించుకొనలేరు. పొట్లి జరుగుతుం దని తెలియగనే ఆపుటకు కోర్టు కధికార మీయబడినది. ఆ ఉత్తరువు నుల్లంఘించిన కఠినశిక్షలదు. ప్రభుత్వమువారిచట్టమును గట్టిగా బలపరచిరి. ఎందుకింతపట్టుదల యను విషయమును ప్రతిఘటించినవారందరును సనాతనులను ఆలోచింపవలెనని కోరెదము.

హిందూవివాహముకంట్రాక్టుకాదు. పవిత్రమగు కార్యము. అగ్నిసాక్షిగ నది జరుగును. కాని అధునికకాలమును బట్టి అన్యసంపర్కమువలన భావము లందును ఆలోచనలందును మార్పు కలిగెను. శాస్త్రమటుల చెప్పచున్నదనియు, ఆచారమటు లుండెననియు చెప్పిన నచ్చుటలేదు. నిజముగా నవియెటుల చెప్పచున్నవను సంశయమును గూడ పరిశీలించినపుడు వివాహముల చట్టము చేయవలయోనిర్ణయము ప్రతిబంధకముగ గానించదు. అయిననను బజోరియాగారు సనాతనుల పక్షమున ఘోరసంరంభమును జేసిరి. తుట్టతుదకు 87 మంది అనుకూలముగను 16 మంది మాత్రము ప్రతికూలముగ నుండుట వలన చట్టము అంగీకరింపబడినది. దేశ మంతయును యీ చట్టమువలన గల్గు లాభములను గ్రహించి వివాహమును జేయుటలో నా నిర్ణయములను అంగీకరించి శాస్త్రాచారముల కెట్టి భంగమును లేకుండునటుల సాధించెదరని నమ్మెదము. ఈ నిర్ణయములను సాధించుటకును సనాతనులకు శాస్త్రప్రమాణములు కన్పట్టగలవు. వానిని ప్రతిపాదించి యీ సంస్కరణము శాస్త్రసమ్మత మని సిద్ధాంతముచేసి సంఘము నుద్ధరించెదరుగాక!

ఆంధ్ర భవనము

నిన్న చెన్నపురి ఆంధ్రమహాసభ వార్షికోత్సవసందర్భమున శ్రీయుత బొపిసిడుగారు ప్రసంగించుచు చెన్నపురిలో ఆంధ్రభవన నిర్మాణావశ్యకతను నిరూపించిరి. శ్రీయుత కళావెంకటరావుగారు ఆంధ్ర కాంగ్రెసు భవనము యేర్పడపలెనని. ఆంధ్ర కాంగ్రెసు భవనము ప్రత్యేకముగ నొక భవన మిపట్టణమున ఆంధ్రులకుండవలసిన యవసరము గ్రహింపబడినది. నడు చెన్నపురిఆంధ్ర మహాసభ అద్దెయింట్లో నున్నది. భవన నిర్మాణము జరిగినయెడల, ఆంధ్రులు దమ సభలను సమావేశముల నచట జరుపుకొనుచు ఆంధ్రత్వమును చెన్నపురిలో స్థిరపరుపగలరు. అది లేని కొరత వనేకమారులు ఆంధ్రులు కనుగొనిరి. ఆంధ్రదేశమున రాజులు మహారాజులు జమీందారు లెందరో కలరు. వారలకు చెన్నపురిలో సౌధములున్నవి. వారిలో నొక్కరెవరు తలంచుకొన్ననుయీ పని పూర్తికాగలదు. కాకున్న నిందులకు విరాళములను వసూలు చేసి సరియైనచోట స్థలమును సంపాదించి భవన నిర్మాణమునకు బూనవలెను. ఈ విషయమున నిద్రపోరాదు. సభలలో నుపన్యాసముల సందర్భమున చెప్పటతో సరిపుచ్చుకొనక ఆ భావములు కలవారందరును కార్యదీక్షతో నిందు పనిచేయవలె నని కోరెదము. అట్లయిన అనతికాలములోనే మళ్లీవచ్చే సంవత్సరాదినాటికే భవనము సిద్ధము చేయుట సాధ్యము కాగలదనే మా నమ్మకము.

న్యాయకార్యనిర్వాహకశాఖావిభజన

సంయుక్తరాష్ట్ర శాసనసభయందు బజ్జెటు గ్రాంటుల సందర్భమున న్యాయ కార్య నిర్వాహకశాఖా విభజనమును గూర్చి వివరించుచు రజాఖానుగారు కోత నుపపాదింపగా, మంత్రి డాక్టరు కే. యల్. కట్జూగారు ప్రత్యుత్తర మిచ్చుచు జెప్పిన యంశములు బాగున్నవి. 1935 చట్టము ప్రకారము యీ విభజన జేయుటలో గల కష్టము నువారు దెల్పిరి. అయిననను వాము ప్రత్యామ్నాయమును సూచించిరి. క్రిమినలు కేసులను విచారించుటకు జూడిషలు మేజస్ట్రేటులను నియమించునటుల జెప్పిరి. సెషన్సుజడ్జీల సలహాలపై ఆ నియామకములు జరుగును. వారికిని జిల్లామేజస్ట్రేటులకునుసంబంధముండదు. ఈవిధముగ నొక విధానమును సిద్ధము చేసి సభయెదుట నుంచి చర్చించెదమనిరి. ఈవిధముగ నైనను సంస్కరణము జరిగినయెడల కొంతవరకు ప్రయోజనకారిగ నుండగలదు. మదరాసు చట్టనిర్మాణసభయందును యిట్టి తీర్మానమే యామధ్య నుపపాదింపబడెను. మద్రాసు మంత్రివర్గ మింతవరకును యీ విభజనమునకు ప్రతికూలముగ నుండెను. సంయుక్తరాష్ట్రముల మంత్రి అంతవర కంగీకరించినయెడల మద్రాసు కొన్నిలులో నుపపాదించిన తీర్మానమును ప్రభుత్వమువా రంగీకరింపవచ్చును. ఒక రాష్ట్రమువా రొక విధముగను మరియొకరింకొక విధముగను చేయకుండ యీ విషయమున నన్నిరాష్ట్రముల కర్తవ్యమును యేవిధమున నుండవలెనో కాంగ్రెసువర్కింగు కమిటీవారు నిర్ణయించి నిరూపించుట యుక్తమని తలంచెదము.

మైసూరు సంస్కరణములు

స్వదేశసంస్థానములలోగూడ బాధ్యతాయుతప్రభుత్వ మేర్పడి అవి బ్రిటిషు రాష్ట్రములతో సమానమైనపుడే ఫెడరేషను సాధ్యమగునని ప్రభుత్వమువారంగీకరింపక తప్పినదికాదు. కాంగ్రెసు యీ విషయమున పట్టుదలను జూపెను. అంతమాత్రమున కాంగ్రెసు ఆ పరతు యీడేరెను గదా యని ఫెడరేషను నంగీకరించదు. ఈ విధముగనైనను సంస్థానములందు సంస్కరణములు జరుగుట ముదావహము.

మైసూరు సంస్థానమున నేయే విధముల సంస్కరణములు జరుగవలయునో విచారించుటకు నొక ఉపసంఘమును నియమించుచు ఆ ప్రభుత్వమువారొక ప్రకటన జేసిరి. విచారణాంశముల సూచించిరి. ఉపసంఘసభ్యుల పేర్లను దెల్పిరి. అందు కాంగ్రెసువాదులును గలరు. వారి విచారణయందు పాల్గొనుటా బహిష్కరించుటా యను సంశయమును యీనెల 11, 12 తే దీలలో నిర్ణయించెదరు. కాంగ్రెసు వాదులును యీ విచారణయందు పాల్గొని సంస్కరణములు సంపూర్ణములుగ నుండునటుల దగినసలహాలను జేయ దోడ్పడవచ్చునని తలంచెదము. విచారణాంశములు వ్యాప్తముగ నుండకపోయినను బాధ్యతాయుత ప్రభుత్వము యేర్పడవలెనని సలహానిచ్చుటకెట్టినిరోధమును లేదని అధ్యక్షులగు కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారు దెల్పుచున్నారు. ఇంతేకాక యీ విచారణయందు ఫెడరలు శాసనసభలకు యెన్నికల విధానమును ఆలోచింపబడును. ఏవిధముగనైనను కాంగ్రెసువాదు లీవిచారణయందు పాల్గొనుట ధర్మమని తలంచెదము.

"ఋణసహాయచట్టము"

మద్రాసు వ్యవసాయదార్ల ఋణసహాయచట్టము మార్చి 22 వ తేదినుండియు ఆచరణలోనికి వచ్చినది. ఆ చట్ట నిబంధనలను గ్రామములలో నందరును తెలుసుకొనవలెను. ఋణము లిచ్చినవారును పుచ్చుకొన్నవారును ముఖ్యముగ గ్రహింపవలసిన విషయము లనేకము కలవు. వానినిగూర్చి విద్యాపంతులు ప్రచారముచేయదగును. అట్టి ప్రచారమునకు తెలుగులో గుంటూరు ప్లీడర్లు మొరుసుపల్లి హనుమంతరావుగారు, మజుందారు రంగారావుగారు ప్రకటించిన పుస్తక ముపయుక్తముగ నుండగలదు. అందులో చట్ట నిబంధనల నిచ్చుటయగాక సూక్ష్ముగ వ్యాఖ్యానమునుగూడ జేసిరి. ఇందు ముఖ్యమైనవి 8, 9 సెక్షనులు. వానిని గ్రంథకర్తలు సోదాహరణముగ వివరించిరి. ఈ పుస్తకమునందు ప్రభుత్వ నిబంధనలు, మతలబులుగూడ యీయబడినవి. నాల్గణాలు ఖరీదు. గ్రంథకర్తలకు వ్రాసిన, యీపుస్తకములు దొరకును.

ఉగాదిసంచిక

మా ఉగాదిసంచిక నూత్నరూపమును దాల్చినది. ఈ సంచికకు వ్యాసముల నాహ్వానించుచు చేసిన ప్రకటనమును గమనించినయెడల ఆంధ్రత్వమును సర్వవిధముల నిందు మూర్తీభవింప జేయుటయే మా యుద్దేశమని తెలియగలదు. తదనుకూలముగ వచ్చిన వ్యాసముల నేర్చి వానిని పాఠకులకు సమర్పించితిమి. ఇందు ప్రతివ్యాసమును వద్దెమును చిత్రమును ఆకర్షణీయమున్న వనిన నాత్మప్రశంస గానేరదు. ఆంధ్రుల చరిత్ర, కళ, సారస్వతము, పరిశ్రమలు మున్నగున వెట్టిలో యీసంచికను జదివిన పాఠకుడు దెలుసుకొనగలడు. వెనుగొండకొండ ముఖచిత్రమున గలదు. తద్వివరణమును శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు వ్రాసిరి. వ్యాసరచయితలు చాలవరకాంధ్రలోకమునకు పరిచితులే. మా కోరిక ప్రకారము వ్యాసములరచించి సంచికశోభకు దోడ్పడిన వారికి మానమస్సులు. మాపత్రిక కును దెప్పించువారికే గాక సర్వులకును యిది అందుబాటులో నుండునటుల ఒకరూపాయఖరీదుకే సమర్పింప నిశ్చయించితిమి. ఈసంచిక ఆంధ్రలోకమున "ఆంధ్రోహం" అనుభావము నుద్దీపింపజేయునని నమ్ముచున్నాము.

భారత కాంగ్రెసు కార్యసంఘసభ

(*)

కలకత్తాలో నేడు జరుగును

(:)

అసాము అసెంబ్లీకాంగ్రెసుపార్టీ నాయకుడు గోపీనాథ బార్డోలాయిగారితో సంభాషించుట

ఎం. ఎన్. అనీగారును బీహారు మధ్యరాష్ట్రీయుల ప్రధానమంత్రులును ఆహ్వానింపబడుట

కలకత్తా, ఏప్రిల్ 1:—

కలకత్తాలో ఉదుబ్బున్న పార్కులో శరత్ చంద్రబోసుగారిగృహమున నేడు మధ్యాహ్నము 2 గంటలకు సుభాషచంద్రబోసుగారి అధ్యక్షతక్రింద భారత కాంగ్రెసు కార్య సంఘ సభ ప్రారంభమైనది.

సుభాషబోసు, జవహర్‌లాలు, పటేలు, రాజేంద్రప్రసాదు, భూలాభాయి, మౌలానా ఆజదు, దౌలతరాం, నేటుజమునాలాలు, డాక్టర్ పట్టాభి, శరత్‌బోసు, హరికృష్ణమహతాబ్బు ఆచార్యకృపాలినీగార్లు సభకు వచ్చిరి.

జవహర్‌లాలుగారును డాక్టరు పట్టాభిగారును నేడు ఉదయమున కలకత్తాకు వచ్చిరి.

నేడు యేడుగంటల నేపు సభ జరిగినది. ఈ 7గంటలలోను ము డుగంటలనేపు కార్యసంఘము వారు ఆసాము అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు గోపినాథబార్డోలాయిగారితో సంభాషించిరి.

దేశమున హిందూ ముస్లిం సంఘములవారికి సఖ్యమును కలిగించుటనుగూర్చిగూడ ఆలోచింపబడెను.

మధ్యరాష్ట్రీయుల ప్రధానమంత్రి డాక్టరు ఎన్. బి. ఖేరుగారును న్యాయశాఖా మంత్రి మరీఫ్‌గారును ఎట్లుండి 8-వ తేదీ ఆదివారమున నిచటికి వచ్చెదరు. అపుడు ఆరాష్ట్రీయులండలి కాంగ్రెసుమంత్రివర్గమునుగూర్చి చర్చ జరుగును.

1939 ఫిబ్రవరి ఆఖరువారమున మహాకోపలమున నేబదిరెండవ భారత కాంగ్రెసు మహాసభ జరుగునను.

ఆమహాసభాధ్యక్షుని ఎన్నికను గూర్చి 2-2-39న ప్రకటింపబడును.

52 వ కాంగ్రెసు మహాసభాధ్యక్షుని, భారత కాంగ్రెసు పంథసభ్యులను ఎన్నుకొనుటకు ప్రతినిధులసభ 29-1-39 న జరుగును.

అధ్యక్షుని ఎన్నికకు నామినేషను పత్రములు 18-1-39 వ తేదీలోగా చేరవలెను.

ప్రతినిధుల ఎన్నికలు 8-1-39 న జరుగును.

1938 లో పాతసభ్యులను 1-10-38 లోగా చేర్చవలెను.

అని సభవారు నిశ్చయించిరి.

నేడు సభ ప్రారంభమునకు పూర్వము జవహర్‌లాలు, పటేలు, భూలాభాయిగార్లు గాంధి మహాత్మునితో అరగంటసేపు సంభాషించిరి.

బీహారు ప్రధానమంత్రి శ్రీకృష్ణసింహాగారును పార్లమెంటరీశాఖాకార్యదర్శి కృష్ణవల్లభ సహాయగారును నేడురాత్రి పాట్నానుండి బయలుదేరెదరని అటనుండి తంతివార్త వచ్చినది.

భారతకాంగ్రెసు పార్లమెంటరీ సబుకమిటీ సభ యీనెల 15 వ తేదీని జరుగును. ఆసభకు 7 రాష్ట్రీయుల కాంగ్రెసు ప్రధానామాత్యులను ఆహ్వానింపబడిరి

మధ్యరాష్ట్రీయులు—బేరారు

మధ్యరాష్ట్రీయుల ప్రధానమంత్రి డాక్టరు ఎన్. బి. ఖేరుగారు రేపుదయమున నాగపూరు నుండి బయలుదేరి ఎట్లుండి ఉదయమున కిచటికి వచ్చెదరని తంతివార్త వచ్చినది. రాష్ట్రీయూదాయమును మధ్యరాష్ట్రీయులకును జేకూరుటను పంచిపెట్టుటనుగూర్చి కార్యసంఘమువారు మధ్యరాష్ట్రీయులమంత్రులగు ఎన్. బి ఖేరుగారును, ఆర్. ఎం. దేశముఖు, ఆర్. ఎస్. పుష్కార్‌గార్లతోను, ఎం. ఎస్. ఆనీగారితోను ఆలోచించెదరు. మధ్యరాష్ట్రీయులమొత్తము ఆదాయములో బీరారులో 100-కి 80 వంతులుగూడ వ్యయపరుపబడుట కేర్పాటులు లేవు అని మధ్యరాష్ట్రీయుల అసెంబ్లీలో యిటీవల బడ్జెట్టుగూర్చి చర్చ జరిగినపుడు బీరారుసభ్యులు తెలిపిరి.

హరిపుర కాంగ్రెసు మహాసభ జరిగినపిమ్మట భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగుటకిదియే మొదటిసారి.

ఆసాము అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ

ఆసాము అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడగు జ. ఎన్. బార్డోలాయిగారితో నేను మధ్యాహ్నము సంఘసుఖరులు మూడు గంటలసేపు సంభాషించిరి.

"ఆసాము అసెంబ్లీలో మొత్తము 108 మంది సభ్యులున్నారు. వారిలో 88 మంది కాంగ్రెసు వారును యితరపార్టీలవారుగలసి అసెంబ్లీలో చాలసారులు కొరతినమునోడించిరి. కాపున కార్యసంఘువారనుమతిచ్చినచో కాంగ్రెసు ప్రసూత్రముపై సంతకముచేసినవారిని మరికొందరిని కలుపుకొని పరిపూర్ణరాష్ట్రీయమంత్రివర్గమును నేర్పరుపగోరుచున్నారు. అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీవారు కాంగ్రెసుమంత్రివర్గము నేర్పరుపగోరుచున్నారు. అసెంబ్లీలో తొమ్మిదిమంది ముస్లిములు ఆర్థడ్ హిందువులును కాంగ్రెసుప్రమాణముపైన సంతకముచేసిరి. ఆ పుడు కాంగ్రెసుపార్టీసంఖ్య 51 అగుననుమరిలుగురు గూడకాంగ్రెసుప్రమాణము పైనిసంతకము చేసిన చో కాంగ్రెసుసంఖ్య 65 అగును 108 లో 55 యున్నచో కాంగ్రెసుకు మెజారిటీకలుగును." అని బార్డోలాలుగారు కార్యసంఘమువారికి తెలియజేసిరి. "కాంగ్రెసుపార్టీ 88 మంది కానుచేరదలచిన 19 మందియును కాంగ్రెసు కార్యక్రమము నంగీకరించుటకంటె సెపలకాంగ్రెసువారిని చేర్చుకొని కాంగ్రెసుమంత్రివర్గము నేర్పరుపవచ్చును." అని కార్యసంఘసభ్యులు బార్డోలాయిగారి కెరిగించిరి.

"కమ్యూనలవార్డులజీకిమీల తీర్మానము అసెంబ్లీలో వీగిపోయినది గాని గవర్నరు తన ప్రత్యేకాధికారము నుపయోగించి ఆ తీర్మానమును నిలువబెట్టెనుగాన దీని నొక దేశీయసమస్యగా చేయవలెను" అని బార్డోలాయిగారు తెలిపిరిగాని కార్యసంఘసభ్యులవారందుకు సంగీకరింపలేదు.

మంత్రివర్గమునైన అవిశ్వాసతీర్మానము

"ఇపుడు ఆసాములోనున్న మంత్రివర్గము వారి తీర్మానములు అసెంబ్లీలో చాలసారులు ఓడిపోయినను వారు రాజీనామా నియ్యలేదు. అందువలన మేము మంత్రివర్గముపై అవిశ్వాస తీర్మానము అసెంబ్లీలో నామోదింపబడునట్లు చేసివారురాజీనామానిచ్చునట్లు నిర్బంధించెదము. అందులకు సాధ్యమైనంత త్వరలో గవర్నరు అసెంబ్లీసభను జరుపునట్లు ప్రయత్నించెదము. కేపు నేను దీనినిగూర్చి సుభాషబోసుగారితో సంభాషించెదను" అని బార్డోలాయిగారు నుడివిరి. (ఆ. ప్రె.)

రెండవరోజు సమావేశము

కలకత్తా, ఏప్రిలు 2:—

నేడు ఉదయమున 8½ గంటలకు కార్యసంఘసభ జరిగినది. నిన్న వచ్చిన 12 ముది సభ్యులను బీహారుప్రధానమంత్రి శ్రీకృష్ణసింహాగారు నుగూడ నేను సభకు వచ్చిరి. బీహారులో చాలమంది బెంగాలీలు పెక్కువత్సరములుండి స్థిరముగా నివసించుచున్నారు. వారి హక్కులను గూర్చి పత్రికలలో నిటీవల చాల చర్చ జరిగినది. దీనినిగూర్చి కార్యసంఘమువారు సింహాగారినడిగిరి. వెనుకపాట్నాహైకోర్టుజడ్జీగానుండినట్టియు బీహారులో నివసించుచున్న బెంగాలీబాబుడైనట్టియును పి. ఆర్. దాసుగారుగూడ దీనిగూర్చి పత్రికలలో వ్రాసిరి.

నేటిసభకు గాంధిమహాత్ముడు రాలేదు. నేను మధ్యాహ్నమునకు సభకు వచ్చునని తెలిసినది. హిందూ ముస్లింసఖ్యమునుగూర్చి నేడు మధ్యాహ్నము చర్చింపబడును. (యు. ప్రె.)

రాజకీయ ఖైదీలవిడుదల

కలకత్తా, ఏప్రిలు 2:—

నేడు ఉదయమున సుభాషబోసు, జవహర్‌లాలు, పటేలు, భూలాభాయిగార్లు డిటన్యూ విడుదలనుగూర్చి మహాత్ముతోచాలనేపు సంగాషించిరి. ఆటుపిమ్మట కార్యసంఘసభలో దీనిని గూర్చి చర్చజరిగినది. (ఆ. ప్రె.)

పంజాబులో కాంగ్రెసువివాదలు

నేడు ఉదయమున 8¾ మొదలు 11½వరకును సభ జరిగినది. నేడు మధ్యాహ్నము మరల సభ జరుగును. "పంజాబులో కాంగ్రెసువారిలో నివాదలను తొలగించుటకు జయరాందాసు దౌలతరాంగా రచటికివెళ్లిరుగాని మూలానా అబ్బుజకలాం ఆజదుగారువెళ్లరు" అని ఆచార్య కృపాలినీగారు తెలిపిరి.

నేడు ఉదయమున ముఖ్యమైన విషయములను గూర్చి చర్చ జరుగలేదని తెలిసినది.

బెంగాలుఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీ—మంత్రివర్గము నేర్పరుచుట

బెంగాలులో కాంగ్రెసువారు ప్రీమియరుమంత్రి వర్గమును నేర్పరుచుటనుగూర్చి నేడు ఉదయమున యోచింపబడెను.

నేడు ఉదయమున కాంగ్రెసుపార్టీ చీఫ్ విపు జే. సి. గుప్తగారి గృహమున శరత్‌చంద్రబోసుగారు అసెంబ్లీయితరపార్టీల్ల నాయకులతో చాల నేపు సంభాషించిరి. కృషికప్రజాపార్టీ, ఇండిపెండెంటుప్రజాపార్టీ, నిమ్నజాతులపార్టీవారు యితరకేభజులతో హిందూపార్టీని వదలిపెట్టిరి. వీరును రాజీనామా నియ్యదలచిన స్థానిక స్వపరిపాలనమంత్రి మాల్వీకావలీగారుగూడ సభకు వచ్చిరి. ఈసభ ముగిసిన వెంటనే గుప్తగారి గృహమునుండి శరత్‌బోసుగారు భా. కాం. కార్యసంఘసభకు వచ్చిరి జరిగిన సంగతులను తెలిపిరి. గాంధిమహాత్మునితో నాలోచించిన పిమ్మటనే నిర్ణయము జరుగును. (యు. ప్రె.)

సర్ ఎ. రామస్వామి మొదలియారు

మదరాసు, ఏప్రిలు 2:—

జి॥ బి॥ కీపర్ ఎ. రామస్వామి మొదలియారు గారు (భారతదేశాంగమంత్రి కార్యాలయ సభ్యుడు) మూడునెలల సెలవుమీద ఇంగ్లాండునుండి మదరాసువచ్చిరి.

స్పెయిన్ యుద్ధం

విద్రోహులు లెరీడాకు ½ మైలుదూరములో నున్నారు

తటస్థసంఘము రద్దుచేయబడుకు

లెరీడా, ఏప్రిలు 1:—

లెరీడానగరమును ప్రభుత్వసేనలు పట్టదలతో రక్షించుచున్నవి. "నేడు మనకు తీవ్రానేదన దినము. లేపటివరకు మనము నగరమును రక్షింప గలిగినయెడల ఇక ఎల్లకాలము మనము శత్రువుల బారినుండి తప్పించుకొన్న వారమే యగుదుము. స్పెయిను ప్రభుత్వమువారు మనకు సేవలను, సామగ్రులను పంపియిచ్చుచున్నారు. నేటిరాత్రి అవి మనకు చేరగలవు" అని ప్రభుత్వపటాలముల నాయకుడు చెప్పెను.

సారగోసా, ఏప్రిలు 1:—

విద్రోహసేనలు లెరీడానగరమునకు అరమైలు దూరమున్నవి. నగరపరిరక్షణార్థమై 2 మైళ్లకట్టను గా ప్రభుత్వసేనలు నిలచియుండెను. విద్రోహసేనలు లోనికి చొరబడుటకు దారణముగా పోరాడుచున్నవి. రణరంగము పీనుగుల ప్రోగులతో నిండియున్నది. నగరము త్వరలోనే విద్రోహులవశముకానున్నది.

విద్రోహసేనలు విజయమహోత్సవము జరుపుటకు సిద్ధపరచుచున్నవి. ప్రభుత్వపటాలములు లెరీడాకు మరికొన్ని రాగలవనే ఆశతో ప్రాణాలకు తెగించి లెరీడావద్ద ప్రభుత్వపక్ష సేనలు పోరాడుచున్నవి. సైన్యతిదిక్కునుండి లెరీడాకు వచ్చెడిబాటలన్నియు పటాలములతో క్రిక్కిరిసి యున్నవి. పటాలములకు ఆహారపదార్థముల సప్లయిలు తెచ్చెడి మోటరు లారీలు ఒకదానిపుండి వచ్చుచున్నవి. పట్టుకోబడిన ఖైదీలతోను ఆయుధములతోను నుండిన లారీలు మరొకవైపునపోవుచున్నది.

లూబియాను (హోటోకిరినీసు) ఏప్రిలు 1:—

4 వేలమంది స్పెయినుదేశపుయోధులు ఇటీవల ఆత్మరక్షణకై ఫ్రాన్సుకు వెళ్లియుండిరి. స్త్రీలు పిల్లలుకూడ వచ్చియుండిరి. యీయోధులతిరిగి బార్సిలోనాకు పోవుచున్నారు. వీరివద్ద చిన్నబాకులను, పిట్టలనుగొట్టు తుపాకులను మాత్రమే కలవు. కాని వీరిలో ధైర్యస్థయిర్యము బాగుగానేయున్నది. విద్రోహస్పైన్యమును ఎదిరించుట యికకష్టసాధ్యము. ఎందుబల్లనగా ప్రభుత్వసేనల మందుగుండుసామాను అయిపోయినది. ఫ్రాన్స పరిహద్దులదాటి బార్సిలోనాకు పోవుచున్న స్పెయిను ప్రభుత్వపక్ష యోధులు పినీసు కొండలమీదనుండి కొలంజారి క్రిందపడిపోవుబల్లలను, మంచుగడ్డలతో డస్సి నిస్పృహలనుబల్లలను 15 మంది మరణించిరి.

ప్యారిసు, ఏప్రిలు 1:—

లెరీడా నగరపరిహద్దులలోనికి విద్రోహసేనలు వచ్చినవి. పరిహద్దులలోనున్న 1320 యింజనులు విద్రోహసేనలు ఆక్రమించినవి.

బర్గోస్, ఏప్రిలు 1:—

విద్రోహసేనలు ట్రజగోశావరగణాలో ప్రవేశించెను. కాసిరాను ఆను ప్రాంతీయములో చేరెను. ఆచటనున్న అంతర్జాతీయపటాల మొకటి విద్రోహులపక్షమయ్యెను. ఈ పటాలములోని సైనికులందరును బ్రిటిష్‌యోధులే. ఈ పటాలమునాయకుడుకూడ బ్రిటిష్‌యోధుడే. 60 మంది బ్రిటిష్ సైనికులుకలరు. కాసిటి, టారుడెక్ కాంటోఆను గ్రామమును విద్రోహులు వశపరచుకొనిరి.

సాలమాంకా, మార్చి 31:—

ఎబ్రోవరకిని దక్షిణంగా ఫ్రాంకోసేనానిపటాలములు అతి తీవ్రముగ ముందుకునడచుచున్నవి. కాస్టీకి తూర్పుగానున్న విద్రోహసేనలు ట్రరగోనా పరగణాలో నేడు ప్రవేశింపగలవు.

లెరీడాయెల్లకట్టను మూడుమరట్లను, టూగసుర్రట్లను గత రెండుదినములనుండియు ప్రభుత్వసేనలు విద్రోహసేనల పైబడుచుండ ప్రభుత్వసేనలు వెనుకను తిరుమగొట్టబడెను.

లెరీడా, మార్చి 31:—

లెరీడానగరమునకు మూడవైపులను ప్రభుత్వసేనలు నిలచియున్నవి. వాల్లవైపున సెగ్రేదితీరమువ విద్రోహసేనలు ఎదిరించుచున్నవి.

విద్రోహసేనలు లెరీడానగరమును ప్రవేశించుటకును దానిని ఆక్రమించుటకును ఆయత్తమగుచున్నవి. ఆనగరములో ప్రవేశింపగానే ఆచబడించవలసిన పోలీసుచిహ్నమును సిద్ధపరచిరి. మొరాకో పటాల మొకటి సిగానదినిదాటి చుట్టుప్రక్కల గ్రామముల నన్నింటిని వాశనముచేసినవి. లెరీడా యుద్ధరంగమునకు ఫ్రాంకోసేనానివచ్చి నేము చూచినాడు. త్వరలోనే లెరీడానగరమువిద్రోహులవశమగునని.

తాటస్థ్యోపసంఘము రద్దుచేయబడును

బార్సిలోనా, మార్చి 31:—

లెరీడానగరములోనుండి పౌరులందరును పారిపోవుచున్నారు. ప్రభుత్వసేనలు ఆనగరమును చిరకాలము కాపాడజాలవు.

తాటస్థ్యోపసంఘమువెళ్కుర్రుల నుండియు ఎప్పటివలె సహాయము కాలేదు. ఆసంఘములో మెంబర్లుగ చేరిన వారు ఆసంఘ నిర్వహణమునకై చెల్లింపవలసిన మొత్తమును చాలపియున్నారు. ఆ మొత్తమును చెల్లింపబడనియెడల మేనెలారంభములో ఆతాటస్థ్యోపసంఘము రద్దుచేయుచుని కార్యదర్శి పదరు రాజ్యాలవారికి తెలియజేసిరి.

మైసూరు కాంగ్రెసువారికి గాంధిగారి సలహా

దివానునుండి వ్రాతపూర్వకమగు వాగ్దానము కావలెను

కమిటీసభ్యులు నిజమైన ప్రజాప్రతినిధులుగా నుండవలెను

బెంగుళూరు, మార్చి 11:—

మైసూరునందలి స్థితిగతులను గాంధిమహాత్మునికి తెలిపి, రాజ్యాంగసంస్కరణల కమిటీ విషయమై కాంగ్రెస్ వైఖరిగూర్చి సలహాపొందుటకు బెర్‌బాయి వెళ్లిన మైసూరు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నిన్న సాయంత్రము బెంగుళూరు తిరిగివచ్చెను. రాజ్యాంగ సంస్కరణ కమిటీవారు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనము తో సహా నిన్నటి విషయములను విచారించి సలహా నొసంగవచ్చునని దివానునుండి వ్రాతపూర్వకమును వాగ్దానమును పొందిన చాలనిరీయు ఇవియే తమ పాలిసీయని ప్రకటన గావింపనవసరము లేదనియు మహాత్ముడు చెప్పినట్లు తెలియుచున్నది. కమిటీ సభ్యులు నిజమైన ప్రజాప్రతినిధులుగా నుండవలెను గాని ప్రభుత్వమువారు నియోజించిన వారుగా నుండరాదని గూడ మహాత్ముడు చెప్పినట్లు తెలియుచున్నది.

ఇందు విషయమై దివానుతో మైసూరు కాంగ్రెసు అధ్యక్షుడు రాయబారములు జరుపవచ్చును.

(అ. ప్రె)

బులుసు సాంబమూర్తి ఇంగ్లాండు ప్రయాణము

భా. కాం. కార్యసంఘమువారి అనమ్మతి

మదరాసు, ఏప్రిలు 1:—

"మదరాసు అసెంబ్లీ అధ్యక్షుడును బులుసు సాంబమూర్తిగారు ఇంగ్లాండు మున్నగు పాశ్చాత్యదేశములకు పెట్టుబడుల కాంగ్రెసున కట్టి పేలను కలుగదు. కావున ప్రయాణమును మానివేయవలెనని కార్యసంఘమువారు కోయుచున్నారని మీరు సాంబమూర్తిగారికి తెలుపగోరెదము." అని కార్యసంఘమువారు మదరాసు ప్రధానమంత్రి సి. రాజగోపాలాచారిగారికి తంతివార్తనంపిరని కలకత్తానుండి మాపతంబివార్తవచ్చినది. నేడు ఉదయమున 8½ గంటలకు మావిశేషగారి దీనిని గూర్చి రాజగోపాలాచారిగారి నడిగెనట. "ఆట్టి తంతివార్తనా కింకను చేరలేదు. సాంబమూర్తిగారు ఇంగ్లాండుకు వెళ్లనలచినచో నిష్కర్షతరముగా వెళ్లవచ్చును. ఇదియొక ముఖ్యవిషయము కాదు. ఇప్పుడుకాకపోయిన మరికొంతకాలమైన వెళ్లవచ్చును. లేదా ఆపలే వెళ్లకపోవచ్చును" అని రాజగోపాలాచారిగారనిరి.

(ఆ ప్రె)

సాంబమూర్తిగారి ప్రకటన

మదరాసు, ఏప్రిలు 2:—

"భారత కాంగ్రెసు కార్యసంఘమువారు పంపిన తంతివార్త నిన్న రాత్రి నాకుచేరినది. వారికోరిక ప్రకారము నేను యూరపుప్రయాణమునునిలిపికేసితిని"అని బులుసుసాంబమూర్తిగారు మావిలేఖరితో చెప్పిరి.

ప॥ గో॥ జిల్లా కాంగ్రెసు సంఘము

సాధారణసభ ఏలూరులో యీనెల 5 వ తేదీని జరుగును

ఏలూరు, ఏప్రిల్ 1:—

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము జనరలుబాడి క్రొత్తసభ్యుల సమావేశము ఈనెల 5 వ తేదీ మంగళవారమునాడు సాయంకాలము 5 గంటలకు గాంధి జాతీయ విద్యాలయమునందు జరుగును.

కార్యనిర్వాహక సభ్యులఎన్నికలకును, సివిక్ బోర్డుసభ్యులఎన్నికలను ఆంధ్రరాష్ట్రీయసంఘాధ్యక్షులు ఎన్నికయును ఆనాడుజరుగును.

ఈసభ యీనెల 3 వ తేదీని జరుగునని యివివరకు ప్రకటింపబడెనుగాని 3 వ తేదీని జరుగదు. 5 వ తేదీనే జరుగునని మండలకాంగ్రెసు సంఘాధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరాజుగారు తంతినంపిరి.

ఉభయపక్షములు ఖైదీల మార్పులు

లండను, మార్చి 30:—

స్పెయినులోని ఉభయపక్షములవారి వశమందున్న ఖైదీలు నింకొకరికి యిచ్చిపుచ్చుకొనుటకు ఫ్రాంకోసేనాని అంగీకరించెను. స్పెయినుప్రభుత్వమువారుకూడ తమ అంగీకారమును తెలియజేయుమట్టుగానే జవాబు యిచ్చియున్నారు. ఈ విషయమును ఖైదీలమార్పిడులను అజమాయిషీచేయుటకు బ్రిటిష్‌రాయబారవర్గమొకటి మధ్యవర్తిత్వము వహించుటకు స్పెయినుకు పోవుచున్నది ఈ రాయబారవర్గమునకుఫ్లీట్సుమూన్ఫలీప్స్‌చెట్వుడ్ గారు నాయకులుగ నియమింపబడిరి.

ప్రభుత్వపక్షపు క్రొత్తసేనాని

బార్సిలోనా, ఏప్రిలు 1:—

కెంపెస్టైయను పోరాసు అను సేనాని ప్రభుత్వపక్షమువారు బర్గోసుపట్టణికి, అతడిప్పుడే లెర్టా పెంటు కర్నలు జూఆట్‌హరియూగారు నియమింపబడిరి. మీరు మాడ్రిడునగరమును రక్షించి యుండిరి.

(యూటరు)

30 వేల నాజీ సైనికులు ఆస్ట్రియాలో ప్రవేశించిరి

క్రయిస్తవ యూదుల నాజీపక్షాభిమానము

వియన్నా, మార్చి 31:—

పూర్వము డాల్ఫసుగారు ఆస్ట్రియా ప్రధానిగా నున్నప్పుడును పూనిగ్ ప్రధానిగా నున్నప్పుడును ఆస్ట్రియానుండి వెడలిపోయిన నాజీపక్షాభిమానులను సైనికులు 30 వేలమంది నేకు ఆస్ట్రియాలోనికి తిరిగి ప్రవేశించిరి. 800 మోటారు కారులు నేడు పరిహద్దులను దాటివచ్చెను. ఇంకొక 50 మోటారులు వచ్చుచున్నవి. శనివారమునాడు వీరు లాఛ్‌నుగా వియన్నానగరములో ప్రవేశించెదరు.

క్రయిస్తవ యూదుల నాజీపక్షాభిమానము

బ్రిన్, మార్చి 31:—

"ఆస్ట్రియాదేశము జర్మనీలో భాగముగచేర్చు బనుట విధాయకము. మాకు భగవంతుడే చేసిన యమచేసినందుకు మనము భగవంతునకు కృతజ్ఞులమై యుండవలెను." అని వెల్లడించుచు ఆస్ట్రియాలోని ఎనాంజలీకులు క్రయిస్తవమతస్థుల నుద్దవు ఒక ప్రకటన గావించెను.

ఆక్రయిస్తవయూదకవర్గమునందలి శాలూకు అధ్యక్షుడుకూడ ఆట్టి ప్రకటనకే గావించెను. హిట్లరు తనజీవితమును ధారవోసి, సజీవమైన క్రయిస్తవులనుగా జర్మనుజాతిని తయారుచేసెను అని ప్రకటించెను.

పోపుయొక్క అధిక్షేపణ

వాటికాన్‌సిటీ, మార్చి 31:—

ఆస్ట్రియాలోని బిషప్పులు యీరీతిగా రాజకీయవ్యవహారములలో పాల్గొనుట యథాక్రమముకాదు. నిజమైన కాథలిక్కుక్రియిస్తవులు ఆట్టి ప్రకటనలను విధిగా శరసావహింపవలసిన ఆవశ్యకములేదు" అని జర్మనుభాషలో నేడు రోమునకాథలిక్కుక్రయిస్తవ గురుపీఠమునుండి వాటికానునుండి రేడియోలో ప్రసంగము చేయబడెను.

ఆస్ట్రియాను బిషప్పులను యీరీతిగా ముందలించుట యిదివరకెన్నడును జరిగియుండలేదు.

రోమ, ఏప్రిలు 1:—

ఆస్ట్రియాలోని బిషప్పులు చేసిన ప్రకటన వారు స్వతంత్రించి స్వయంప్రేరణమునుచేసిందేగాని, జగద్గురువైన పోపుయొక్క అనుమతిని పొంది చేసిందికాదు అని అధిక్షేపింపబడెను. అయితే యిట్టి చిన్నవిషయములలో బిషప్పులు తనకుతానై స్వతంత్రించి యిట్టి ప్రకటనలను చేయవచ్చునని యీయంతిమనిశ్చయాభిప్రాయమును వెలిబుచ్చుటకై యీప్రకటనలను పోపు ఖండించ నక్కరలేదనియు బిషప్పులు వాదించుచున్నారు. కాని యీ ప్రకటనలకు తాత్పర్యమును పాపోప్యులమూకా మునాని ఇటలీలోనున్న జగద్గురువరపోపుగారు ప్రకటించిరి. ఈవివాదకారణములవల్ల ఆస్ట్రియాను కాతలిక్కు బిషప్పుల ప్రకటన బహిరంగముగా పాదిరి గుళ్లలో చదువబడలేదు. (యూటరు)

బ్రిటిష్‌విమానముల యుద్ధ సాధకము

విమానములువచ్చు 15 నిమిషములలో యుద్ధనావలు ఆయత్తముకాగలవు

లండను, మార్చి 30:—

సముద్రముమీదను ఆకాశములోను బ్రిటిషు యోధులు ఏవిధంగా పోరాడగలరో పరీక్షించుటకును వారికి సాధకముగా నుండుటకును యుద్ధనావిమానములు, యుద్ధనావలు విలాసయుద్ధమును జరిపినవి. వైమండి విమానములు బాంబులు వేయుటకు వచ్చుచున్నవని 15 నిమిషములు ముందుగా తెలియగనే యుద్ధనావలు ఆనామనులకు ప్రతీకారము చేయుటకై పర్యవసన్నద్ధమయ్యెను. విమాన ప్రతిఘటన ఫిరంగులు వెంబనే పాయచేయబడెను. (యూటరు)

త్రూ॥ గోదావరిజిల్లా సహకార మహాసభ

శ్రీ గిరిగారి ప్రారంభింతుపు

మద్రాసు, ఏప్రిలు 2:—

తూర్పుగోదావరిజిల్లా కో అపరేటివు కాన్ఫరెన్సు అమలాపురమునందు ఈనెల 11 వ తేదీ జరుగును. గౌ॥ పరిశ్రమశాఖామాత్యులు వి. వి. గిరిగారు ప్రారంభోత్సవమును సలిపెదరు.

ధర్మాదాయము బోర్డు కమీషనరు సంచారము:—

మదరాసు ధర్మాదాయము బోర్డు కమీషనరు టి. జి. సింగారవేలు పిళ్లైగారు ఈనెల 2 వ తేదీ రాత్రి 8-10 గంటలకు మదరాసునుండి బయలుదేరి 3 వ తేదీ ఉదయము 8-10 గంటలకు గాంధి జాతీయ విద్యాలయమునందు చేరెదరు. బందరునుండి గుడివాడ మీదుగా 7 వ తేదీ రాత్రి 8-10 గంటలకు మదరాసునకు తిరిగివచ్చెదరు.

ఈజిప్టులో ఎన్నికలు

ఎన్నికలలో కొట్లాటలు

ప్రభుత్వపక్షమునకు విజయం

కైరో, ఏప్రిలు 1:—

అప్పరు యీజిప్టులో 65 సభ్యత్వస్థానములకును 45 మంది ప్రభుత్వపక్షమువారు ఎన్నుకోబడిరి. వాఫదుపార్టీవారు ఇద్దరే ఎన్నుకోబడిరి. యీ ఎన్నికలలో దొమ్మిజరిగెను. తుపాకులు కాల్పగా 4 మను డీకట్టుబద్దల మరణించిరి. ఈభయపార్టీలవారికి కొట్లాటజరిగెను. ఒకమోటారు డ్రయివరు మనిషిమీద మరణించెను. టూంటూవద్ద చాలమంది గాయపడిరి. గాయపడినవారిలో 26 మంది పోలీసులుకూడ కలరు.

టూంటూనగరము నహస్పాషాగారి స్వగ్రామము. ఇదివ నహస్పాషాగారి అనుచరులు 700 మంది దుకాణములలో చొరబడి ఆల్లరులుచేసిరి. బ్రిటిష్ పోలీసులువచ్చి చాలమందిని అరెస్టుచేసిరి. శనివారమునాడు అప్పరు యీజిప్టులో పోటీపు జరుగును. లోయరు యీజిప్టులోనుండి అప్పరు యీజిప్టుపు పోలీసుపటాలములు పంపబడుచున్నవి.

"ఎన్నికలకు పూర్వమే, 50 మంది అరెస్టు చేయబడిరి 611 మంది ఆభ్యర్థులలో 116 మంది ప్రభుత్వపక్షమువారు కాకరు 235 మంది వాఫదు పార్టీవారు కాకరు. 264 పళ్ళత్వస్థానములకు వీరు పోటీచేయుచున్నారు.

నహస్పాషా ప్రధానమంత్రియై యుండగా ఖజానామంత్రిగానుండిన యతడును, రహదారి శాఖామంత్రిగానుండిన యతడును, సెనేటుసభవాఫదుపక్షపు ప్రెసిడెంటుగానుండిన యతడును, వాఫదునాయకుడును హఫీనీలు తాజ్జాయగారును ఎన్నికలలో ఓడిపోయిరి. (యూటరు)

35 వేల టన్నుల యుద్ధనావలు

నిర్మించుటకు యధేచ్ఛస్వాతంత్ర్యము కలదు

లండను, ఏప్రిలు 1:—

జపానువారు ఇంగ్లాండు, ఫ్రాన్సు, అమెరికాలతో కలిసి వ్రాసికొన్న నౌకాసంధిపత్రములోని మరతులనుబట్టి తాము నిర్మించెడి యుద్ధనావల వివరములను ఆడిజంబడికలో చేరిన యితరరాజ్యాలవారికి తెలియపరచవలెను. ఆకేతిగా తెలియపరిచియెడల మిగిలిన రాజ్యాలవారుకూడ యధేచ్ఛముగ ఓపంబడికను ఉల్లంఘించుచు పెద్దయుద్ధనావలను నిర్మించవచ్చుననే మరతుకూడ ఆడిజంబడికలో జపానువారిపక్షమున నిర్మించుచున్న యుద్ధనావల వివరములను తెలియబరుచుటకైతేలేదుగనుక అమెరికా యింగ్లండులు యధేచ్ఛస్వాతంత్ర్యవరతును పురస్కరించుకొని 31 వేలటన్నుల పెద్దయుద్ధనావలను తామూకూడ నిర్మింపగలమని అధికారరీత్యా ప్రకటించిరి. అమెరికావారు వ్రాసిన లేఖలో తాము యుద్ధనావలపొడవు 16 అంగుళములు వెడల్పు మూతికంటె పెద్దమూతిగల ఫిరంగులను ఏర్పాటు చేసెదమని వ్రాసిరి.

ఫ్రాన్సు మాత్రము, ప్రస్తుతము నౌకానిర్మాణమునకు పూనుకొనలేదనియు,సందర్భవశరములు కలిగినప్పుడు, ఏయే రోపియను ప్రభుత్వమైనను అట్టినావలను నిర్మించినప్పుడు తానుకూడ నిర్మించెదనియు తెలియజేసెను.

జపాను ప్రభుత్వవైఖరి

టోకియో, మార్చి 31:—

ఇతరరాజ్యాలవారు 35 వేల టన్నులకు మించినయుద్ధనావలను నిర్మించియెడల జపానుకూడ తిప్పక నిర్మింపగలదని అధికారులు నోడాగారు చెప్పిరి. ఇతరరాజ్యాలతో పోటీకిదిగి యితరరాజ్యాలపైదండెత్తవలెనను సంకల్పముతో జపానువారు యుద్ధనావలను నిర్మింపరు. (యూటరు)

జర్మనీలో వైమానిక సేనానులు

ఉద్యోగములనుండి విరమించిరి

బ్రిన్, మార్చి 31:—

జర్మనీలోని వైమానికదళ సేనానులు 5 మంది సేను విరమించిరి. 4-2-38 తేదీని జారీచేయబడిన జర్మనుప్రభుత్వపు ఉత్తరువుప్రకారము విరమింపవలసివారు క్రమంగా విరమించుచున్నారు. ఆ వరుసక్రమంలో వీరుకూడ చేరియున్నారు.

వీరి సేవకష్టనిష్ఠలకు సెలఁగించుచు హిట్లరుగారి ఫోటోలన్ను గోరింగుగారి ఫోటోలన్ను, వారి సంతకములతో బహూనూనమొయబడెను.

(యూటరు)

ప. గో. మం. కాంగ్రెసు సోషలిస్టు కార్యసంఘ సభ

ఏలూరులో యీనెల 5 వ తేదీని జరుగును

పాలకొల్లు, ఏప్రిలు 2:—

ఈనెల 5 వ తేదీ మంగళవారమునాడు ఉదయమున 10 గంటలకు ఏలూరులో పబ్బిసుగోదావరీ మండలకాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకసంఘసభ జరుగును. మండలకాంగ్రెసు కార్యనిర్వాహకుల ఎన్నికనుగూర్చి యోచించుటయును, ఆని డి. యం. రామనుగారు తతినంపిరి.

అబిసీనియా విజయదినము

అబిసీనియా ప్రభువులు మనుషులోకికి జోహారుచేసిరి

హిట్లరుకూడా రోమునకు విచ్చేయును

రోమా, ఏప్రిలు 1:—

అబిసీనియా ఇటలీ సామ్రాజ్యభాగముగా ప్రకటింపబడిన పంతొన్నరవైనది కనక మేనెల 9 తేదీని అబిసీనియా విజయదినము ఇటలీలో రోమానగరమున జరుగును. అబిసీనియాలోని సామంత ప్రభువులు ఇటలీకివచ్చేసి ఇటలీరాజుకును మనుషులోనికిని జోహారుచేయుదురు. ఆనాడు హిట్లరుకూడ రోమునకు విచ్చేయును. (యూటరు)

ఇంగ్లాండు-ఇటలీ సంభాషణలు

సూయజు కాల్వవిషయమై ఇంకను చర్చించలేదు

రోమా, మార్చి 31:—

పాలస్తీనావిషయములోను, ఎర్రసముద్రము విషయములోను ఇంగ్లాండు ఇటలీలకు మూలసిద్ధాంతములలో అభిప్రాయభేదములు కలిగినవి. సూయజుకాల్వ విషయములో స్థిరమైన ప్రతిపత్తులతో ఇంగ్లాండు ఇటలీలు మూడు సార్లు సమావేశమయి సంభాషణలు జరిపినవి. ఈ సంభాషణలలో ఏకీభావము కలుగలేదు. ఇటలీ విదేశాంగమంత్రియగు కియానోగారితో 2వతేదిని మాట్లాడును. (యూటరు)

కాబూలులోని విదేశీయ రాయబారులసభ జరుగదు

అంగోరా, మార్చి 31:—

ఆయిరోపా పరిస్థితులు విషమించుట వల్ల టర్కీలోను ఇరానులోను ఇరాకులోను, ఆఫ్ఘనిస్థానములోను ఉన్నట్టి విదేశీయ రాయబారుల సమావేశము ఏప్రిలు నెరాళ్ళున కాబూలులో జరుగదు. (యూటరు)

సామ్రాజ్య వస్తుప్రదర్శనము

రాజుగారిచే తెరవబడును

లండను, మార్చి 31:—

గ్లాస్గోలో జరుపబడు సామ్రాజ్యవస్తుప్రదర్శనమును జార్జి చక్రవర్తి 8 తేదిని తెరచును. ఉదయం 11 గంటలకు రేడియోలో ఉపన్యసించును. (యూటరు)

రాష్ట్రీయ శాసనసభ్యులు

మధ్యరాష్ట్రీయులందు వ్యవసాయచట్టము

నాగపూరు, మార్చి 31:—

నేను అసెంబ్లీ ఆళ్ళరుదిన మరుబడే భవ్యులు పలువురు యిండియరకే యిండ్లకు పోయినందున ప్రతికూలపక్షస్థానములు ఖాళీయయినవి. నేను ప్రభుత్వమువారి చట్టములు మూడుగూడ వ్యవసాయాయకు సంబంధించినవే. విశేషముచర్చ తీసుకుండ ఆంగీకరించబడెను.

వడ్డీకర్జియు చట్టము మంత్రి ఎం. జె. షేగీఫ్ గారు ప్రతిపాదింపగ అంగీకరించబడెను. ఇది రయితుల బుణభార తగ్గించుటకు చాల తోడ్పడును. ప్రస్తుతమున్న చట్టమునందలి పందేహాలను తొలగించును.

వ్యవసాయదారులకు స్థిరముగు మేళ్ళచేయునట్టి బుణపరిహారచట్టము గావింపులో పున బుణదాతలు ఒత్తిడి కలిగించుండ వారిదుట్టకై వ్యవసాయదారులపై సివిలు కోర్టు డిక్రీలు ఆమలుజరుపరా దను చట్టము సెలక్టు కమిటీ నివేదికను రివెన్యూమంత్రిగారు దాఖలు చేసిరి. ఆకమిటీ ఆంగీకరించబడి చట్టము శాసన మయినది. ఇది ఆరుసెలలు అమలునందుండును. అవసరమయినచో యింక ఆరు నెలలవరకు అమలులోనుంచుటకై ప్రభుత్వమువారు అధికారము నైకొనవచ్చును.

మూడవచట్టము, వ్యవసాయదారుల సహాయచట్టము ప్రవాళికాయోద్దేశ్యార్థము ప్రకటింపబడుటకై ఆంగీకరించబడెను. ఇది ప్రస్తుతసమలంలో నున్న బుణపరిహార చట్టమునపై నాధారపడియున్నది. సమావేశము వేటితో ముగిసెను.

(ఆ. ప్రె.)

రూజువెల్టు నియంతాధికారి

కాబోలుడు

వారంట్సింగ్‌హాజ్రీయా, మార్చి 31:—

అమెరికా సంయుక్తరాష్ట్రీ ప్రభుత్వమునకు చెందిన వివిధ కార్యకారకాల వన్నిటిని వివరించుటకొరకై అన్నిడిపార్టుమెంటులలోను తనకు అధికారమొసంగుటకై ఒక చిత్తుచట్టమును ప్రతిపాదించిరి.

అయితే ఇంతమాత్రముచేత తాము ఇతరదేశాలలోని నియంతలవలె సర్వాధికారము వహించుచున్నట్లుగా తలంప వలదనియు నియంతలు యితరదేశాలలో వ్యక్తిగా వ్యవహరిస్తున్నారో అట్టిగీతిగా తానుకార్యనిర్వాహకులు ఎన్నికనుగూర్చి యోచించ ఇదును. అని డి. యం. రామనుగారు తతినంపిరి.

(యూటరు)

చైనా సేనల విజయం

టాయిర్‌ష్వాంగువద్ద 8 దినములభీకరపోరాటము

సిరియాట్రూప్స్ తిరిగి చైనాసేనలవశమయ్యెను

హాంకో, ఏప్రిలు 1:—

టాయిర్‌ష్వాంగు నగరపు ఉత్తరభాగమునందు రెండు పోరాయున్న జపానుసేనలు తరిమివేయబడెను. చైనాసేనలు ఆనగరమునకు ఉత్తరమున 2½ మైళ్లదూరము ముందుకు వచ్చినవి. టాయిర్‌ష్వాంగు మంచి ఆయుధసపట్టు. ఇచట 8 దినములనుండియు యుద్ధము జరుగుచున్నది. ఉభయసేనలను నగర వీధులలోనే కత్తులతోను సన్నీలతోను కలియబడి పోరాడెను, చైనాసేనలు జయించెను. జయించిన చైనాసేనలిప్పుడు సాయోష్వాంగు చైపునకు పోవుచున్నవి. నగరమునకు తూర్పుదిశ నున్న చైనాసేనలతో కలిసికొనుటకు సాయోష్వాంగునుచైపునకు చైనాసేనలు పోవుచున్నవి.

హాంకో, మార్చి 31:—

టోన్సిను ప్యూకో రైలుమార్గరంగమునందు చైనాసేనలు జయించెనను వార్తావళి ఆ ఉత్సాహముతో యితర రంగములందున్న చైనాసేనలు కూడ తీక్షించి పోరాడుచున్నవి. అందులకు ప్రింగు హాంకోరైలుమార్గము వెంటనున్న సియూట్సోను చీనాసేనలు తిరిగి వశపరచుకొనెను. యాంగ్సేనదికి దక్షిణముగానున్న నేనా అను పట్టణమును కూడ చీనావారు తిరిగి ఆక్రమించిరి. ఈపట్టణమును ఆక్రమించుటకు కారణముగా పోరాడిరి. 3 వేలమంది చైనాసైనికులు యీపోరాటములో మరణించిరి. జపానుసైనికులు 4 వేలమంది మరణించిరి.

హాంగోసమ్రదీర ప్రాంతమునకూడా చైనాసేనలు దొంగచాటుగా యుద్ధము చేసిపోయెను. అను ప్రదేశమును తిరిగిఆక్రమించెను.

టాయెయుష్వాంపు పీఠభూములలో ఉభయసేనలు కలియబడి పంకుపపోరాయుద్ధముచేయుచున్నవి అనేక భవనములను చైనాసేనలు తగులబెట్టి జపానుసేనలను తరిమివేసెను.

షాంఘై, మార్చి 31:—

హెపాపు విషయములో జపానువారు చేసిన ఆక్రమణానుగూర్చి బ్రిటిష్‌వారు జపానుసైనికాధికారులకు తెలియజేసిరి. కాని ఆ విషయమైవార్త ఇక జరుగజాలదని జపానుసైనికాధికారులు జవాబిచ్చిరి. కాని జపానుప్రభుత్వమిట్లుమాపణ చెప్పవలసియున్నదని బ్రిటిషువారు పటుబల వహించుచు తిరిగి జపానుసైనికాధికారులకు ఆవిషయమై బ్రిటిష్‌వారు అధిక్షేపించుచు విజ్ఞాపించిరి. జపాను అధికారము క్షమాపణకేవలము అని చెప్పిరి.

షాంఘైకు 60 మైళ్లదూరములోయుద్ధము

షాంఘై, ఏప్రిలు 1:—

షాంఘైకు 60 మైళ్ల దూరములో పెద్దయుద్ధము జరుగుచున్నది. చైనావారి, చిల్లరసేనలు షాంఘై, వూహూ, హాంకో అను మూడుపట్టణములకుమధ్య త్రిభుజాకారముగాచేరి చాలాదిన ములనుండియు దొంగచాటుగా మాటున పోరాడుచుండెను. ఈ దొంగమాటు సైన్యములతో చైనావారి పెద్దసైన్యములం వచ్చి చేరుచున్నవి. షాంఘైకు 70 మైళ్లదూరములో చైనాసేనలు గత 10 దినముల నుండియు పోరాడుచున్నవి. రోజు 1-కి 150 మంది జపానుసైనికులుగాయపడుచున్నారు. వీరు ప్రతిదినము షాంఘైకు చేర్చబడుచున్నారు.

టోన్సిను ప్యూకో రైలుమార్గము వెంట జపానుసేనలు ఓడిపోయి నందువలన, జపానువారు చైనావారి పెద్ద పటాలములను ఎదిరించుటకు ఆయుత్తపడుచున్నారు. 20 వేల సైందలు 50 వేలవరకు జపాను నేన షాంఘైకు రప్పింపబడెను; ఎంగై రైలుమార్గమునకు ఆప్టంగా పదురుగా సూచే వద్దకు యీ సేనలు పోవలెనని ప్రయత్నము చేయుచున్నారు. (యూటరు)

అమెరికా యుద్ధమునకు సమర్థమై యుండవలెను

హూవరుగారు చెప్పినవిషయము

వాషింగటను, మార్చి 31:—

ఇదివరలో అమెరికా పం॥ రాష్ట్రపతి రూజివెల్టు గారు యూరోపుఖండమున పంచాగము చేసి తిరిగి అమెరికాకు వచ్చిరి.

నివేకాంగవ్యవహార శాఖామండలి, యీయంట నుపన్యసించుమ ఛిట్లుచెప్పిరి.

రాజకీయవ్యవహారములలో అమెరికా తనకు తానే స్వతంత్రముగా కర్తవ్యమును నిర్ణయించుకోగలిగియుండవలెను. మరొక ప్రపంచపంగామము ఆరంభమైనయెడల, అమెరికా అందుకు తగిన యుద్ధసామర్థ్యము కలదై ఆపంగామంలో తాను చేరక లొంగియుండవలెను. మొట్టమొదట అమెరికాసంగ్రామంలోకి వెడిగకపోయినను చివరకుదిగగలదని యూరోపు ఖండంలో చాలమంది దలంచుచున్నారు. కాని, యితరరాజ్యాల తాలూకు యుద్ధాలలో దిగకుండుటయే అమెరికాయొక్క సంకల్పమని నేను చెప్పితిని. శాంతిని కాపాడుటకొరకే యుద్ధము జరిగియెడల డిక్టేటరులతోబాటు అమెరికాకూడ యుద్ధమునకు తగిన సామర్థ్యమును గడించవలెను.

(యూటరు)

బుణబాధా నివారణచట్టము

గొల్లపూడి సీతారామశాస్త్రి

II

ఈచట్టములోని 7 8 9 10 11 12 సెక్షన్‌లు చాలా ముఖ్యమైనవి. యీవ్యవసాయదారునినుండి యును ఈచట్టముక్రింద నిర్ధారణచేసిన మొత్తము కంటె హెచ్చుమొత్తమును ఆబుణస్థునివల్లగాని ఆతనిస్థిరాస్తులనుగాని రాబట్టుకొన కూడదు. ఆతనిమీద డిక్రీఅయిన మొత్తములో, ఈచట్టము క్రింద నిర్ధారణఅయిన మొత్తము కంటె హెచ్చు మొత్తమునకుగాను ఆతని ఆస్తినిజప్తు చేయరాదు; ఆమ్మరాదు; యింకేవిధముగాను చర్యతీసుకొనరాదు; ఆస్తి ఆవగా ఆతనిస్థిరాస్తి, యిల్లు, చరాస్తి.

I వ్యవసాయదారుని బుణములు రెండురకములుగా విభజించినారు. 1-10-1932 తేదీలోపల చేయబడిన బుణములు ఒకరకము. ఆదరినిమిలా చేయబడిన బుణములు రెండవరకము. మొదటి రకపుబుణములకు 8వ సెక్షన్ వర్తించును, ఈ 1వ రకపుబుణములుగాక 1-10-1937 తేదీవరకు నిలవయున్న యావత్తు వడ్డియును రద్దుఅయినట్లు ఎంచవలెను. ఆబుణము డిక్రీఅయినదికాకున్నను కూడ ఆదేఫలితము కలుగును. ఆరోజువరకు అపలలోనిలవయున్న బాకీవరకు మాత్రమే బుణస్థుడు చెల్లించవలెను.

II అపలక్రిందగాని, వడ్డిక్రిందగాని, అపలు పాయిదాల క్రిందగాని, అపలు మొత్తంకంటె, రెట్టింపు ఋణదాతకు ఆదివరకే యిచ్చిన యెడల ఆవ్యవహారములో నిలవయున్న యావత్తుకి రద్దు అయినట్లు భావించవలెను.

III అపలక్రిందగాని, వడ్డిక్రిందగాని, అపలు పాయిదాల క్రిందగాని చెల్లించబడిన మొత్తం, అపలుకంటె రెట్టింపు మొత్తమునకు తక్కువగా ఉండినయెడల ఆ తరుగుబడిన మొత్తముగాని, లేదా అమలులో బాకీలేని మొత్తముగానిచేర్చి పైకెంటలో చేయబడే మొత్తము తక్కువగాఉండునో దానినిమాత్రమే చెల్లించవలెను.

IV యే బుణదాత ఆయినను పైచెప్పిన 1, 2, 3 పేరాలలో చెప్పినదానికంటె హెచ్చు మొత్తమును ఇదివరకే వసూలుచేసుకొని ఉన్న యెడల దానిని వాపసుచేయవలసిన ఆవుపరము లేదు. మరియు ఈ చట్టముయొక్క సహాయము లేకుండా బుణస్థుడు తక్కువమొత్తమే యివ్వవలసి యుండినయెడల ఈ చట్టముప్రకారము వారికి యేభారము పెరుగదు.

V ఒకే బుణదాతవద్ద యే బాకీకైనను, మొదటి దస్తావేజులో నిలవయున్న అపలుపాయిదాకు తిరుగవ్రాసినను, లేదా మరికొంతఅప్పు తీసుకొని కొత్తదస్తావేజులో కల్పించినను, బుణదాతవలన యివ్వబడిన మొత్తములే అపలుగావించబడును.

VI పీటి తాత్పర్యమును ప్రజలు పరిగ్రహించుకొనుటకుగాను యీక్రింది ఉదాహరణము ఇవ్వబడినది.

(1) 1927 ఫ||లో రు 1000-0-0 లు సెల 1-కి నూటికి రు 1-0-0 చొప్పున వడ్డితో అప్పు తీసుకొని 1930 సంవత్సరంలో తిరుగవ్రాసుకొ త్తగా రు500-0-0 అప్పుతీసుకొని రు1860-0-0 లకు దస్తావేజు వ్రాసెను. యిప్పటికి ఆమొత్తం రు 3950-0-0 లు ఆయెను. ఈచట్టముక్రింద యీ దస్తావేజుయొక్క బాకీ అసలు రూ, 1500/- అని యెంచబడును. మిగత 2450 రూపాయలు వడ్డీగా ఎంచబడును.

(2) పైవడ్డీ 2450-0-0 లలోమాత్రము చెలించియుండినచో ఆదియావత్తు రద్దుఅయినట్లు ఎంచబడును.

(3) 1వ పేరా దాఖలా 3950-0-0 లకుగాను యెప్పడయినను బుణస్థుడు 3000-0-0 లు సొమ్ము యిచ్చియున్నయెడల తీర్చిన 950/-లు తీరినట్లుగా దొంది బాకీనిరర్థుచేసెదరు. ఈపందర్భములో బుణదాతకు అసలు 1500-0-0 వడ్డి 1500-0-0 మొత్తం 3000-0-0 మిగిలినవి.

(4) 1వ పేరాదాఖలా 3950-0-0 లలో 3500 0-0 లు మొట్టమొదట ఈచట్టముక్రింద మిగిలిన 3000 0-0 లోను మిగిలిన 500-0-0 బుణదాతి వాపసుచేయనక్కలేదు.

V వ పేరా దాఖలా 3950-0-0 కు గాను 2500-0-0 చెల్లించియున్న యెడల తక్కిన 500-0-0 మాత్రము చెల్లించుటలో బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. లేదా 2500-0-0 లలోఅసలు క్రింద1200-0-0లను వడ్డిక్రింద1300-0-0లుయిచ్చియున్నయెడల- అసలులో దిగిబడిన 800-0-0 మాత్రమే చెల్లించిన బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. లేదా 2500-0-0 లలోఅసలు క్రింద1200-0-0లను వడ్డిక్రింద1300-0-0లుయిచ్చియున్నయెడల- అసలులో దిగిబడిన 800-0-0 మాత్రమే చెల్లించిన బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. మరియు ఈ చట్టముయొక్క సహాయము లేకుండా బుణస్థుడు తక్కువమొత్తమే యివ్వవలసి యుండినయెడల ఈ చట్టముప్రకారము వారికి యేభారము పెరుగదు.

V ఒకే బుణదాతవద్ద యే బాకీకైనను, మొదటి దస్తావేజులో నిలవయున్న అపలుపాయిదాకు తిరుగవ్రాసినను, లేదా మరికొంతఅప్పు తీసుకొని కొత్తదస్తావేజులో కల్పించినను, బుణదాతవలన యివ్వబడిన మొత్తములే అపలుగావించబడును.

VI పీటి తాత్పర్యమును ప్రజలు పరిగ్రహించుకొనుటకుగాను యీక్రింది ఉదాహరణము ఇవ్వబడినది.


(1) 1927 ఫ||లో రు 1000-0-0 లు సెల 1-కి నూటికి రు 1-0-0 చొప్పున వడ్డితో అప్పు తీసుకొని 1930 సంవత్సరంలో తిరుగవ్రాసుకొ త్తగా రు500-0-0 అప్పుతీసుకొని రు1860-0-0 లకు దస్తావేజు వ్రాసెను. యిప్పటికి ఆమొత్తం రు 3950-0-0 లు ఆయెను. ఈచట్టముక్రింద యీ దస్తావేజుయొక్క బాకీ అసలు రూ, 1500/- అని యెంచబడును. మిగత 2450 రూపాయలు వడ్డీగా ఎంచబడును.

(2) పైవడ్డీ 2450-0-0 లలోమాత్రము చెలించియుండినచో ఆదియావత్తు రద్దుఅయినట్లు ఎంచబడును.

(3) 1వ పేరా దాఖలా 3950-0-0 లకుగాను యెప్పడయినను బుణస్థుడు 3000-0-0 లు సొమ్ము యిచ్చియున్నయెడల తీర్చిన 950/-లు తీరినట్లుగా దొంది బాకీనిరర్థుచేసెదరు. ఈపందర్భములో బుణదాతకు అసలు 1500-0-0 వడ్డి 1500-0-0 మొత్తం 3000-0-0 మిగిలినవి.


(4) 1వ పేరాదాఖలా 3950-0-0 లలో 3500 0-0 లు మొట్టమొదట ఈచట్టముక్రింద మిగిలిన 3000 0-0 లోను మిగిలిన 500-0-0 బుణదాతి వాపసుచేయనక్కలేదు.

V వ పేరా దాఖలా 3950-0-0 కు గాను 2500-0-0 చెల్లించియున్న యెడల తక్కిన 500-0-0 మాత్రము చెల్లించుటలో బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. లేదా 2500-0-0 లలోఅసలు క్రింద1200-0-0లను వడ్డిక్రింద1300-0-0లుయిచ్చియున్నయెడల- అసలులో దిగిబడిన 800-0-0 మాత్రమే చెల్లించిన బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. లేదా 2500-0-0 లలోఅసలు క్రింద1200-0-0లను వడ్డిక్రింద1300-0-0లుయిచ్చియున్నయెడల- అసలులో దిగిబడిన 800-0-0 మాత్రమే చెల్లించిన బాకీ రద్దుఅయినట్లుఎంచవలెను. మరియు ఈ చట్టముయొక్క సహాయము లేకుండా బుణస్థుడు తక్కువమొత్తమే యివ్వవలసి యుండినయెడల ఈ చట్టముప్రకారము వారికి యేభారము పెరుగదు.




చెన్నపురి ఆంధ్రమహాసభ సంవత్సరాది ఉత్సవము గౌ|| బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను జరిగెను.

(P. P. B.)



(P. P. B.)

ఎం. ఎస్. ఎం. రైల్వే ఏజెంటుగానుండి పరమించుచున్న సర్ ఎ. హెచ్. కోలంగారికి పెరంబూరు ఇన్‌స్టిట్యూటువారు వీడ్కోలొసంగిరి.



మదరాసు గవర్నమెంటు టెక్నాలజీ పాఠశాల ఆంధ్రసంఘపు ఐదవ వార్షికోత్సవము శ్రీ రంగి రామమూర్తి గారి అధ్యక్షతను జరిగెను.

డల ఆట్టిమొత్తమునకు పైచెప్పిన 1,2,3,4,5,6 పేరాలప్రకారం జరుపుకోవలెను.

(3) యేరుణదాతఅయినను పైచెప్పిన 7 (1), 2, పేరాలలో చెప్పినదానికంటె హెచ్చుమొత్తమును ఇదివరకే వసూలుచేసుకొనియున్నయెడల ఋణదాత దానిని వాపసుచేయవలసిన అవసరంలేదు. మరియు యీచట్టముయొక్క సహాయము లేకుండా ఋణస్థుడు తక్కువమొత్తమే యివ్వవలసియుండినయెడల ఈచట్టముప్రకారం వారికి యేభారము పెరుగదు.

నిదర్శనములు

VIII (1) 1-10-32 తేదీన రు 1.00 లుకు నెలకి నూటికి రు 1 చొప్పున వడ్డితో తెచ్చిన బాకీకి ఆట్టి ఆసులులోకి వచ్చిన డి 22-3-38 తేదీవరకు రు 1764 లు బాకీ అసుచు. ఇట్టి బాకీకి యే మామూలు యివ్వనిచో ఆ పలలు రు 1000 లు న్నూ వడ్డిక్రింద రు 278-31-0 లన్నూ చెల్లించిన పోషించిన బాకీరద్దగును.

(2) పైవడ్డుక్రింద యివ్వరలసిన వడ్డీ క్రింద రు 450 లు యిచ్చి పున్న యెడ ఈచట్టముప్రకారం చెల్లించవలసి రు 273-12-0 లు పోను శేషించిన రు 176-4-0 లు బుణస్థునకు వాపసురాచు.

(3) పైవడ్డుకే రు 150-0-0 లు చెల్లించి ఉన్నచో ఈ చట్టముప్రకారం చెల్లించవలసిన రు 278-12-0 లకు పోరబడిన రు 128-12-0 లు మాత్రమున్నూ అసలున్నూ చెల్లించవలెను.

(4) పైవడ్డుకే ఆసలపైనాయిదాలు క్రింద రు 450 0 0 లు చెల్లించినచో మొత్తం బాకీలో యీ చెల్లింపు మూడింపు రు 5-0-0 చొప్పున (సాలుకు) తీసుకవడ్డికిపోను మదరాసులో.

IX ఈ చట్టము క్రింద నిర్ధారణ చేయబడిన ఋణములకు నిర్ధారణ చేయబడిన తేదినుండి నిలవయున్న అపలు మొత్తము మీద సంవత్సరమునకు గూపాయికిరకఅణాచొప్పున చేరురువడ్డినూత్రము చెల్లించవలెను

డి. సెల 1 కి నూటికి రు 0-12-0 లు చొప్పున కంటె మించని వడ్డితో అప్పుయిచ్చిన బ్యాంకులకు గాని కంపినీ ఆర్థక్రింద ఉన్న కంపినీలకు గాని ఈ చట్టము వర్తించదు.

ఇ. కోర్టువారుకిక్రియిచ్చిన ఖర్చులకు ఈచట్టము వర్తించదు. చెల్లించియే తీరవలెను. శాశ్వట్టదారు గాని యితరులుగాని ఆస్తినిపంరక్షించుటకుగాను వ్యయపరచిన మొత్తములకు యీ చట్టము వర్తింపదు.

నిర్వచనములు:—

ఈసెల 10 తేది నుండి 19 తేది వరకు చిత్తూరులో ప్రదర్శనము సాగింపబడును. దీని ప్రారంభోత్సవమును గౌ|| యాహుద్ హుస్సేన్‌గారు 10 తేది ఉదయము 10-30 గంటలకు జరిపెదరు.

ఉగాది

చెన్నపురి ఆంధ్రమహాసభ వారి ఉత్సవము

గౌ|| బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను జరిగినది

మదరాసు, ఏప్రిల్ 2:—

మదరాసు నగరంలో వున్న ఆంధ్రమహాసభ వారు బహుధాన్యసంవత్సరాది ఉత్సవాన్ని సిన్న సాయంత్రం విక్టోరియాపబ్లిక్ హాలులో జరిపారు. ఉత్సవానికి మదరాసు అసెంబ్లీ స్పీకరు గౌ|| బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. మదరాసులో వున్న ఆంధ్రప్రముఖులైన గంటి లక్ష్మన్నగారు, గౌ. టంగుటూరు ప్రకాశం పంతులుగారు మొదలైన వారంతా ఉత్సవానికి వచ్చారు.

మొదట సైకప్రార్థనన, విద్వాసుందరి శ్రీమతి వెంకమ్మగారు సాగరత్నఘోషగారు మధుర గానముతో చదివారు. తరువాత బహుధాన్య సంవత్సర పంచాంగ ఫలముల శ్రవణమును శ్రీపురాణం సూర్యనారాయణతీర్థులు గారు చేశారు.

తరువాత అల్పాహారములవిందు జరిగినది. విందుసందర్భమున అమృతాంజనం లిమిటెడ్ వారు పంచాంగములను పంచిపెట్టిరి. తరువాత గౌ|| బి. సాంబమూర్తిగారు పభకు అధ్యక్షత వహింపవలయుననుప్రతిపాదనను వి వి. జోగయ్య పంతులుగారు చేయుము, సాంబమూర్తిగారిని తాము ముప్పది సంవత్సరములనుండియు ఎరుగుదుమనియు, దేశసేవాతత్పరుడై ఆయన ఎంతో త్యాగమును చేసినారనియు చెప్పి, ఆంధ్రులందరును మదరాసున ఉగాది ఉత్సవమును జరుపుట సంతోషకరమైనదనియు, ఆంధ్రులనగరమగు మదరాసున ఆంధ్రులుతమ ఆంధ్రగర్వమును మాటిమాటికి ప్రదర్శించుకపోయిన యెడల మదరాసు నగరమునంతటిని ఇతరులు ఆక్రమించుకొని ఆంధ్రులకు తావులేకుండచేయుదురనియు పలికిరి.

ఆంధ్రసభను గొప్పసంస్థగ చేయుడు

తరువాత గద్దె రంగయ్యనాయుడుగారు మాట్లాడుచు చెన్నపట్టణములోనున్న రెండులక్షల మంది ఆంధ్రుల కీది ఒక్కటే సంస్థ అనియు, రాజధానీనగరమున నున్న సభ అనుటచే జిల్లాలలోనున్న ఆంధ్రులపక్షమునను, రాజధానిలోని ఆంధ్రులందరి పక్షమునను పనిచేయుబాధ్యతను, మాక్కును యీ సంస్థ కలిగియున్నదనియు, ఆంధ్రులందరును వేనవేలుగ యీ సంస్థయందు సభ్యులుగచేరి, యీ సంస్థను శక్తిమంతమైన దానినిగ చేయవలయుననియు, ప్రస్తుతము యీ సభ గోడానుపీఠియం దున్నదనియు, దానిని విక్టోరియా పబ్లిక్‌హాలు మందిరమున నున్న సుసుగవిలాన సభామందిరమున ప్రవేశపెట్టుటకు ప్రయత్నములు జరుగుచున్న వనియు, అప్పుడు సభ్యులందరికిని పెన్నిసు మొదలైన వ్యాయామక్రీడల సౌకర్యము కూడ కలిగించబడుననియు, పైగా జిల్లాల నుండి ఇానసభా కార్యక్రమమున పాల్గొనుటకును, హైకోర్టు పని తోడను వచ్చు ఆంధ్రులకు వసతి మొదలైనవి యేర్పాటు చేయుటకును ప్రయత్నములు జరుగుననియు చెప్పిరి.

ఆత్మబలము

తరువాత గౌ|| బులుసు సాంబమూర్తిగారు ఉపన్యసించుచు ఆంధ్రమహాసభవారు వ్యాయామశాఖ, విద్యాశాఖ, నాటకశాఖ, సాంఘికసేవాశాఖ మొదలైనవి పెట్టినారుకాని, సభ్యులలో సొకరును వ్యాయామమును చేయుచున్నట్లు కనపడదనియు, వ్యాయామముచలన ప్రతిమూర్తియును దృఢగాత్రుడు కాగలడనియు, ఆతరువాత ఆత్మస్థైర్యమును, ఆత్మబలమును పెంపొందించుకొనగలడనియు, ఆత్మబలము చలన మంటే ఏ క్లిష్టపనులనైనను చేయవచ్చుననియు, మనకీర్తులందరును ఆత్మబలమున్నవారేనని భారతమాత స్వేచ్ఛకు సేమంగల శ్లోకములను తెగగొట్టుట గొప్ప పనికాదనియు, చెప్పను ఆత్మబలంపన్నులకావలయునని సభికులకు ఉద్బోధించిరి.

తరువాత మూగంటి బాపినీడుగారు దేశమాతకు స్వస్తివాచకముచెప్పుము, ఆంధ్రులు కన్యాకుమారిమొదలు మగధవరకును వ్యాపించియున్నారనియు, ఆంధ్రమాతఒక ప్పుడు మహోన్నతదశ ననుభవించి యుండెననియు, నేడు ఆంధ్రులలో ఐకమత్యము లేకపోవుటయే ఆంధ్రుల పతనమునకు కారణమనియు, ఆంధ్రులందరును కలసి సాధించినచోనే కార్యమును సాధింపబోదనియు బలికిరి.

దంటు సుబ్బారాధానిగారు ఆంధ్రులకు స్వస్తివాచకము చెప్పుము, మదరాసు ఆంధ్రరాష్ట్రమునకు రాజధానిగ నుండి ఆచట ఏ ఆరవలో, ఏ కన్నడులో, ఏమలయాళీలో ఒకపథను పెట్టుకొనవలసియుండగా, ఆంధ్రులు తమదైన మదరాసులో తమ ఆభివృద్ధికొరకొక సంఘమును స్థాపించుకొనుట విచారకరమనియు, యిప్పటికైనను ఆంధ్రులు కండ్లుతెరచి తమ వ్యక్తిత్వమును సాధకపరచుకొనవలయుననియు చెప్పిరి.

తరువాత కళాప్రపంచకట రావుగారు ఆంధ్రమహాసభకు స్వస్తివాచకమును చెప్పుము, ఆంధ్రమహాసభకు జిల్లాల యందు సభ్యులను చేర్చుటకు తాము పాటుపడెదమనియు, మదరాసు గవర్నమెంటు కూడ ఎక్కువ సభ్యులు చేరవలయుననియు పలికిరి.

స్థానికవార్తలు

సౌన్నతిరియంటు
సూర్యోదయకాలము

తేది	సూర్యుడు ఉ॥ అస్త॥ కాలము కాలము గం. ని.	చంద్రుడు ఉ॥ అస్త॥ కాలము కాలము గం. ని.
ఏప్రియలు—1938		
2 శని	6-5 18-20	7-50 19-53
3 ఆది	6-5 18-21	6-12 20-53
4 సోమ	6-4 18-21	8-45 21-53

దీపాలు వెలిగించువేళ

	ఉదయము ఆర్పువేళ గం. ని.	సాయంకాలము వెలిగించువేళ గం. ని.
2 తేది శనివారము	6-5	6-51
3 తేది ఆదివారము	6-4	6-51

మదరాసు హార్సులేసు రేడియోసంగీతము

2-4-38 తేది శనివారము సుబ్బరత్నభాగవతారుగారు - దక్షిణఇండియా సంగీతము-గ్రామ.

3 తేది ఆదివారము చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లెగారు-దక్షిణఇండియా సంగీతము-గ్రామ.

నిర్వికల్పసమాధి :— శ్రీమత్ పద్మపురం అఖండి సచ్చిదానంద రామమోగ్గింద్ర స్వామిగారు ఆదివినములు నిర్వికల్ప సమాధియందుండి నిన్నటి రాత్రి సమాధినుండి లేచిరి. నిన్న సాయంకాలము 5— 5-30 గంటల మధ్య సుమారు 500 మంది భక్తప్రముఖులు వీరిని దర్శించిరి. మేము జారినయిన దోమతెర స్వామిజీపై పడెను. అంతట సమాధికి భంగము కలిగెను.

మక్సా వైద్యుల దినోత్సవము:— మక్సా వైద్యుల దినోత్సవము జరుపుటకు గాను రేపు 3 వ తేది ఆదివారము సాయంకాలము 6 గంటలకు హైకోర్టు సమ్ముద్రతీరమున మదరాసు సోషలిస్టు పార్టీ, మదరాసు రాష్ట్రీయ రైల్వేసు యూనియన్ కాంగ్రెసువారి యాజమాన్యమున బహిరంగసభ జరుగును.

అలైప్పె కార్మికుల పల్ల సానుభూతి:— మదరాసు ట్రాంవే, ఎలెక్ట్రిక్ పవ్వయి పనివాండ్లు ఈసెల 1 వ తేది శేషవపిళ్లె పార్కులో సమావేశమై అలైప్పె ఫాక్టరీ పనివాండ్లపట్ల సానుభూతిని వెల్లడించిరి.

చిత్రపటమును బహిరంగపఅచుట:— రేపు 3 తేది ఆదివారము సాయంకాలము 3 గంటలకు హిందూ థియోలాజికల్ హైస్కూలులో కె. వేదాంత దేశికాచార్యగారి ఆశ్చర్యకరమైన పాఠాల వార్షికోత్సవము జరుగును. గౌ. నారాయణదాను గిరిధరదాసుగారు కే. శే. యస్. సి. నాగిసెట్టియారుగారి చిత్రపటమును బహిరంగపఅచెవరు.

గౌ. డాక్టరు రాజన్‌గారి పర్యటన కార్యక్రమము

మదరాసు ప్రభుత్వపు పబ్లిక్ హెల్తు శాఖ మంత్రి గౌ. డాక్టరు టి. యస్. యస్. రాజన్‌గారు ఈసెల 6 వ తేదిరాత్రి 8-10 గంటలకుల కత్తా మైలులో మదరాసునుండి బయలుదేరి 7 వ తేది కేసువజామున 4-10గంటలకు బెజవాడ చేరెదరు. 5 గంటలకు మోటారుకారులో బెజవాడనుండి బయలుదేరి 6-30 గంటలకు బందరు చేరెదరు. 8 తేది ఉదయము 7 గంటలకు మోటారు కారులో బందరునుండి బయలుదేరి 9 గంటలకు గుంటూరు చేరెదరు. రాత్రి 9-30 గంటలకు గుంటూరునుండి బయలుదేరి మోటారుకారులో 10-30 గంటలకు బెజవాడచేరెదరు. 11-8 గంటలకు బెజవాడనుండి కలకత్తా మైలులో బయలుదేరి 9 వ తేది ఉదయము 8-10 గంటలకు మదరాసు చేరెదరు.

ఆర్. మదనగోపాల నాయుడుగారు మాట్లాడుచు, ఆంధ్రజిల్లాల నుండికూడ సభ్యులు ఎక్కువగా చేరవలసిన ఆవశ్యకతను గురించి నొక్కిచెప్పిరి.

భరత నాట్యము

తరువాత నాళం శ్రీ అమృతము ఎనిమిదేండ్లబాలిక నుమారు ఆరగంటసేపు భరత నాట్యమును అభినయించి సభ్యులను ఆనందపరవసులను చేసినది.

అసంపూర్ణరామాయణము

తరువాత ఆంధ్రసభ నాటక పంథుమూగ్గు, శ్రీ ముల్లాది అవధానిగారు రచించిన అసంపూర్ణరామాయణము అను నాటకమును ప్రదర్శించిరి. ఈనాటకము కంట్రాక్టు నాటకముల పద్ధతిపై తీవ్రవిమర్శాహాస్య రసపూరితమైనది. ఈనాటకము చూచుచున్నంతసేపును సభ్యులు పగలబడినవ్విరి. నాటకపాత్రధారులందరును అభినందన పాత్రులు.

బి. చెంగారెడ్డిగారు

తరువాత సుప్రసిద్ధ షేక్స్పియరు నాటకములోని భాగములను అభినయించిరి. సభ్యులను ఆనందపరచిరి.

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు అభినందన మలు తెలుపుతూ సభ ముగిసినది.

కావలెను

విజయనగరం మహారాజావారి గానపాఠశాలలో పనిచేయుటకు గాను సెప్టెంబరు 1 కి ముందు 17-8-0 లు జీతముపైని "డోలు బ్రహ్మశిక్షకు" కావలెను.

వలయువారు దరఖాస్తులను విజయనగరం యెస్టేటు కలక్టరువారి వద్ద తే 20-4-38 దీ లోపుగా వారివారి యోగ్యతలు తెలియుచేస్తూ పంపుకొనవలెను.

విజయనగరం } డబ్లు. ఆర్. యస్. పట్టాభిషేక్,
28-3-38. } యెస్టేటు కలక్టరు.

లివర్ జబ్బులు


ప్రకృతిచికిత్స



చరిగా పనిచేయుని లివర్, మూత్రకోశము, పేగులు, బడలిక, ఆయాసమును కలిగిస్తాయి. చర్మము తర్వగిపోయి చికాకు దనము కలుగుతుంది.

వాటికి చరిగైన చికిత్స కొన్ని శతాబ్దములతో కూడుకొని యున్న నీటిని క్రమము తప్పకుండ త్రాగుటయే. ఫినక్ సాల్టు త్రాగినయెడల ఆట్టి లవణములతో కలిసియున్న నీరు మీ యింటిలోనే కలిగిన వారయ్యెదరు. ఫినక్ సాల్టులో ముఖ్యమైన సోడియం, పొటాసియం, లిథియం మొదలయిన లవణములు కలవు. వీటికి మరి యొక్క ఔషధగుణము కలదు. అంతర్వల్ల పైన తెలిపిన జబ్బులు వెంటనే యీ ద్రవ్యాలు మాయమగును.

ప్రతిరోజు ఉదయము పరిశుభ్రమైన యీ ఫినక్ సాల్టు త్రాగుచున్న యెడల ఆది మీ శరీరములోని అన్ని భాగములందు ప్రవహించి మలినము యావత్తు పైటికి పోగొట్టును. లివర్ను బలపరచును. మూత్రకోశములు చక్కగా పని చేయునట్లు చేయును. ప్రతిరోజు ఉదయము ఒక్కగ్లాసు ఫినక్ సాల్టు తప్పక త్రాగుచుండుము అని తీసికొనుటకు ఆర్డరుపత్రము నంపును. ఆకుపచ్చ యెరుపు కార్టనులు కలిగిన ఆకుపచ్చ యెరుపు లేబిల్ను సీసాలలో మాత్రమే అమ్మ బడును. ప్రతి మందుల దుకాణములోను స్టోరులోను బజారులోను దొరకును. మీరు దొరకని యెడల దిగువ అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనుము. జే. యల్. మోరిక్ పట్ అండ్ సోన్స్ (ఇండియా), లిమిటెను పోస్టు బాక్సు 258 బొంబాయి. FK 610.



సతీమణులకు సంతతి సౌభాగ్యాలు

పతీసతులకు సంతతి సౌఖ్యాలు, యింటికంతటికీ వెలుగు వెన్నెలలు. అందువల్లనే స్త్రీల ఆరోగ్యము అంతిమశ్వాసము.

స్త్రీలకు ఋతుసంబంధమైన దోషములవల్ల శరీరం కృశిస్తుంది. సంతాన వాంఛ సఫలతపొందదు.

కాని లోభ నేర్పిస్తే స్త్రీలకు ప్రసవ్నం సౌఖ్యజీవనము లభిస్తుంది.

సతీమణుల సంతతిసౌభాగ్యాలకు.

"లోభ"

కేసరికుటీరం : : మద్రాసు



పి. వెంకటస్వామిగారు

జమ్మలమడుగు డిప్యూటీ కలక్టరు ఆఫీసులో సుమారు ముప్పైసంవత్సరాలు గుమాస్తాగానున్న వీరు ఒక బిళ్ళపుగింజపై 120 అక్షరములుగ ఆంగ్ల జాతీయ గీతమును వ్రాసినందున, కడప ప్రదర్శనములో యోగ్యతాపత్రము ఇవ్వబడినది.

వాతావరణస్థితి

1938 సంవత్సరం ఏప్రిల్ నెల 2-వ తేదీ శనివారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదీనుండి వర్షము	సాధారణము కన్న ఎక్కువ, తక్కువ
గోపాలపూరం	89	76	0	0	— 0
విశాఖపట్టణం	87	74	0	0	— 0
కాకినాడ	95	75	0	0	— 0
మచిలీపట్టణం	94	74	0	0	— 0
కర్నూలు	99	75	0	0	— 0
బళ్లారి	97	74	0	0	— 0
[illegible]	103	79	0	0	— 0
బెల్గాం	93	68	0	0	+ 0
కడలూరు	88	8	0	0	,, 0
వెల్లూరు	94	4	0	0	+ 0
సేలము	99	75	0	0	—0.1
కోయంబత్తూరు	96	75	0	0	+ 0
నాగపట్టణము	88	82	0	0.1	+ 0.1
తిరుచునాపల్లి	91	77	0	—	— 0
మధురై	86	78	0	0.1	+ 0.1
పాంబన్	90	80	0	0	+ 0
పాలంకోట	0	0	0.1	0.4	+ 0.3
తిరువేంద్రము	87	78	0.1	0.1	+ 0.1
కొచ్చిన్	90	77	—	0.4	— 0.3
మంగళూరు	91	81	0	0	— 0
మైసూరు	76	64	0	0.1	+ 0
మద్రాసు	88	80	0	0	,, 0
కొడైకెనాల్	91	69	0	0	— 0
కూనూరు	72	55	0	0	— 0
కొడైకెనాల్	71	51	0.8	10.3	—0.1
బాపట్ల	98	77	—	0	— 0
కొలంబో	86	73	0.7	0.2	+1.8
మంగళూరు	92	78	0	0	— 0
కలకత్తా	95	75	0	0	— 0
కాన్పూరు	101	68	0	0	+ 0
ఢిల్లీ	96	68	0	0	+ 0
కరాచీ	84	65	0	0	+ 0
లాహోరు	94	69	0.	10	+ 0
లాహ్మే	100	67	0	0	— 0
మైసూరు	93	78	0	-0	— 0
కాగపూరు	96	70	0	1.0	— 0.9
పెషావర్	90	57	0	0.2	— 0
రంగూను	95	75	0	0	+ 0
సిమ్లా	67	55	0	0.1	+ 0
అనంతపూర్	0	0	0	0	— 0
ఊటీ	69	54	0	0.4	+ 0

బహిరంగసభ :—ఓటేసిన సమ్మోహాన పేట కాంగ్రెసు సభవారి యాజమాన్యమున లేపు 8 లేదీ ఆదివారము సాయంకాలము 6 గంటలకు హనుమంతరాయ లైబ్రరీలో యస్. రాజగోపాల్ గారి అధ్యక్షతను బహిరంగసభ జరుగును. "కాంగ్రెసు: మన విధ్యుక్తధర్మము" అను విషయమునుగూర్చి మనలో పరిశ్రమశాలి మొదలియారు, టి. వెంకల్వరాయుడు, టి. జి. నటరాజన్ గార్లు ఉపన్యసించెదరు.

ఆర్యసమాజము:—లేపు 8 లేదీ ఆదివారము మద్రాసు ఆర్యసమాజమున రాత్రి యాజమాన్యమున రాత్రి 7 గంటలకు ప్రసంగము. సాయంకాలము 6 గంటలకు బహిరంగసభ జరుగును. జెంకటేశ్వర్లుగారు ఉపన్యసించెదరు.

టైటేటు కొన్నిలు

కార్మిక తగాదాల చట్టము సవరణ

ఫన్సీలియేషన్ ఆఫీసరు నియామకమునపై చర్చ

కార్మికనాయకులకు శ్రీయుత వేమవరపు రామదాసపంతులుగారి సలహా

ఢిల్లీ, ఏప్రిలు 1:—

వారమదినముల తర్వాత టైటేటు కొన్నిలు నేడు మరల సమావేశమైనది. పర్ మహమ్మదు యాహబ్ గారు వాణిజ్య సభ్యత్వక్యును విడిచి పెట్టి నియమిత పభ్యుని స్థానమును అలంకరించిరి. పర్ ప్రభాశంకరు పట్టాణిగారికి బదులు (పరమపదము పొందిరి) ఎన్నుకొనబడిన శాంతిదాస, ఎ. జి. క్లబ్ గార్లు నేడు రాజభక్తి ప్రయాణము నుచ్చరించిరి. సభాధ్యక్షుడు పర్ థామసస్వామివర్తు ఎ. జి. క్లబ్ గార్లను అభినందించిరి

కార్యవర్తి మూడు అధికారచిత్తచట్టములను సభవారి ఆమోదమునకు ప్రవేశపెట్టిరి. శారదా చట్టమును సవరించుటకు ఉద్దేశించిన బి. దాను గారి చిత్తచట్టమునుగూడ సభవారికి అందజేసిరి.

భారత శాసనసభవారిచే ఆమోదింప బడిన రీతిగా కార్మిక తగాదాల చట్టము సవరణ చిత్తచట్టమును విమర్శించుటకు కమ్మిటీ వారు సభవారి ఆమోదమును అపేక్షించిరి. పరిశ్రమలకు ఎట్టి ఆటంకములు లేకుండా చేయవలసిన ఆవశ్యకతను వీరు ప్రస్తుతించిరి. గత 12 మాసములలోను భారతదేశమున సమ్మెల సంఖ్య ఎక్కువైనది, తగాదాల ప్రారంభస్థితిలో పరిష్కరించుటకు నియమించుటకు వీలు లేదు, యజమానులకు, పనివాండ్రకు భేదాభిప్రాయములు ఎదురైనపుడు తర్వాతనే ఈ ప్రయత్నము జరుగుచున్నది. ఆట్టి చిక్కులేకుండా కన్సీలియేషన్ ఆఫీసరును నియమించు ఉద్దేశము తోనే ఈ చిత్తచట్టమును తయారు చేసిరి. ఈ ఆఫీసరు ఉభయులకు స్నేహితుడుగా ఉండును. పెట్టుబడిదారులలో మార్పుకలుగవలెను.

చిత్తచట్టములోని పెద్ద అంశములను పి. యన్. సప్రూగారు ఖండించిరి. పెట్టుబడిదారులలో మార్పుకలుగవలెనియు, వీరికి కార్మికుల పట్ల దయాదాక్షిణ్యము ఉండవలెనియు వీరు కోరిరి. కార్మికులకు పరపతైనవారిచ్చుటలను గూడ లేకుండచేసినప్పుడే పమ్మెలు ప్రారంభమవును. ప్రభుత్వము వారు సంధి ప్రయత్నమును కోరవలెను యజమానులకు గూడ రక్షణ యొసంగవలెను.

ప్రభుత్వమువారు నియమింపనున్న కన్సీలియేషన్ ఆఫీసర్లు వైఖరిపై ఈ చిత్తచట్టము యొక్క జయాపజయములు ఆధారపడి యుండునని హుస్సేను ఈ మాటలాడినిచి.

కాలిక్ గారు చిత్తచట్టమును సమర్థించిరి. వీరికి కార్మికుల పట్ల గాని, యజమానుల పట్ల గాని అభిమానము లేదు. నాగపూరులో పాల్గొనిన సమ్మెలలో కొన్ని కార్మికులకు లాభకరముగా లేవు. ప్రభుత్వము వారు యజమానులనుకంటె కార్మికులనే ఎక్కువగా ఆదరించుచున్నట్లు కన్పించుచున్నది చిత్తచట్టమువలన దేశము పారిశ్రామికాంతి ఏర్పడునని వీరు భావించిరి.

పర్ జోగిందర్ సింగ్, శ్రీ రామదాసు పంతులు గార్లు చిత్తచట్టమును బలపరిచిరి. కార్మికుల వివాదాలకాగ్రహము ఎక్కువ శ్రద్ధకనుచూపుచున్నది అని శ్రీయుత పంతులుగారు చెప్పిరి. (పర్. ఎ. పి. పాత్రోగారు:—మాటలలో మాత్రమే). పరిశ్రమవాది అనుచేపీయ యజమానుల యొక్కయు కార్మికులయొక్కయు సహకారమును ఆపేక్షించిరి. భార్యాతగల రాష్ట్రీయప్రభుత్వములు కార్మికసమస్యలను పరిష్కారము చేయునని వీరు భావించిరి. బ్రిటిష్ లేబరుపార్టీ మాదిరి పార్టీ నొకదానిని కార్మిక నాయకులు ఏర్పాటు చేయవచ్చునని పండితులుగారు సూచించిరి.

భారతి జేసీయులకందరికి కాంగ్రెసు ప్రతినిధి అని చేమ తెలియకొంటిని. ఏది ఎటులున్నను కాంగ్రెసు తరపున ఆట్టివాదము వెలువడు చున్నదని పర్. ఎ. పి. పాత్రోగారు అభిప్రాయమును వెల్లడించిరి.

(ఆధ్యక్షుడు:—ఆట్టివాదము పరియైన దని మీరెరుగులకు పాటింపబడలేదు?) (నవ్వు)

కాంగ్రెసునుండి రైల్వే కార్మికవర్గాన్ని ఇంకొకటి ఏర్పాటు చేయవలెనని కాంగ్రెసు పక్ష నాయకుడే చెప్పవలసిన దుర్భాగ్యము.

కుంజ్రూ, ఆర్. హెచ్. పాకర్డ్ గార్లు చిత్తచట్టమును ఖండించిరి.

చిత్తచట్టమును విమర్శించుటకు సభవారు ఆమోదించిరి.

సవరణ

ఎవరయినను ఒక నిమిషమును కన్సీలియేషన్ ఆఫీసరుచెప్పి, చానిని రహస్యముగానుంచవలెనని కోరిన పక్షమున అవిమర్యమును ఆఫీసరు రహస్యముగా నుంచవలెనని కోరు సవరణము పార్కరుగారు ఉపసంహరించిరి. ఆఫీసరును నియమించిన అధికారులకుగాని, పరిధాన పరిశ్రమన తగాదాకు చెందిన పక్షభయంలకుగాని తీరహస్యమును బెల్లడిచేయవచ్చును. ఆఫీసరుపై రహస్యమును ఇంకొకరితో చెప్పినహో 100 జరిమానా విధింపవలెను.

ఆఫీసరును నియమించిన అధికారుల ఆనుమతిలేనిదే ఆఫీసరు పైక్రిమినల్ కోర్టులో దైవమ, సివిల్ కోర్టులో సైనమ చర్య వ్యవహారము, ఈ సవరణను సభవారు ఆమోదించిరి.



సర్ టి. ఎస్. వైద్యనాథయ్యరుగారు
బీహారు గవర్నరుగ నియమింపబడిరి

సైమానిక సైనికుల జీతమును జప్తుచేయరాదు

కామన్సుసభలో చర్చ

లండను, ఏప్రిలు 1:—

సైమానిక సైనికచట్టము సవరించి కామన్స సభలో చర్చజరిగెను. సదరు ఆర్తులోని 4-వ క్లాజులోని మరతువాక్యము యీ క్రిందితీరిగా నున్నది: —

ఇండియాలోగాని, బర్మాలోగాని ఏ సాహసకార్యమైనను ఒక బ్రిటిష్ సైమానిక సైనికుడు వీడైన మొత్తమును బాకీయున్నయెడల ఆమొత్తమునకై సాహసకార్యం కోర్టుక్లర్కు పొందవలయుటకు ఆ సైనికనిజీతమును జప్తుచేయవీలులేదు. 1933 సంవత్సరమునకు పూర్వము చేయబడిన బాకీల గూర్చిన డిక్రీలను ఆములుజరుపుటకు వీలులేదు.

విలియం ఆలెన్ గారొక సవరణము ప్రతిపాదించిరి. 1938 సంవత్సరాంత్యమువరకును సాహసకార్య కలాపాలమీయర్థాదు, పెంబడే ఈ ఆర్తుల అమలులోనికి వచ్చునట్లు చేయవలెనని, ఈ క్లాజు సాహసకార్యకర్తలకు అనుకూలంగా ఉంది. అని ఆలెన్ గారు చెప్పిరి.

హోర్ బెలిషాగారిట్లు బదులు చెప్పిరి:—

మనము సాహసకార్యకర్తలకు ముందుగా కొంత వ్యవధి యివ్వవలెను. 1938 సంవత్సరాంత్యమునకు సాహసకార్యకలాపాలమీయర్థాదు, పెంబడే ఈ ఆర్తుల అమలులోనికి వచ్చునట్లు చేయవలెనని, ఈ క్లాజు సాహసకార్యకర్తలకు అనుకూలంగా ఉంది. అని ఆలెన్ గారు చెప్పిరి.

హోర్ బెలిషాగారిట్లు బదులు చెప్పిరి:—

మనము సాహసకార్యకర్తలకు ముందుగా కొంత వ్యవధి యివ్వవలెను. 1938 సంవత్సరాంత్యమునకు సాహసకార్యకలాపాలమీయర్థాదు, పెంబడే ఈ ఆర్తుల అమలులోనికి వచ్చునట్లు చేయవలెనని, ఈ క్లాజు సాహసకార్యకర్తలకు అనుకూలంగా ఉంది. అని ఆలెన్ గారు చెప్పిరి.

ఉద్యోగుల నియామకములు మార్పులు

మద్రాసు, ఏప్రిల్ 2:—

కర్నూలు జిల్లా కలెక్టరు మేజర్ట్రీటుగ పని చేయుచున్నది. బ. వి. యస్. విశ్వనాథరావు గారు శలవుపై వెళ్లుచున్నందున వారి స్థానే యస్. యస్. ఆరణాచలంగారు నియమింప బడిరి.

వెల్లూరుజిల్లా అసిస్టెంటు కలెక్టరు మేజర్ట్రీటు ఆస్ శ్రీ. యస్.ఏ అయ్యంగారువారి ట్రైనింగు పూర్తియైన వెంటనే వెల్లూరుజిల్లా గూడూరు డివిజనకు టి. శివశంకర్ గారి స్థానే సబ్ కలెక్టరుగ, జాయింటు మేజర్ట్రీటు గ పనిచేయుటకు ఆదేశింపబడిరి.

చిత్తూరుజిల్లా చంద్రగిరి సబ్ డివిజనులో సబ్ కలెక్టరుగున్న వి. వి. సుబ్రహ్మణ్యంగారు ఏ. డి. ఓ. గా బిదారిస్థానే తాత్కాలికముగ చిత్తూరుజిల్లా కలెక్టరుగ నియమింపబడిరి.

ట్రైనిడెప్టీ కళాశాల లెక్చరరు టి. సూర్యనారాయణగారు రాజమండ్రి అర్బన్ కళాశాల ప్రిన్సిపాలుగ నియమింపబడిరి.

మద్రాసు నగరపుపంగు ఆరోగ్య పరిశోధక శాఖయందు పనిచేయుచున్న యస్. ఆర్. కృష్ణ అయ్యంగారు పశ్చిమ గోదావరిజిల్లా రాజమండ్రిసబ్ డివిజనుపోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగ నియమింపబడిరి.

భాషాప్రయుక్తరాష్ట్ర విభజన తీర్మానము

(8-వ పేజీ తరువాయి)

గాన, ధనమును పంచు పుణ్యస్త్రీ యిచ్చుటగాదనియు, అట్లు పంచులకు పూనుకొనినచో తగాదాలు ఎక్కువగా వచ్చుననియు, పర్ కె. ఎ. రెడ్డిగారు ప్రతిపాదించిన సవరణలను, పట్టాభి వంటివారల వాదనలకు తావిచ్చినదనియు, ఫెడరేషను వచ్చినను రాకపోయినను, యీ తీర్మానములోని ఉద్దేశమును నెరవేర్చులకు ప్రభుత్వము వాయ పనిచేసెదరనియు పలికిరి.

పర్ కె. వి. రెడ్డిగారి సవరణ ఓటునకు పెట్టగా వీగిపోయెను.

రాష్ట్రవిభజన తీర్మానము ఆమోదింపబడెను.

కొన్నిలు వాయిదా వేయబడినది.

పవరించిన రీతిగా చిత్తచట్టమును సభవారు ఆమోదించిరి.

హిందూ స్త్రీల ఆస్తిహక్కుల చట్టము 1937

బొంబాయి అసెంబ్లీ

ముస్లిము సభ్యులు లేచిపోవుట

బొంబాయి, ఏప్రిలు 2:—

ముస్లిము లీగు పక్షమునకు చెందిన 20 మంది నేడు బొంబాయి అసెంబ్లీనుండి లేచిపోయిరి. ప్రాంతీయపంచాయతీల పవరణచట్టములో మహమ్మదీయులు పవర్టీనియోజకవర్గమునందు చేయుటకు అవకాశమిచ్చు క్లాజును తొలగించవలెనని ముస్లిము సభ్యుడు ప్రతిపాదించిన సవరణ సభలో ఓటిపోగానే వారు లేచిపోయిరి.

బరిస్సా

కటకం, ఏప్రిలు 1:—

ఒరిస్సా అసెంబ్లీ ఏప్రిలు 7 వ తేదీవరకు కౌలుదారుల చట్టసవరణబిల్లు చర్చింపబడుటకై కొనసాగును. నేడు శిస్తుబాకీలపై వడ్డీ 12½ నుండి 6 వరకు తగ్గించు 10 వ క్లాజు ఆమోదింపబడెను. (ఆ. ప్రె.)

సింధు

కరాచి, మార్చి 31:—

సింధు అసెంబ్లీయందు నేడు అధ్యక్షుడు పొగాకుచట్టమునకు గవర్నరు అనుమతించినట్లు ప్రకటించెను. (ఆ. ప్రె)

బిజోయమలాం ముఖ్యప్రకటన

దిగువ తెలిపిన వ్యాధులలో దేనికైనను 7 రోజులు పాటు "బిజోయమలాం" వాడినయేమాత్రము గుణము కనపడకపోయి ఆసంతృప్తి చెందిన తొలుగోలందరికిని వారు యిచ్చిన ఖరీదును తప్పక మాదరా యివ్వబడునని "బిజోయమలాం" స్టాపుచేయు మందుల దుకాణాదారులందరికి సర్కులర్లు పంపియున్నామని ప్రజలకు సంతోషపూర్వముగ తెలియజేయు చున్నాము. యొక్కు మాత్రము మెండి వ్యాధియగుబచే దానికి యింకను యెక్కువకాలము చికిత్స చేయుటవసి యుండును.

తురుపులు, వివ్రణములు, కోతలు, బొబ్బలు, యెగ్జిమా, గాయములు, మూలవ్యాధి, ఫిస్టులు, రోసగడ్డ, పెంటిపులు, చెమటపొక్కులు బిడ్డల చర్మవ్యాధులు యింకను యితర సంబంధమైన సమస్త చర్మ వ్యాధులనుండి కలుగు నొప్పుల్ను వర్జించు.

Props: U. K. DAS & CO.,
Narayanganj Bengal.

గనేరియా మొదలైన మూత్రసంబంధమైన వ్యాధులపాలిటి భయంకర శత్రువు



టానిజ్ గనోరియా రెమిడీ

వేడితీసికొని లేపు జబ్బు పోగొట్టుకొనుము.

24 గంటలలో గ్యారంటీగా గుణము చూపును.

బాహాటముగా ప్రకటింపబడుచున్న ప్రకటనలలోని మందును వాడియు, యింజక్షనులు చేయించుకొనియు నిరుసు పొందియున్నారా? అట్టివారిచ్చో మా టానిస్ గనోరియా రెమిడీ ఒకసారి వాడిచూడుము. కొద్దిరోజులలో ఆది శాశ్వతముగా నివారణ మొందును.

ఖరీదు 75 కిళ్లల సీసా రు 2-6-0 లు. పోస్టేజి ప్రత్యేకము.

Sole Agents:—M. A. NASIRI & CO.,
138/108, Nagdevi Street, Bombay. 3.

ఒంటిమిట్టలో

8-4-38 మొదలు 17-4-38 వరకు

కోదండరామస్వామి ఉత్సవము

ముఖ్యమైనరోజులు 12-4-38 మొదలు 15-4-38 వరకు

ఒంటిమిట్టకు చౌక రిటరన్ టిక్కెట్లు

			రానుపోను ఛార్జీలు. రూ. ఆ. పై.
తాడిపత్రి	...	...	2 2 0
వంగనూర్	...	...	1 14 0
రాయచోటి	...	...	1 12 0
కొండాపురం	...	...	1 10 0
మంగపట్నం	...	...	1 8 0
ముద్దనూరు	...	...	1 4 0
కలమల్ల	...	...	1 2 0
యెర్రగుంట్ల	...	...	1 0 0
యెర్రగుడిపాడు	...	...	0 14 0
కమలాపురం	...	...	0 12 0
గంగాయపల్లి	...	...	0 10 0
కృష్ణాపురం	...	...	0 8 0
కడప	...	...	0 5 9
నిడిమహాల్	...	...	0 3 3
నుంటపండ్లి	...	...	0 3 0
నంచిలూరు	...	...	0 4 6
రాజంపేట	...	...	0 7 6
రెడ్డివల్లి	...	...	0 11 0
ఊరంపాడు	...	...	0 13 0
అనంతరాజుపేట	...	...	0 15 0
కోమారు	...	...	1 0 0

1938 ఏప్రిల్ 7-వ తేదీ మొదలు 17-వ తేదీవరకు టిక్కెట్లు జారీచేయబడును. తిరుగు ప్రయాణము 1938 ఏప్రిల్ 18-వ తేదీ అర్ధరాత్రిలోగా ముగింపు చేయవలెను.

8 సంవత్సరములు పైబడి 12 సంవత్సరములలోపు వయస్సుగల పిల్లలకు అర్ధఛార్జీ. ప్రయాణీకులు పోయిపోవు అన్ని బండ్లలోను యీ టిక్కెట్లు వర్తించును.

యం. యస్. యం. రైల్వే.

మైసూరు రాజ్యాంగ సంస్కరణములు

విచారించుటకు కమిటీ యేర్పరుపబడుట

మైసూరు ప్రభుత్వమువారి ఉత్తరువు

బెంగుళూరు, ఏప్రిల్ 1:—

మైసూరు సంస్థానములో రాజ్యాంగ సంస్కరణములను ప్రవేశ పెట్టు విషయమై విచారించుటకు ఒక కమిటీ యేర్పరుచును ప్రభుత్వమువారు ఈ క్రింది ఉత్తరువులు వెలువరించుచున్నారు.—

1988 వ. జనవరిరూపములో చరిగిం లెజిస్లేటివ్ కౌన్సిలు సభలో రాజ్యాంగ సంస్కరణలను ప్రవేశ పెట్టుటకు సంబంధించిన కొన్ని తీర్మానములపై చర్చ జరిగినమీదట మన ప్రస్తుత పరిస్థితికి సమగ్రముగా విచారించుటకు యేర్పాటు లను చేయుట ప్రభుత్వోద్దేశ్యమని ప్రభుత్వము వారు చెప్పియుండిరి. ఇప్పుడు శ్రీమహారాజుగారు దయతో వెలువరించిన ఉత్తరువు మనవిరించి ఈ వాగ్దానమును చెల్లించుటకు ప్రభుత్వమువారు పూనుకొనియున్నారు.

మైసూరు రాజ్యాంగ విధానము ప్రత్యేక లక్షణములు గలదనుటచేతి యింతియరకు జరిగిన రాజ్యాంగాభివృద్ధి చాల కష్టప్రతిమగా సింహావలోకనము గావించుట చాలా సమంజసము.

పూర్వ చరిత్ర

ప్రభుత్వములో ప్రజలకు పలుకుబడి కలుగజేయుం ప్రయత్నములు మైసూరు సంస్థానమునందు చాలకాలము క్రిందట ప్రారంభమయ్యెను. సంస్థానమునందు స్థానిక స్వపరిపాలనా సంస్థలు 1862 సంవత్సరములో నెలకొల్పబడెను. శ్రీ శ్రీ మహారాజశ్రీ చామరాజేంద్ర వొడయార్ బహద్దూరుగారు 1881 సంవత్సరమున పట్టాభిషిక్తులైన తరువాత ప్రభుత్వము ప్రజల క్షేమమును కనియు, ప్రభుత్వముచేయు పనులు ప్రజలకు తెలియయుండవలెననియు, ప్రజల యిష్టాయిష్టాలు ప్రభుత్వయంత్రమున నడువవలెననియు తలంచి వారు ప్రజాప్రతినిధిసభ నొకదానిని (రిప్రెజెంటేటివు ఎసెంబ్లీ) స్థాపించిరి. భారతదేశమునందలి యితర ప్రదేశములలో ట్రైపదిలం లేనట్టిహక్కు మైసూరులో రాజ్యాంగాభివృద్ధికి పైనిపేర్కొనబడిన రిప్రెజెంటేటివు ఎసెంబ్లీ యేర్పరుపబడెను. తిరిగి 1907 వ.లో ప్రస్తుత మహారాజుగారు లెజిస్లేటివ్ ఎసెంబ్లీయును సభాశేర్వరిని, సంస్థానమువకు శాసనాలను, నిబంధనలను చేయుటకు రాజనీతి, అనుభవముగల స్థానిక పెద్దలకు అవకాశ మొసంగెను.

ఇట్లు యేర్పరుపబడిన రెండుసంస్థలకు కాలక్రమేణ రాజ్యాంగప్రభుత్వము చేకూర్చబడెను. ఈ సభల అధికారములు వృద్ధిచేయబడెను. చాలమంది ప్రజలు సంస్థాన పరిపాలనమందు పాల్గొనవలెనని మహారాజుగారు కోరులచేత చాలమందికి ఎన్నికాధికారము లొసంగబడెను. ఈ సభల శేర్వయుటచేత సంస్థానములో రాజ్యాంగాభివృద్ధి భారత సంప్రదాయముల కనుగుణముగా జరిగెను. పరిపాలనమునందు సంస్థానాధిపతి బాధ్యతతో లగింపబడకుండ సంస్థానప్రజలు తమ కోర్కెలను తెలియజేసి, సంస్థానసేవ చేయుటకు అవకాశ మొసంగబడెను.

మైసూరుసంస్థాన రాజ్యాంగాభివృద్ధి చరిత్రలో 1923, 1924 సంలు చాల ముఖ్యస్థానము వహించుచున్నవి. 1923 సంలో రాజ్యాంగాభివృద్ధిపై సర్ బ్రజేంద్రనాథ సీలుగారి అధ్యక్షతక్రింద శేర్వరుపబడిన కమిటీవారు తమ నివేదికను సమర్పించిరి. ఒక సంస్థానమునకు సంబంధించిన రాజ్యాంగసూత్రములను పరుకు కమిటీవారు బాగుగా పరిశీలించిరి. భారత సంస్థానములలో రాజు ప్రధానపురుషుడగుట, ఐనను తన ప్రజలకు ప్రభుత్వమునందు ఆయన పాలోపంగవలచు యన్నాడను సూత్రమును వారు మైసూరుకు వర్తింపజేసి కొన్ని ముఖ్యసలహాలు గావించిరి. వారిట్లు చెప్పిరి:—

"రాజ్యాంగవిధానమును వ్రాయుటవలన ప్రయోజనము లేదు. ఆచారములవలనను, సాంప్రదాయములవలనను అది పెరిగి గొప్పదగుచున్నది. క్రొత్తమొక్క దేశాచారములను బట్టియు, దేశ సాంప్రదాయములను బట్టియు, అభిగృద్ధి కావలెను. మైసూరులో నిదివరకే ప్రతినిధిసభ (రిప్రెజెంటేటివ్ ఎసెంబ్లీ) ఆర్థిక మహాపథయున్నవి. ఇట్టిది బ్రిటిష్ ఇండియాలో లేదు. సామాన్యాయమగా ప్రజల యభిప్రాయమును ప్రకటించు నిమిత్తమై మైసూరులో లెజిస్లేటివ్ కౌన్సిలుగూడ నొకటి సంస్థానము లన్నిటిలోను శాసనములుచేయుటకుగాని, న్యాయమును ప్రసాదించుటకుగాని, ప్రభుత్వాధికారము నెరపుటకుగాని సంస్థానాధిపతియే ముఖ్యుడు. నేమ మట్లు నిర్మించు సౌకర్యము లన్నియు ఈ ప్రధానసూత్రమునపై నాధారపడియుండవలెను. రాజు అనగా సంస్థానాధిపతి ప్రభుత్వమునకు, న్యాయశాసన నిర్మాణమునకును మూలము.

సంస్థానాధిపతి సందేశము

కమిటీచే నిర్వహించబడిన సిద్ధాంతములు ప్రభుత్వమువారిచే నంగీకరింపబడెను. రిప్రెజెంటేటివ్ ఎసెంబ్లీ లెజిస్లేటివ్ ఎసెంబ్లీల సంయుక్త సమావేశమునందు 1924 వ.లో మార్చి 12 వ తారీఖున మహారాజుగారొకసందేశ మొసంగుచు అప్పటికి మైసూరులో శేర్పడియుండిన రాజ్యాంగవిధానము ప్రజల రాజకీయాకాంక్షలతో బాటు వృద్ధియగుటకు అవకాశ ముకలదియనియు, ముందు ఆభివృద్ధికి తాము ప్రయత్నింపనున్నామనియు అంతవరకు జరిగిన అభివృద్ధిని గమనింపవలెననియు చెప్పిరి.

మరియు అిచన యిట్లు చెప్పిరి:—

బ్రిటిష్‌వారి సార్వభౌమత్వమున భారతదేశము రాష్ట్రీయులయొక్కయు, సంస్థానములు రెండుకయు ఘడియలనుగా శేర్వడుచున్నది. మైసూరు నందలి మనము భరతఖండమున ఒక విశిష్టమగా నున్నాము. భారతదేశమున కంతటికి శ్రేయము కలుగునట్లు మనము ప్రవర్తించుట యెట్లరపరమో మైసూరు సంస్థానము నందలి విద్యాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి పాటుబడి యితర రాష్ట్రీయుల కంటె మైసూరు వెనుకబడకుండ చూచవలసి యున్నది. ఇటీవల మైసూరు సంస్థానము చేసిన పురోగమనమును సంపాదించిన భవిష్యత్తును ఊహించుకము. కాలము గుణ్యముగా, ప్రజల అవసరములకు తగినట్లుగా, ప్రజల అభీష్టములకు తెగినట్లుగా మనము మన రాజ్యాంగవిధానమును పరిపాలనా యంత్రమును నడువుకొనుచున్నాము. రాజ్యాంగాభివృద్ధి ప్రజల విజ్ఞాపనంపదిమీవను, సంస్థాన క్షేమము నిశ్చయమగా వారు సర్వస్వత్యాగము వినియోగించుట మీదను ఆధారపడియుండును. ఇట్టి యభివృద్ధి గాంచుట మైసూరు ప్రభుత్వము యొక్క అభీష్టమై యున్నది. కావున యిప్పుడు నేను చేయుమన్నది 40 సంవత్సరములనుండియు జరుగుమన్న అభివృద్ధియందు ఒక సోపానమే గాని యన్యము కాదు. ఈ యభివృద్ధి మనము గూడ జరుగునని నేను ఆశించుచున్నాను.

"కావున నేడు మైసూరు చరిత్రలో నూతన శకమును ప్రారంభించుచున్నది. నాప్రజలు దేశభక్తిపూరితులై తమ దేశమునకు సేవచేయుదురని అనుభవము మీద నేను చెప్పుచున్నాను. మీయాశయములపట్ల నాకు సానుభూతి కలదని మీరు నమ్మదగుదురు. మీరు చేయు పనులన్నిటి విషయమునోను, పరస్పర విశ్వాసముతోడను సంగతి సందర్భములను తెలిసికొని అనుభవముతో చేయుచూ, సంస్థాన క్షేమమునకే మీరు పనులుచేయుచూ మీ అధికారము పలుకుబడి వృద్ధికాక మానదు. ఇట్లుచేసితిరేని మీరు సంస్థానసౌభాగ్యమును వృద్ధిచేయుటయేగాక, స్థిరముగా సంస్థాన క్షేమమును నాతోబాటు రక్షించినవారు గూడ నగుదురు."

మహారాజుగారు ఈ ప్రకటనమును 1924 సంలో గావించిరి. ఈ ప్రకటన ననుసరించి ప్రజలకు యింకను అభివృద్ధికల్పించుటలో సంస్థానములోను, వెలుపలను గూడి ఆ సంవత్సరము లగాయతు జరిగిన పరివర్తనములను గమనించుట యవసరము.

మైసూరులో పరివర్తనములు

మొదట మైసూరులో జరిగిన పరివర్తనలను విచారింతము. 1923-24 సంలో రాజ్యాంగసంస్కరణలు ప్రారంభమై తరువాత ఆర్థికశాఖకు, లైబ్రేరీలకు, పబ్లిక్ పర్యాన్లకు, స్థానికస్వపరిపాలనమునకు, వైద్యము, ప్రజారోగ్యమువకు స్థాయి సంఘము లేర్పరుపబడినవి. సంస్థానాదాయపన్నును పరీక్షించి, లెజిస్లేటివ్ కౌన్సిలువారికి లేమ యాభిప్రాయములను తెలుపుటకు పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి అధికారమొసంగబడినది. రాజ్యాంగ రాజకీయ విషయములనుగురించి పలహా నొసంగుటకు ఒక కమిటీ నేర్పరుచు నుద్యోగమును ప్రభుత్వమువారు ప్రకటించియుండిరి. వీటిలో ఏమన్యము యించినచో దానిని విచారించుటకు ఒక కమిటీ నియమించుచు ఆ కమిటీవారు చెప్పిన చొప్పున నే ప్రభుత్వమువారు చేయుచుండిరి. ట్రాఫిక్ బోర్డు, బోర్డు ఆఫ్ ఇండస్ట్రీస్‌ను ఆండు కామర్స్ ట్రేర్స్ పర్సన్ కమిటీ, సెంట్రల్ రీసర్చ్ మెటు బోర్డు, కృష్ణరాజసాగర్ కమిటీలకు విశేషాధికారములు కలవు. ప్రభుత్వ పరిపాలనా యంత్రములో నివి యున్నియు చేరియున్నవి.

స్థానిక స్వపరిపాలనాభివృద్ధి

స్థానిక స్వపరిపాలనము నందు ప్రజలకు విశేషాధికార మొసంగబడినది. 1926 సంవత్సరములో జిల్లాబోర్డులు యేర్పరుపబడెను. ఈ సంఘములకు తమ యధ్యక్షుని తామే ఎన్నుకొను అధికార మొసంగబడినది. ప్రాథమిక విద్య చెప్పించుటకు గూడ స్థానిక సంస్థలకు అధికార మొసంగబడినది. 1926 సంవత్సరము ఆఖరు దాకా గ్రామ పంచాయతీలు ఏర్పరుపబడినవి. సంస్థానమునందట్టి సంస్థలు 11,600 కలవు. ఇవి పన్నుల విధించి గ్రామాభివృద్ధికి తోడ్పడుచున్నవి.

సంస్థానము వెలుపల మార్పులు

ఈ కాలములో సంస్థానము వెలుపలగూడ విశేషమార్పులు కలిగినవి. ప్రపంచపుంటబ రాజకీయ విషయములలో అభిప్రాయములు ప్రభుత్వస్వరూపములగూర్చి మార్పులు చూడబడినవి. రాకపోకలకు గల సౌకర్యముల వలన ప్రజలదృక్పథమే మారిపోయినది. బ్రిటిష్ ఇండియాలో రాష్ట్రీయ స్వపరిపాలనవలెనుసంగబడినది. ఇండియా ప్రభుత్వానమును గూర్చిన సంస్థానాధిపతియే మాట్లాడుట, నేమ మట్లు నిర్మించు సౌకర్యము లన్నియు ఈ ప్రధానసూత్రమునపై నాధారపడియుండవలెను. రాజు అనగా సంస్థానాధిపతి ప్రభుత్వమునకు, న్యాయశాసన నిర్మాణమునకును మూలము.

సంస్థానాధిపతి సందేశము

కమిటీచే నిర్వహించబడిన సిద్ధాంతములు ప్రభుత్వమువారిచే నంగీకరింపబడెను. రిప్రెజెంటేటివ్ ఎసెంబ్లీ లెజిస్లేటివ్ ఎసెంబ్లీల సంయుక్త సమావేశమునందు 1924 వ.లో మార్చి 12 వ తారీఖున మహారాజుగారొకసందేశ మొసంగుచు అప్పటికి మైసూరులో శేర్పడియుండిన రాజ్యాంగవిధానము ప్రజల రాజకీయాకాంక్షలతో బాటు వృద్ధియగుటకు అవకాశ ముకలదియనియు, ముందు ఆభివృద్ధికి తాము ప్రయత్నింపనున్నామనియు అంతవరకు జరిగిన అభివృద్ధిని గమనింపవలెననియు చెప్పిరి.

ఇంకు విషయమై ఆప్యాయేష్యరు ప్రజాప్రతినిధులనుండి విజ్ఞాపనములు గూడ వచ్చినవి.

ఈ సంస్థానమునలో ప్రజాప్రతినిధి చంద్రము, వానికి సంబంధించిన స్థానాయి సంఘములు మున్నవి వెల్లు పరిచేసినచో, విచారించుటకు ఒక ప్రత్యేక సంఘము నేర్పరుచుటకు నిర్ణయింపబడినది. ఈసంఘములో నీ క్రిందివారుండుగు.

అధ్యక్షుడు

రాజప్రభూమ్ణదివాన్ బహద్దూర్ కె. ఆర్. శ్రీనివాసయ్యంగారు (మైసూరు కౌన్సిల్వాహక సభలో పూర్వము సభ్యుడుగా నున్నవారు)

సభ్యులు-అధికారులు

రాజకార్య ప్రవీణ ఎన్. ఎస్. సుబ్బారావు గారు, మైసూరు విశ్వవిద్యాలయోపాధ్యక్షులు (2) కె. వి. అనంతరామన్ (రెవిన్యూ కమిషనరు)

అనధికార సభ్యులు

బి. చంద్రశేఖరచెట్టి (కాంగ్రెసు) కె. చెంగల్వరాయరెడ్డి (కాంగ్రెసు-పీపుల్ కాంతి శాలము మైసూరు కాంగ్రెస్‌బోర్డు ఆధ్యక్షులుగా పనిచేసిరి.) (3) సి. హెచ్. చంద్రశేఖరయ్యా (కాంగ్రెసు) (4) డాక్టర్ డిజిజా (5) డి. వి సుండప్ప (6) రాజరిత్రవిశారద రావు సాహెబు సి. హనుమంతరావు (7) రాజసేవాసక్త ఎస్. హరియన్నయ్యా (8) కె. మహమ్మద్ ఇనాయ్ (9) ఖాన్ బహద్దూర్ మహమ్మద్ అబ్బాస్‌ఖాను, (10) సి, నరసింహయ్య (11) బి. ఏస్. పుట్టస్వామి (12) టి. రామచంద్ర (13) రావుబహద్దూర్ ఎమ్ సి. రంగయ్యంగారు (14) శ్రీ కె. డి. రుక్మిణిమ్మ (15) పి. సుబ్బరామచెట్టి (16) రెవరెండు టామిల్‌సన్ (17) వి. వెంకటప్ప (కాంగ్రెసు) కార్యదర్శి కె. గురువస్తు పహాయకార్యదర్శి ఎం. కె. వరదరాజన్.

ప్రస్తుతము ప్రజలలో విద్యావ్యాపనము ప్రజాహితిజీవనబుద్ధి రాజకీయప్రబోధము యెట్లున్నవో కమిటీవారు విచారింపవలెను. జిల్లాబోర్డులు, మునిసిపలిటీలు, పంచాయతీలు యెట్లుపనిచేసినవో విచారింపవలెను. మనుజరుగదగిన రాజ్యాంగాభివృద్ధిని వారు తలపవలెను.

ముఖ్యముగా ఈక్రిందివిషయములనుగూర్చి కమిటీవారువిచారించి పలహానొసంగదగునుగూ.

(1) ప్రజాప్రతినిధిసభ, లెజిస్లేటివ్ కౌన్సిలు చేయవలసినపనులు అధికారములు నిర్ణయింపవలెను. ఈసభలకు బోర్డులను పోల్చినము, మైసూరటీలకు ప్రాతినిధ్యమొసగుట విచారింపవలెను. (2) ఈరెండుసభలకు పరస్పరముగల సంబంధము, ఈ రెండుసభలపయి ప్రభుత్వమునకును గలసంబంధమును విచారింపవలెను. (3) సభలు యెప్పుడుజరుగవలెను, ఎప్పుడు రద్దుచేయుబడవలెను. (4) వాని అధ్యక్షులు, యితర కార్యనిర్వాహకులు (5) ప్రభుత్వులకు, అధికారులకు యివ్వవలసిన జీతభత్యములు (6) కమిటీల నేర్పరుచుకు వీరికిగలయధికారము కమిటీలకు వాపొసంగదగిన అధికారములు (7) సభ్యులహక్కులు అధికారభంగము కలిగినప్పుడు ప్రతిక్రియలు (8) మైసూరటీలకు, ప్రత్యేకక్షేమములకు (స్పెషల్ ఇంటరెస్టులు) నుండవలసిన రక్షణము (9) ఫెడరల్ శాసనసభలలో సంస్థాన ప్రతినిధులను నియమింపవలసినపద్ధతి ఇట్లు సయమించుటకు నియమింపబడినవారికిని, సంస్థానమునందలి శాసనసభల సమగిల సంబంధము.

ఈ విషయములను, దీనికిసంబంధించిన ఇతర విషయములను విచారించుటకును, ప్రభుత్వోద్యోగులను, నిపుణులను, ప్రజాప్రతినిధులు మున్నవారిని విచారించుటకును, సాక్షులను విచారించుటకును కమిటీకి అధికారముండును. మైసూరు ప్రజలందరిక్షేమము కలుగజేయుటయు అందరికి సంతృప్తికరులు గజేయులయు వారిపౌరసత్వపు హక్కులను వృద్ధిచేయుటయు తనయాశయమనియు మహారాజుగారు చెప్పిన మాట లకు అనుగుణముగా కమిటీవారు పలహానొసంగవలెను.

కమిటీవారు బెంగళూరులో సమావేశమగుదురు. అధ్యక్షుడును మరి తొమ్మిదిమంది సభ్యులు పథజరుగుటకు అవసరము. (కొరమ్)

కమిటీ కార్యదర్శి కోరిక విషయములు నన్నిటి ప్రభుత్వకార్యదర్శులు, యితర ప్రభుత్వోద్యోగులు తెలుపవలెను. కమిటీకి కావలసిన కాగితములు, కలములు వగైరా ప్రభుత్వ ముద్రణాలయాధిపతియొసంగవలెను. (ఆ. ప్రె)

కమిటీఅధ్యక్షుని అభిప్రాయము

సంస్థానస్థితిగతులు ననుసరించి బాధ్యతాయుత ప్రభుత్వమునుతో సహా నన్నివిషయములను కమిటీవారు విచారించి వీలహానొసంగుట కాశీపణయే మియ్యలేదు అని సదరు కమిటీ అధ్యక్షుడగు శ్రీ. ఆర్. శ్రీనివాసయ్యంగారు చెప్పిరి.

కమిటీవిచారణకు పత్రికాప్రతినిధులను రానిస్తారాయని యడుగగా ఆసన్నివేశము తెలియవలెనని ఆయన చెప్పెను. విచారణకు ముప్రకటికగా త్వరలో తానొకపథను సమావేశపరుతుననియు, ఆసభలో విచారణక్రమము యితర విషయములు నిర్ణయింపబడునని ఆయన చెప్పెను.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘం

ఏలూరు, మార్చి 31:—

నూతనముగా జిల్లాకాంగ్రెసు సంఘమునకు ఎన్నుకొనబడిన సభ్యుల సాధారణ సమావేశము ది 5-4-38 సాయంత్రం గం 5 లకు ఏలూరు శ్రీ గాంధీ జాతీయవిద్యాలయమున జరుపబడును. కొన సభ్యులు తెల్లరు తిప్పక రాగోరుచున్నాము.

అల్లూరి సత్యనారాయణ,
అధ్యక్షుడు

జర్మన్ పిస్టల్

చూచుటకు భయంకరమైన ఆకారము. ప్రేలుడు శబ్దము యెటువంటి మొండి దొంగనైనను భయపెట్టును. అయిసను లైసెన్సు లేదు. నిజమైన రివాల్వరు వలె శబ్దము మ్రోగును. పరుసగా 10 సార్లు మ్రోగించవచ్చును. ఒక్కొక్క- పిస్టలు పాట్సుతో రు 3/- లు మాత్రమే. పోస్టేజి వేరు.

అధికముగా పాట్సుకు 100 కి రు 1/-

GLOBE TRADING COMPANY
119, Fort Street, Fort, BOMBAY.

వాంతి భేదులు

వారి పెద్దలను లేక యితర ఆహారము తోపాటు యింకను భవ మర్దింప గోరువారికి ముద్రాసు సిటీయందును, చుట్టుపక్కల ప్రదేశము లందును, చిల్లరగా కిరసనాయిల్ ఆమ్మకొను డిపోలు పెట్టుకొనుటకు సౌకర్యములు కలుగజేయబడును. వివరములకు—కిరసనాయిల్ c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

విశాఖపట్టణము

ఆంధ్రసినెటోగ్రాఫ్ లిమిటెడ్

లో మాత్రమే

ఆధునికమైన లాబరేటరీ కలదు.

అందు ఆటోమాటిక్, హ్యాండ్ ప్లాంట్సు యస్. యు. డెబ్రి ప్రింటరు కలవు.

మరియు పేరుగాంచిన టెక్నిషియన్

కే. రాయ్‌గారు లేబరేటరీ చీఫ్‌గా నున్నారు

ఆంధ్రసినెటోగ్రాఫియొక్క లేబలేటరీయందు ప్రింటింగు, డెవలపింగు కాబడిన ప్రతి చిత్రము ప్రతి విషయములోను నిర్దుష్టమైనదిగా నుండగలదు.

మరా:—అప్రతిమానమైన పరికరములతో మాకుకొనియున్న యీ స్టూడియో అద్దెపు తీసికొనవలచినవారు వచ్చి పరీక్షించుకోవచ్చును.

కావలెను

కట్టుసున్నం, చిరిలపళ్లకు అమ్మలకు ఏజంట్లు కావలెను జీతము రు 125/-లు. సాలుపరిబోసను రు 500/-లు (బాలులు ఇన్‌క్లీషు లో వ్రాయుము.)
JINDALS Ltd, Dept. 18, Ludhiana.



కోకోకమము:— 64 చిత్రపటములతో 280 పేజీలు గల పెద్దపుస్తకము ధర రు 1/-. పోస్టుఖర్చులు ఆ. 5. ఇందులో స్త్రీపురుష శృంగారరహస్యములు గలవు.
మహారాజ బుక్ డిపో, 18బీటు, జి టి.-మద్రాసు.

సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ చెక్రటరిగారికి

నెం 1224, 2556 ర్ల పాలసీల తాలుకు క్లైయిముయొక్క శీఘ్రపరిష్కారమును గురించి.

అయ్యా,

నాభర్తగారగు భమిడిపాటి సూర్యనారాయణమూర్తిగారు కొరుమిల్లి గ్రామములో ఉపాధ్యాయులుగా పనిచేయుచు మీ కంపెనీలో నెం 1224 గుగా రూ 600/-లక్షమ్ను నెం 2556 గుగా రూ 500/-లక్షమ్ను భీమాచేసియున్నారు. వారు నెం 1224 గు పాలసీపై రూ 61-2-0 లను నెం 2556 గు పాలసీపై రూ 30-15-0 మాత్రము ప్రీమియము చెల్లించిరి 8-9-37 తేదని ఆకస్మికముగా చనిపోయిరి. పదగు పాలసీల తాలుకు క్లైయిము ఫారములు వగైరాలు పూర్తిచేసి పంపించినపిమ్మటనే యేడ్చుచున్న నాకు శ్రమయు లేక శీఘ్రకాలములో క్లైయిము పరిష్కారము చేసి రాజమండ్రి కో ఆపరేటివ్ బ్యాంకీపై రూ 922-2-0 లక్ష చెప్పకపంపించినందులకు నేను సొసైటీకి మిక్కిలి కృతజ్ఞురాలనైయున్నాను. యింత శీఘ్రకాలములో క్లైయిము పరిష్కారము చేయుట చాల ప్రశంసనీయము.

చిత్తగించవలయును.

(Sd) భమిడిపాటి శేషమ్మ వ్రాలు
21—3—38.

కొల్హాపూరు సినెటోన్ వారి పౌరాణిక చిత్రరాజము.

సెలెక్టులో ... మార్చి 31 గురువారముమొదలు

శివుడైశ్వర్యము, భక్తులనిష్కామములనుగొన్న పరివారపరిష్కరము, మంచుతోనిండిన హిమాలయ పర్వతములు, కైలాసము, ఇంద్రలోకము, ఆకాశమునుండి పవిత్రమైన గంగాభవాని భూమికి దిగుట, నారదుని కలహాత్వము, యివివరకు యూవని పెద్ద త్రిమ్మీ-సీనులు గల . . .

గంగావతరన్

హిందీలో

చూపబడును. కథ, గానము, వైభవము మొదలైనవాటి-సమ్మేళనము.

ఇది ధీమంతులచే తయారుచేయబడిన చిత్రికరాజ మనవిమయము జ్ఞాపక్షమ ముంచుకొనుడు. దాదాసాహెబ్ ఫాల్కే హైందవ సినిమాపరిశ్రమకు జనకునివంటివాడు. 2½ పంలదములు ప్రయోగముతో, లక్షలకొలది ధనవ్యయముతో తయారుకాబడినది.

అపూర్వమైన యీ అవకాశమును పోగొట్టుకొనవద్దు.

రాబోవు ప్రోగ్రాము:—

సాగర్ను కెప్టెన్ కీర్తికుమార్

మోతీలాల్ మిస్ బిబ్బా.

రోహిణీవారి తెలుగుటాకీ

గృహలక్ష్మి

4-వ వారము జయప్రదముగా ప్రదర్శింపబడుచున్నది.

ప్రతిరోజు 3 ఆటలు.

బ్రాడ్వే


1938 ఏప్రిల్ 2 శనివారము మొదలు.

ఆబాలగోపాలము చూచి ఆనందింపదగిన చిత్రరాజము. ప్రతివారిచేతను ప్రశంసింపబడినది.

నీటిపారుదలకు

యూనిట్ నిర్మాణపు పంపింగు సెట్టులు.

ప్రత్యేకపు డిజైను బాగుగా పనిచేయుటకు సులభముగా అమర్చుటకు




వివిధ రకములలో అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

B T-H — Particulars obtainable from: — M W

ASSOCIATED ELECTRICAL INDUSTRIES (India), LTD.,

Race Course Road, COIMBATORE ★ 11/12, 1st Line Beach, MADRAS. ★ 165, Sri Narasimharaja Road, BANGALORE CITY.



MOSQUITO CURTAINS

Strong, Durable and the best ones, Compare our prices before ordering elsewhere.

L. Br. Ht. Price L. Br. Ht. Price
6' x 3½' x 3½' Re. 1/8- 6½' x 4½' x 4½' Rs. 2/-
6' x 4' x 4' Re. 1/12. 7' x 5' x 5' Rs. 2/4-
7½' x 6' x 6' Rs. 2/8. Packing free and Postage extra. If purchased any three, one curtain of 6' x 4' x 4' free.

PRABHAT TRADING CO.,
No. 12, Sikderpara Lane, Calcutta.


అజీర్ణము, కడుపుపురోప్పులు
5 నిమిషములో నివ్వగించెను

అజీర్తివలన బాధపడుచున్నవారు శీఘ్రముగా నివ్వగించుట సుఖావహమైయున్నది. అందువలనే, అజీర్తి, కడుపుబ్బరము, పైత్యాధిక్యత మున్నగు జబ్బులకు బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia ఉపయోగపడునని సుప్రసిద్ధ వైద్యులు, ఆనుభవజ్ఞులు, డాక్టరులు నూచించి సలహా యొసంగెదరు.

ఇటీవల యెప్సం-కే పరీక్షలవలన, వైద్య పరిశోధనలవలన, బైసురేటెడ్ మగ్నీషియాలో 'Bisurated' Magnesia కడుపుపోప్పిని శీఘ్రముగా పోగొట్టు మంచిదనులు కలవని వారికి తెలియును

అన్నివిధములయిన కడుపుసోప్పులకు నైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia పంపూర్ణమైన చికిత్స. అజీర్ణము, కడుపులో వ్రణములు పోర్పడుటకు కారణభూతమైన ఆమ్లాధిక్యతను త్వరించుటయే కాక, అది గాయపడిన కడుపునాళములకు ప్రకృతము కలిగించి స్వస్థత చేకూర్చును.

నేము మీ మందుల దుకాణములో బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia పొడిరూపుగాని మాత్రలుగాని కొనితెచ్చి వాడుడు.



బాధ త్వరగా నివారణ కావలెనన్నచో ప్రతి ప్యాకెటు మీదనుండిని 'Bismag' గుర్తు చూచి కొనుము.

శాకాములచే తయారుచేయబడిన
సుఖవిరేచనకారి

మలబద్ధకమువలన, అందువల్ల కలిగే జబ్బులవలనను యేల బాధపడెదవు? లిక్సెన్‌ను వేసినచో నీకు త్వరలో గుణముకలుగును.

మలబద్ధకమువలన నిరుత్సాహము, అజీర్తి, ఆకలి మందగింపు, తలనొప్పి, ధాతుక్షయము, అనేక యితరకష్టములు కలుగును.

లిక్సెన్ రెండువిధములు. లిక్సెన్ యెలిక్సిర్-ద్రవరూపము - లిక్సెన్ లాజెంజ్ కేక్స్ - అను రెండురూపములలో తయారుకాబడుచున్నది. నీ యిష్టమువచ్చినదానిని తీసికొనుడు.

LIXEN

యూలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్
(ఇంగ్లాండులో ఇన్ కార్పొ రేటు కాబడినది)
ప్రైవ్ బిల్డింగ్స్ కలకత్తా.



L-2. i-87

మానసోల్లాసినీ మాత్రలు
30 మాత్రలు 0-10-0
పోస్టుఖర్చులు రు. 0-9-0.
వెలయులభ్యము! గుణమధికము!

శరీరమంతా ఉష్ణాధిక్యమునే కలిగెడి వైద్యకాకలకు ఈమాత్రలు దివ్యామృతము. అశీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము) చెక్కర్లు, సర్వాంగములయందు జలుకుయము, పిక్కలు, పార్శ్వములు, శరస్సు, భ్రేష్లు, భ్రకుటులు మొదలగు వానియందు గలిగెడి నొప్పులను పోగొట్టి దేహమును రుచి ఆరోగ్యము పఱచి యొయ్యము.

ఈ మాత్రలు మేహవాత రోగములను బాలనే చూచును. ఇందు అనేక ఓషధులు చేరినవి. అనుభవ ఓషధ మగుటచేత పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒక పారి వాడియూచిన నిజము తెలియగలదు.

చిరునామా:—
ఆయుర్వేద వైద్యనిలయం,
ఎలకుర్రు, నిడుమోలుపోస్టు, (కృష్ణాజిల్లా)

నిరుద్యోగ సమస్య

గాంధీ ప్రభంధము

బి. ఎస్. మూర్తిగారి యుపన్యాసము

మద్రాసు, మార్చి 30:—

మద్రాసు బెక్కాలజీస్కూలున పూర్వమెంబరీ సెక్రటరీ బి. ఎస్. మూర్తిగారు విద్యార్థుల నుద్దేశించి ఇట్లుపన్యసించిరి:—

మీలో కొందరు ఈపాఠశాలను వీడుటకు విడిచి జీవనోపాధికై కడుపుచేతబట్టుకొని పోవున్నారు. చావకుండబ్రతుకుటచే మీరీ విశాలప్రపంచమున పోటీతో గూడుకొన్న ఈ విశ్వమున ప్రవేశింపమను న్నారు. ఈన్నాళ్ళు మీరు జీవితమునకారకు మీరు జీవితమును ప్రవేశించుట లేదు. మీకు ఏదైన ఉపాధి దొరకుటకు మీరెంతో శ్రమపడవలసియున్నది పాఠశాల జీవితానుభవమునకును, మీరు ప్రవేశించనున్న ప్రపంచానుభవమునకు యెంచలను పోలిక లేదు. ఎంతయొ మీరు కష్టపడవలసివచ్చును అందుచేతనే విద్యార్థి దశయే సుఖకరమనిని మన పెద్దలనెడివారు. ఆ దశయందు చీకుచింతలేయుండదు.

భావి భాగ్యోదయము: నిరుద్యోగ సమస్య

నిరుద్యోగ సమస్య విస్తరించి పోవుచున్నది. దానిచెడుగులు మీరెరుగనని కాదు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించుటకెంతయొ ప్రయత్నించుచున్నారు. ఇంకెవరకు చెప్పదగిన లాభము కన్పించదు. ప్రతి పంవత్సర మా మేధావులు ధీబలసంపన్నులు కళాశాలలనుండి పాఠశాలలనుండి ఉత్తీర్ణులగుచున్నారు. ఈ విశాల ప్రపంచమున వారు చేయునది ఎద్దిపీరివలన నిరుద్యోగసమస్యాపరిష్కారము మరింత కష్టతరమగుచున్నది. నిరుద్యోగ సైన్యములో శిరుకూడ చేరుచున్నారు.

నిరుద్యోగ రోగము

నిరుద్యోగమునకు కారణము లేవైనను నిరుద్యోగరోగమును ఉపేక్షచేయుజాలము. ప్రభుత్వమువారీ విషయమై విద్యాధికులై ఉన్నవిధేయులు వారి లెక్కలను తియారుచేయుచున్నారు ఈపని తము తేలగనే ఏదో సహాయమొసగుటకు ప్రభుత్వమువారు ఆతురతతో ఎదురుచూచుచున్నారు. పాఠశాలను వీడిపోవు విద్యార్థుల అవలోకనమున గొప్ప మార్పు కనిపించుచున్నది. ఎవరినో ఏదో ఉద్యోగమును సంపాదించుటతో వారు కృతకృత్యులైరి. వారి జీవితచరితార్థము ఉద్యోగప్రాప్తియేయని తలంచరాదు. ఇట్టి చిత్తవృత్తి అంతరించవలెను. నూతనమార్గములను ధైర్యముతో క్రొత్తకు తమకేగాక ప్రజలకులాభించు కార్యములను నిర్వహించవలెను. ప్రతియువకుడు తాను నీ ప్రపంచమున చేయవలసిన గొప్పకార్యమున్నదా అనుకొనవలెను. దానిని ఏదైనను పరే సాధించుటకు ప్రయత్నించవలెను. మానవుని జీవితాశయము త్యాగము నేర్పయే ప్రతివిద్యార్థియు తవజ్ఞానమును చాతుర్యమును తోడివారికి లాభించునట్లుచేయవలెను. వీధులలో తిరిగెడి వారిని బాగుచేయుటకు ఆకసు పడితిలిపోయవలెను.

నేను తక్కువవాడ ననుభావమును అతిశయింపచేయవలెను. విద్యార్థులు దేశభక్తులుగను ఆఖండ జాతీయవాదులుగ నుండవలెను. విశ్వమానవ భ్రాతృత్వమును గల్గియుండవలెను. ఇటియే పార్థక జీవితమనిపించుకొనును. మీరందరు ఆట్టి ఘనజీవితమును గడపవలెను.

విదేశాధికారము

ఇంత చెడ్డదేశమును మనదేశము ఇంతగొప్ప జనసంఖ్యతో విదేశాధికార పరమపట విచారకరము. ఇంకొకజాతివారి ఇష్టానుసారము ఇతర ప్రజల విధానములు కార్యక్రమములు నిర్ణయించబడునంతి కాలము యే జాతీయతల ఎత్తజాలదు. ఈవిషయమై మనమే దృష్టాంతపరముగ నుండుచే దీనినిగూర్చి విస్తారముగ నేను మీకు చెప్పనక్కరలేదు.

భారతదేశ ప్రస్తుత అసహాయపరిస్థితి

భారతదేశము ప్రస్తుతము ఇట్టి అసహాయస్థితి యందుండుటకు కారణము ఇంపీరియలిస్టు యిం గ్లండు ఆశ్చర్యపడే. మనదేశము ప్రకృతిసంపదస అక్షరమని చెప్పుచున్నారు. ఇతరుల సహాయములేకుండ భారతదేశము కాంతి సమృద్ధిని బడయగలదనుచున్నారు. భారతదేశము రత్నగర్భమునుచున్నది. ఖనిజసంపద గలదనుచున్నారు. ఎట్టి లోహములు ఎవరు దొరకడనో మనలో ఎంతమందికి తెలియును? సుశిక్షితసమయములు ఏవియు మనకు తెలియవు. స్వతంత్రదేశములం దిట్టిని జరుగకపోదు. ప్రతిపిల్లకును ఆపిల్ల దేశమొయొక్క గొప్పతనమును ఏమి లభించునో ఎవరు లభించునో తన దేశమును గొప్పగాదేయుటకు ఏమి చేయవలెనో నేర్పెదరు. విదేశములలో మూఁములగ విద్యతో పోర్చబడు విషయములు ఈదేశమున రాజ్యతంత్రమువలను చున్నవి. ఇట్టి పరిస్థితులందు మనమన్నను మనము 87 కోట్లనుండి యున్నారనియను మనది పుణ్య భూమి యనియు మనము ఊ అనాలి లాగు చున్నామగుము.

గ్రామోద్ధరణము

గ్రామోద్ధరణము లేకుండా భారతదేశ ఆర్థిక రాజకీయస్వాతంత్ర్యము నుండజాలదు. మనదేశము గ్రామములతో నిండియున్నది. వ్యవసాయమే ముఖ్యజీవనాధారము. గ్రామము బాగుపడినగాని భారతదేశము విముక్తి బడయజాలదని మహాత్మాగాంధిగారినిది. విదేశపారిశ్రామిక దేశముల పోటీచేతను జనసంఖ్యా హెచ్చుటచేతను మనదేశము దారిద్ర్యమున మునిగి తేలుచున్నది. ఈ దారిద్ర్యమును బాపగోలుబడు మననాయకులు విశ్వప్రయత్నములను గావింపుచున్నారు. మన ముడిసరుకులన్నిటిని తీసికొని విదేశీయులు తాము తయారుచేసినవస్తువులను మనకిచ్చి ఏదో మనకు మహోపకారము సేయుచున్నామని గర్వోక్తులాడుచున్నారు. ఈపరిస్థితులచే ప్రసిద్ధిగాంచిన భారతదేశ చేతి పనులు మూలబడెను, లేదా వాటిని వ్యాపారులు మరిచిరి. విదేశీయుల పోటీకి మనవారి వాంఛ తాతుర్యమును గలిగియున్నను ఆగలేదున్నారు. ఈపరిస్థితులే గనుక ఇట్లుసాగుచో అని భారతజాతికి ఆత్మహత్యాపంటిది. అందుకనే మహాత్మాగాంధి అఖిలభారత గ్రామపారిశ్రామిక సంఘమును నెలకొల్పెను.

గ్రామస్థులకు వీరు సహాయము మొనర్చుచున్నారు. బుణభారముచే క్రుంగిపోయిన గ్రామస్థులను కాంగ్రెసు ప్రభుత్వము చేయూతనొసగి లేవనెత్తుచున్నది.

మీరే ఈ నేపకు గడుగవలెను

ఇట్టి మహత్కార్యమున వీరందరును తోడ్పడవలెను, వాలంటీయులుగ చేరవలెను. అందరికొకటిని దేశాభ్యుదయమునకు ప్రయత్నించవలెను. శ్రేష్ఠ వృత్తి, జాతీయతత్వమును జీవితమునను ఇమిడ్పించవలెను. విద్యుచ్ఛక్తిని మోటారుబండ్లను ఇతరసౌకర్యములను కడుబీదలకుకూడ ఏర్పాటుచేయుటను, వారి దృష్టిని బొగ్గార్యరంతముగానేయుము గృహసూపరిశ్రమలను అనుకొక పద్ధతులతో ఉద్ధరించుట పారిశ్రామికాభివృద్ధి కిదియే ఆధారము. త్వరలో మేము పుట్టుకొన్న విధానము సాధించి యంవత్సరములకు చాలమందికి ప్రభుత్వమ్ము దిలపెట్టెద పారిశ్రామిక కార్యక్రమమున ఎంతయైనా అవకాశముండును. దీని కాగ్రామసంఘమొక్కటియు, కృషించి శ్రద్ధగతులయిన రాయసంబొక్కడుస్థితి తోలగించి యభివృద్ధిచేసినగాని రాజకీయస్వాతంత్ర్యమును సార్థకము కాదని పీరందరును స్పష్టముగ ఎఱుగొత్తి చాటవలెను. భార్యతాయుతప్రభుత్వములగాలంబనమును మనపంపుమున అనుకునబడి యున్నవారి ఆర్థిక స్వాతంత్ర్యము గాపాడవలెను.

మీకందరకును భావిభాగ్యోదయము ఫలించుగాక. మీరు సూనవనేనాపరాయణులగ కావలెను. మీరందరును బళ్ళక్యారుతో తుదుగ వలెనని ప్రార్థించుచున్నాను.

శ్రీ భారతీ తీర్థము

వసంత కార్యప్రణాళిక విజ్ఞాపన

విజయనగరము మార్చి 29:—

శ్రీభారతీ తీర్థ వసంతికార్యప్రణాళిక సమసరించి విజయవనగరములో శ్రీ భారతీతీర్థ కార్యస్థానమందు ప్రవేశములు ప్రారంభమయినవి. 28 వేదీ పాయంకాలము గం॥ 20:30 బ్రహ్మశ్రీ మహారాజ శ్రీ యనమండ్ర సాంబశివరావు బి. ఎ. గారు "ప్రజ్ఞోదయచరిత్ర"ముందలి కొన్ని విశేషాంశములను గురించి చక్కగా ప్రసంగించిరి. దేశ కాలపాత్రాదిపరిస్థితులను వ్యవస్థలను అనుసరించి, దేశోపకారకముగా, వ్యక్తి ప్రయత్నోద్దీపకముగా నుండునట్లు పూర్వసాహిత్యములందలి గాథలను మనమెట్లు గుమ్మీకరించవచ్చునో ఈ ప్రసంగమున తేలపరుపబడినది. ఇట్టిప్రసంగములు నూతనాంశ, నూతనసమన్వయ, నూతనాశయ ప్రకాశకము లనునని ప్రతివారమును జరుగుచుండును మే, జూన్ నెలలలో జరుగుభారతీ మహాసోత్సవములలో భా తీర్థ ఔదయపట్టములు పొంద దలచువారందరికి తమకును విద్యాకాశములు ప్రదర్శించుట కవకాశము లిగినంత లభించుచున్నది గావున నీప్రభాళికలలో నట్టి యుద్దేశములతో ప్రసంగప్రణాళికలో పాల్గొనని తమవిద్యాకాశములను జూపి తమరికార్డును శ్రీభారతీతీర్థకార్యస్థానములలో రిజిస్టరు చేయవచ్చును. ఆసభలకు రాజాలనివారుకూడ ఈమార్గమనుసరించవచ్చును.

శ్రీ భారతీతీర్థమునకు తాళపత్రగ్రంథములు, పాతరికార్డులు, ఇతర వ్రాతప్రతులు, పూర్వశాస్త్రగ్రంథములు వంశచరిత్రలకుగాని కులచరిత్రలకుగాని సంబంధించిన దాఖలాలు కావలసియున్నవి. ఆట్టివి నేకరించి వాటివివరములను భవ్యాపముగా వ్రాసి శ్రీభారతీతీర్థ కార్యస్థానమునకు దాఖలుచేయుగలంగులకు ఆంధ్రయువకులను, ప్రచారకులను కోరుచున్నాము. ఈ ప్రణాళిక పూర్తి యగుటలోపున వచ్చేవాటికి ఆర్థ్రతనుసరించి తగినపర్తీఫికేటులు శ్రీవాసుదేవ మహారాజావారి సంతకముతో శ్రీభారతీతీర్థ మహోత్సవములో నివ్వబడును.

బుర్రా శేషగిరిరావు
శ్రీభారతీతీర్థ ప్రధానిశేఖర

రుమానియా మంత్రుల రాజీనామా

బుకారెస్టు, మార్చి 30:—

పాత్రియార్కుచిరాను క్రిష్టియా గారి కొయలివను మంత్రివర్గము రాజీనామా నొసంగెను. దేశమునందంతటను శాంతిసెలకొల్పుటలను మంత్రివర్గమువారిపని పూర్తియైనదని ప్రభుక్య ప్రకటన వెలువడెను.

రాజుగారు నియమించు క్రొత్త మంత్రివర్గము నందు పాత్రియార్కుగారి మంత్రివర్గ సభ్యులు పెక్కండ్రు ఉందురని తెలియుచున్నది.

పాత్రియార్కుగారు నూతన మంత్రివర్గమును ఏర్పరచిరి. రాజకీయ పత్రములను రద్దుచేయుటకును, రాజుగారి సలహాసంఘమును నియమించుటకును నిశ్చయించిరి. (రూటరు)

నిజాంరాజ్యాము హిందూ ప్రముఖుల అభియోగము

ఏప్రిలు 22 వరకు నిజాంరాజ్యాము వెళ్లగూడదని హైకోర్టు నిషేధాజ్ఞ

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 29:—

ఈనెల 18వతేదివాడు ఆ రెస్టు కొనింపబడి, హైకోర్టుగారి ఆజ్ఞనుపరించి అభియోగపరిపాటి రము జరుగునంతవరకు జామీనుపై విడుదలగావింపబడిన నిజాంరాజ్యాము హిందూప్రముఖులసమాణిక్యరెడ్డి, నేటు రాధాకిషన్, మునిపల్లి శ్రీనివాసు, సాంబయ్యాచారిగారు జామీనుపై విడుదలయైనపిమ్మట నిజాంరాజ్యాము లాతీర్థ, కర్తులు మొదలను ఆయుధసామగ్రిని సేకరించిరని యు, హిందూప్రజలసమావేశములు జరిపి హిందూ మహమ్మదీయ కలహములు చెలరేగునట్లు ప్రచారము చెయర్చుమ శాంతికి భంగముకలిగించుచున్నారని యు, అందుచే జామీనుపై విడుదలగావించుమ నొసగిన ఆజ్ఞను రద్దుగావించి మరల రిమాండున కొజ్జనొసగలయుననియు నిజాంరాజ్యాము పోలీసు పబ్లిసిటీ ఆఫీసరు విన్నవించుకొనుటవలన నేడు హైకోర్టు న్యాయమూర్తి శాబాబహదూరు విశ్వేశ్వరనాథ్‌గారి సమక్షమున విచారణజరిగి నిందితులు మొహరం 40 దినములు పంపూర్తియగు వరకు (ఏప్రిల్ 22వతేదివరకు) నిజాంరాజ్యాము వెళలగూడదనియు, నిందితులు మరల జామీను నొసగవలయుననియు ఆజ్ఞాపింపబడినది.

నేటి విచారణయందు నిందితులపక్షమున శ్రీబూర్గుల రామకృష్ణారావు బి.ఏ.,ఎల్.ఎల్.బి., శ్రీ నాగులపల్లి కోదండరామారావు బి. ఏ., ఎల్.ఎల్.బి., గారలు నిజాంరాజ్యాము బయటనున్నకర్తల దారాసాఖాకోసు ఆడ్వకేట్లనులను కేసిరి. ప్రభుత్వపక్షమున మహ్మదజాఖాగారు వాదించిరి.

గన్నవరం అసిస్టెంటు ఇంజనీరు

పదివేల యకరముల భూమికి నీటిని సమకూర్చుట

రైతుల కృతజ్ఞత

అంబాజీపేట, మార్చి 31:—

తూర్పు గోదావరిజిల్లా గన్నవరం కాలువ క్రిందనున్న పదివేల యకరముల భూమికి రెండవ పంటకు నీరు దొరకక రైతులు చాల కష్టపడుచుండిరి. గోదావరినదిలో నీరు తక్కువగనుండెను. గన్నవరం అసిస్టెంటు ఇంజనీరు పదిరోజుల పాటు పభుకేటిపల్లిలో వసించియు 10 వేల యకరముల భూమిని స్వయముగాచూది అన్ని భూములకును నీరు సరిగా అందునట్లు చేసినందులకు రైతులు మిక్కిలికృతజ్ఞులై అసిబ్రహ్మదేవకాశ్రీ గారు తంతినంపిరి.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము

కార్యనిర్వాహకుల ఎన్నికలు
ఏప్రిలునెల మూడవతేదీని జరుగవు

పాలకొల్లు, మార్చి 30:—

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకుల ఎన్నికలను ఏప్రిలునెల మూడవతేదీని జరుగవు. ఎవరు జరుగనది యును ముందు తెలుపబడును. ఈ విషయము ఎలెక్షను ఆఫీసరుకును పం. గో. జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులకును తెలుపబడెను. అని రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యదర్శి తంతినంపెను.

పాహిద్గంజి సత్యాగ్రహము విరమింపబడుట

అహారుపక్ష కార్యసంఘమువారి తీర్మానము

లాహోరు, మార్చి 30:—

పాహిద్గంజిసత్యాగ్రహమును విరమింపుటను గూర్చి ఆహారుపక్ష కార్యవంఘముమాకు వాలుస్థానండి ఆహ్వానించియుండిరి. మేము తీర్మాన మామోదించబడెను. ఇప్రము చెరసాలలోనున్న మొదటి డిక్టేటరు మాల్వీయ మజహారాత్రీ అజహారు ఎం. ఎల్. ఏ. గారికి దానిని చూపించిరి. ఫలితము త్వరలోనే ప్రకటింపబడును.

మేము సాయింకాలము అయిదుగురు వలంటీరులు అరెస్టుచేయబడిరి.

అయిదుగురు బ్లూషర్టులు గూడ అరెస్టు చేయబడిరి.

సత్యాగ్రహము విరమించుటకే నిశ్చయింపబడినట్లు తెలిసినది.

ఇట్లకోపు పంఘమువారుయు గ్రామ సత్యాగ్రహమును విరమించిరి. (ఆ. ప్రె.)

యం. యస్. యం. రైల్వే

యం. యస్. యం. రైల్వేయంతటను
"మీయిష్టము వచ్చినట్లు" ప్రయాణముచేయు టికెట్లు

యం. యస్. యం. & యస్. ఐ. రైల్వేలమీద
"మీయిష్టము వచ్చినట్లు" ప్రయాణముచేయు టికెట్లు


యం. యస్. యం. మరియు జి. ఐ. పి. రైల్వేలమీద కొంతభాగము
"మీయిష్టము వచ్చినట్లు" ప్రయాణముచేయు టికెట్లు

యం. యస్. యం. రైల్వేమీద నిర్ణీతమైన జోనులలో
"మీయిష్టము వచ్చినట్లు" ప్రయాణముచేయు టికెట్లు

ఈస్టర్ శలవరోజులలో యివ్వబడును.

పూర్తివివరములకు మీదగ్గరనున్న స్టేషనులో అడిగి తెలిసికొనుడు. లేదా దిగువ అడ్రసుకు వ్రాయుడు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
యం. అండ్ యస్. యం. రైల్వే, మద్రాసు.




SIEMENS
ఫ్యానులు
జీవితాంతమువరకు
నిశ్శబ్దముగాను
నిర్బంధముగాను
పనిచేయును

సీమన్స (ఇండియా) లిమిటెడ్. పో.బా.1208 మద్రాసు, ఫోన్ : 4233
స్టాక్‌పిట్టలు:—శాస్త్రి బ్రదర్స్, గుంటూరు ఆంధ్రయింజనీరింగ్ కంపెనీ, లిమిటెడ్. విశాఖపట్టణము.

SmTFK-1

కిర్లోస్కర్
కిపాయట్ రహట్



తక్కువ వ్యయముతో మిక్కిలి సుపకరించును.
గంటకు 7,200 గ్యాలనులనీరు తోడిపోయును

వివరములకు:
Kirloskar Brothers, Ltd.,.....Kirloskarvadi (Satara.)
ఏజంట్లు:—ప్యారీ & కో, లిమిటెడ్, మద్రాసు. కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచి-బెంగుళూరు. ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ, బెజవాడ. రెడ్డి అండ్ కో, తాడిపత్రి. పి. వెంగన్న చెట్టి & బ్రదర్సు, హోస్పేట

మీరు పూర్తిగ నమ్మవచ్చును

Exide లైటింగుకు
స్టార్టింగుకు

Local Agents:—
GENERAL ELECTRIC Co., (India) Ltd.
Magnet house, Mount Road, MADRAS.

మీ గుండెలో గల వైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు

మీ పదక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులోనుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణముకాదు. అది ప్రేగులలోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

బేధమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంతమాత్రమున ఆస్వస్థత పోలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము వరులలో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరింపను. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. యొక్కపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లీవర్ పిల్స్ (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుము. ఇతరమందులను వాడవద్దు.



భిషగ్రత్న - పాశ్యపు -
వెంకటాచల పండిట్ అండ్ సన్ గారి
లోకామయహార కస్తూరిమాత్రలు (రిజిస్టర్డు)



ఈ మాత్రలలో 1, 2 ను స్త్రీ, పురుషులు తాంబూలముతో కాని విడిగాగాని ప్రతిదినం భోజనమైన పిమ్మట సేవించిన నోరు నువాసనగానుండి కఠినమైన ఆహారాదులను జీర్ణకరించి అంటు వ్యాధులను చేరనీయక దేహమును ఆరోగ్యముగా నుంచును. పిల్లల పక్క ఈడ్పు, మాంద్యము, పిల్లల పెద్దల జలుబు, దగ్గు, శ్వాసకాసము, జ్వరము వున్ని పాతజ్వరము, అజీర్ణము, మలబద్ధకము, కడుపుబ్బరము మున్నగు వనికిపదురును. 250, 800 మాత్రలు పీసా అ. 4. N. B:-ప్రతి ముఖ్యపట్టణమునందును ఏజంట్లు కావలెను. యీ పత్రికా ఏజంట్లకు ప్రామాణ్యత కొపగబడును.

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు
బ్రాంచి:-80, గోవిందప్పనాయనిపిథి, మద్రాసు.
బ్రాంచినుండిగూడ పీపిలు పంపబడును.

HEWLETT'S
హ్యూ లెట్స్ మిక్స్చర్
ఆజీర్తికి, పేనుజబ్బులకు 60 యేండ్లు
కుపైగా తప్పకుండా గుణమిచ్చినది.
అన్ని మెడిసిన్ షాపులలోను, బజారులలోను దొరుకును.
4 ఔన్సులు, 10 ఔన్సులు పీసాలు దొరుకును.
MIXTURE

కుష్ఠము, తెల్లపొడలు
(రు 500/-ల బహుమతి)

ఆద్భుతమైన మా వనమూలికల ఔషధము వాడినచో కుష్ఠము తెల్లపొడలు మొదలైన చర్మ వ్యాధులు కుదురును. ఎంతకాలమునుండి యున్నను తప్పక నివారణయగును. ప్రపంచమంతట వాడబడుచు అనేకమంది డాక్టర్లచే మెప్పుబడినియున్నది. గుణమివ్వలేదని రుజువు చేసినచో 7 రోజులు మందురు 2-8-0 లకు; 15 రోజులకు రు 4/-; ఒక సెలకు రు 6/-లు.

Sri Swami & Co.,
(A. P.) Panchpota, Bengal.

క్షయారిష్ట లేహ్యము



సమస్తవిధములగు, దగ్గులు, అల్ప, అజీర్ణము, కఫము, క్షయ - మొదలగు వాటిని హరించుటలో యుత్తమమయినది. 15 తులి డబ్బి రు 1-0-0 వి. పి. ఛార్జి ప్రత్యేకము.

(5) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - సెల్లూరుజిల్లా.

ఆకాశలేఖినము

మదరాసులో క్రొత్తరకము ప్రకటనలు

పియర్సుసోపు అడ్వర్టయిజుమెంటు

మదరాసు, మార్చి 31:—

మొన్నటిరోజున ఆకాశముమీద తెల్లని పెద్ద పెద్ద ఆక్షరములు కనబడినవి. అవి ఒకటికిరువాటి నొకటిగా మేఘళకలమధ్యలె ఎనుకుచుండెను. అంతలో నొకవిమానము కనబడినది. ఆవిమానములోనుండి ఎవరో పీటిని వదలుచున్నారని చాలమంది కలచిరి. అందరును తలలుపైకెత్తి ఆశ్చర్యముతో చూడసాగిరి.

పియర్సుసోపు అనుమాట ఇంగ్లీషులో కనబడినది. అపు డిది యొక క్రొత్తరకము ఆడ్వర్టయిజుమెంటని తెలిసినది.

పాపేజి అను నతడు దీనిని కనిపెట్టెను గాన దీనికి పాపేజిప్రోసెసు అను పేరు యేర్పడినది. పియర్సు సబ్బులను తయారుచేయునట్టి లివరు బ్రదర్సు లిమిటెడు కంపెనీవారు దీనిని చేయించిరి. ఇది ఒకవిధమున గాను. ఇది గాలిలో ఆక్షరములరూపమున కనబడును. దీని కొక ప్రత్యేక విమాన మున్నది. దీనిని సెంటుబాక్సు అను నతడు యిండియాకు తీసుకొనివచ్చెను. బాహోరు, బొంబాయి, అలహాబాదు, కలకత్తా నగరములలో నిదివర కీక్రొత్తపద్ధతి అడ్వర్టయిజుమెంటు నతమయించెను. ఇపుడు మదరాసుకు వచ్చెను. మదరాసునుండి తిరుచునాపల్లికిని దక్కను హైదరాబాదులనుగూడ యీ విమానమును తీసుకొనివెళ్లును.

మొన్న సాయంకాలము 4½ గంటలకు యీ విమానము 10000 అడుగుల ఎత్తునకు తీసుకొని పోబడెను. అటనుండి అతడు గాలిలో కెమికలు ద్రవ్యములను అక్షరములరూపమున వదలసాగెను ఒక అద్దమునుండ నీఅక్షరములు పైనుండినకు కనబడును. మూడుమైళ్లదూరమువరకును యీ ప్రకటన వ్యాపించినది. ఆకాశము నిర్మలముగ నుండవలెను గాలి అనుకూలముగా నుండవలెను. లేనిచో దీనిని జరుపపీలు లేదు. నిన్నగూడ నిది జరిగినది. నేడును రేపుగూడ సాయంకాలము 5 గంటల కిదిజరుగును.

వారిపుర కాంగ్రెసు సన్యాససంఘ కార్యాలయం

బార్డోలీలో నెలకొల్పుట

బొంబాయి, మార్చి 30:—

వారిపుర కాంగ్రెసు సన్యాసంఘ కార్యాలయము విశాఖపట్టణమునుండి బార్డోలీలో స్వరాజ్జీ ఆశ్రమమునకు మార్చబడెను. నిర్మాణకార్యాలయ మింకను విశాఖపట్టణములోనే యున్నది. ఆ సన్యాససంఘ కార్యదర్శి తెలిపెను.

(ఆ. ప్రె.)

పోస్టు సెంటు జార్జి గెజెటు

(29-3-38)

మదరాసు, మార్చి 29:—

అనంతపూరు జిల్లా మేజస్ట్రేటు, తాత్కాలిక కలెక్టరు ఆసు ఖాన్ బహదూరు జె. హుస్సేన్ ఖాన్ సాహెబ్ బహదూరుగారు 5-4-38 తేదినుండి నాలుగునెలలు సెలవు తీసుకొందురు.

సెలవు పూర్తికాగానే 21-4-38 తేదినుండి టి. బి. రసెల్ ఐ. సి. యస్. గారిని స్థానిక పంథాల ఇన్స్పెక్టరుగా నియమించెదరు.

డి. యస్. స్టాతె ఐ. సి. యస్. గారిని లేబరు కమీషనరుగా నియమించెదరు.

ఖాన్ బహదూరు జె. హుస్సేన్ ఖాన్ సాహెబ్ బహదూరుగారిస్థానే కె. యం. ఆనిత్ ఐ. సి. గారిని ఆనంతపూరు జిల్లా మేజస్ట్రేటుగా నియమించెదరు.

సెలవు పూర్తికాగానే మహమ్మదుఖాన్ సాహెబ్ బహదూరుగారిని మహమ్మదుసుల్తాన్ మహమ్మదు ఉద్దీన్ హుస్సేన్ సాహెబ్ బహదూరుగారిస్థానే సెల్లూరులో డిప్యూటీ కలెక్టరుగా నియమించెదరు.

బి. వీరభద్రయ్యగారికి బదులు గుంటూరులో టి. గజపతిరావునాయుడుగారిని డిప్యూటీకలెక్టరుగా నియమించెదరు.

డి. వెంకటరామారావు పంతులుగారికి బదులు కర్నూలులో వి. యం శివరాజు మొదలియారుగారిని డిప్యూటికలెక్టరుగా నియమించెదరు.

కె. రాజరత్నంగారికి బదులు విశాఖపట్టణములో ఇ. నరసింహరావునాయుడుగారినిడిప్యూటీ కలెక్టరుగా నియమించెదరు.

యస్. రాజారావునాయుడుగారికి బదులు విశాఖపట్టణములో కె. రాజరత్నంగారిని డిప్యూటి కలెక్టరుగా నియమించెదరు.

యం. రాయప్పరెడ్డిగారికి బదులు సెల్లూరులో సి. డబ్ల్యు. లేమెన్ హియర్ గారిని డిప్యూటీ కలెక్టరుగా నియమించెదరు.

షేక్ అహమ్మదు సాహెబ్ బహదూరుగారికి బదులు కృష్ణలో బి. బీ కాస్వామినాయుడుగారిని డిప్యూటీకలెక్టరుగా నియమించెదరు.

సి. సాంబయ్యపంతులుగారిని బదులుసంటూరులో యం. వరదరాజులునాయుడుగారిని డిప్యూటీకలెక్టరుగా నియమించెదరు.

యస్. జె. జోసెఫ్ గారికి బదులు బెవాజడ సర్కిల్లో యస్. కేశవరావుగారిని యజ్ఞిక్యూటి ఇంజనీరుగా నియమించెదరు.

సుభాషచంద్రబోసుగారి ఉపన్యాసము

ఇంగ్లీషులోను హిందూస్థానీలోను గ్రామభోనురికార్డులు

కలకత్తా, మార్చి 30:—

భారత స్వరాజ్యమునుగూర్చి ఇంగ్లీషులోను హిందూస్థానీలోను సుభాషచంద్రబోసుగారొసగిన ఉపన్యాసము బొంబాయిలో నేమనలు గ్రామోభోనురికార్డ్లమాన్యుఫాక్చరింగు కంపెనీవారు రికార్డుచేసిరి. ఇటీవల బోసుగారు బొంబాయిలోనున్నపుడే యిది రికార్డు చేయబడెను. ఈరికార్డులమీద బోసుగారి పటమును కాంగ్రెసు జెండాయును యున్నవి. వీటిగా ఎంసుయిండియా ఆని పేరుపెట్టబడెను. (యు. ప్రె.)

భారతస్పిన్నర్సు అసోసియేషను వార్షికసభ

నేడు ఉదయమున మరల సభ జరుగుట

బీచ్చాయ్, మార్చి 30:—

గాంధిమహాత్ముని అధ్యక్షత క్రింద నిన్న సాయంకాలమునను నేడు ఉదయమునను భారత స్పిన్నర్సు అసోసియేషను వార్షికసభ జరిగినది. నూలు వడుకువారికిని నేత నేయువారికిని కూలిని హెచ్చించుటనుగూర్చి చర్చ జరిగినది. నూలు వడుకుటలో ప్రవీణులు లవ వారికి ఒక గంటకు ఒక ఆణా వంతున కూలి నియ్యవలెను. ఒక రోజున 8 గంటలు పని చేసినచో 8 ఆణాలు కూలి లభించవలెను ఆని 1935 ఆక్టోబరులోనే మహాత్ముడు సూచించెను. కాని యింకను యెటనును యెవరికిని రోజుకు 8 ఆణాలు కూలి యియ్యబడుట లేదు. 100 కి 75 వంతున కూలిని హెచ్చించెదమని మహారాష్ట్ర శాఖవారు తెలిపిరి. దీనివల్లి ఖద్దరు బట్టల ధర గూడ అధికమగును. దీనిని గూర్చియు యితర విషయములను గూర్చియును సభలో చాలాచింప బడెను. (అ. ప్రె)

విశాఖపట్టణముజిల్లా కాంగ్రెసు సంఘము

కార్యనిర్వాహకులను సిటికుబోర్డు సభ్యులను ఎన్నుకొనుట

విజయనగరము, మార్చి 31:—

మండల కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘ సభ్యులను ఎన్నుకొనుటకు యీ నెల 3 వ తేదీ మధ్యాహ్నము ఒంటిగంటకు మండలమునకు క్రొత్తగా ఎన్నుకొనబడిన సభ్యుల సమావేశము విజయనగరములో జరుగును. అని కార్యదర్శి తంతివార్త నంపెను.

ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవము

ఒంటిమిట్ట, మార్చి 31:—

ఒంటిమిట్ట దేవస్థానముల ధర్మకర్త యగు కె. అయ్యవారప్పశెట్టి ధర్మకర్తృత్వము యీ నెల 14 వ తేదినుంచి ముగింపు అయిన కారణమున వారిస్థానే యీ గ్రామమునకు చేరిన నడింపల్లి గ్రామస్థులను, భూస్వాయులను గను ఆదేన సుబ్బారెడ్డిగారిని యీ నెల 29 వ తేదినుంచి మ్యానేజింగు ట్రస్టీగా బోర్డువారు నియమించిరి. యీ సంవత్సరము బ్రహ్మోత్సవము పీరి మ్యానేజిమెంటు ద్వారా జరుపబడును. యీ ఏప్రిల్ నెల 8 వ తేదినుంచి 17 వ తేదివరకు బ్రహ్మోత్సవము యథావిధిగా జరుపబడును గాన ఎల్లరు రావచ్చును.

కుసుమ హరినాథ భజనసమాజము సందలూరు

నేడు సమాజమువారు యీ నూర 8-4-38 తేదీన జరుగు లక్షార్చన మహోత్సవమునిమిత్తమున భజన జరుపుదురు. స్వామి వారికి పూలంగి సేవయు జరుగును. (బ., వి.)

విమాన టపా:— 29-3-38 వ తేది నుండి 1-10-38 వ తేది వరకు కె. యల్. యం. డచ్ టపా విమానములు "సైం బేబిలు" ఈ క్రింది విధముగా ఉండును:—

ప్రాథమికేశములకు వెళ్లునవి

బాస్రా	బు	5-00	గురు, శని,	సోమ	
కరాచీ	వ	16-15	,,	,,	,,
	బు	17-15	,,	,,	,,
జోడ్పూరు	వ	19.45	,,	,,	,,
	బు	5.00	శుక్ర	ఆది	మంగళ
అలహాబాదు	వ	8-15	,,	,,	,,
	శు	8-45	,,	,,	,,
కలకత్తా	వ	12-00	,,	,,	,,
	బు	12.45	,,	,,	,,
రంగూన్	బు	5.30	శని	సోమ	బుధ
మదరా	వ	13-30	,,	,,	,,

ప్రాథమికేశములకు వెళ్లినవి

మదరా	బు	6 00	బుధ, శుక్ర, ఆది
రంగూన్	బు	6.00	గురు, శని, సోమ
కలకత్తా	వ	9-30	
	బు	10-15	
అలహాబాదు	వ	12-45	
జోద్పూరు	వ	17.00	
	బు	7-00	శుక్ర, ఆది, మంగ
కరాచీ	వ	9-30	
	బు	10-15	
బాస్రా	వ	6-15	

విద్యాశాఖలో వ్యయకర్తనము

బీహారు శాసనసభలో చర్చ

విద్యాశాఖ గ్రాంటు అంగీకరింపబడుట

పాట్నా, మార్చి 30:—

విద్యాశాఖకై 67, 49, 895 రూపాయల గ్రాంటును బీహారు ఎసెంబ్లివారు నేడు ఆమోదించిరి. కరిఖాతా చార్యుల జీతములను తగ్గింప వలెనను కోత తీర్మానముపై రోజంతయు చర్చ జరిగెను. పభవారు నిరుద్యోగము, ఉచిత నిర్బంధ విద్యా స్థాపనము, స్త్రీవిద్యా ప్రోత్సాహము, ప్రాచ్య విద్యల ప్రోత్సాహములను గూర్చి గూఢ సభవారు చర్చించిరి.

వ్యయకర్తనము గావించు వినయమంతయు పరిశీలింప బడుచుండెననియు, అందు వినయమై ఒక కమిటీ త్వరలో నియమింప బడుననియు ప్రభుత్వపక్షమున తెలుపబడెను.

విద్యా మంత్రి ప్రసంగము

విద్యామంత్రియగు డాక్టర్ మహమ్మదు గారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు, భాషా సమస్యనుగూర్చి ప్రస్తావించి, ఆవిషయమును కాంగ్రెస్ ప్రభుత్వమువారు రాజేంద్ర ప్రసాదుగారి సహాయముచే చాలవరకు పరిష్కారము చేయుగలిగినయు, అందరికిని పనికివచ్చు భాషా తయారుచేయుటకు ఒక కమిటీ యేర్పరుప బడెనని యుచెప్పెను. లుపికి సంబంధించిన సమస్య చాల క్లిష్టమైనదగుటచే ప్రస్తుతము జేవనాగరి, ఉర్దూశిలుల నుంచుటకు ప్రభుత్వము వారు ఆదుర్దా పడుచుండి రనియు, సభలు గావించు సూచనలను ప్రభుత్వమువారు జాగ్రత్తగా విచారింతు రనియు ఆయన చెప్పెను.

బీహారు కొన్సిలువారు చోటా నాగపూరు టెనెన్సీ పరగణ బిల్లును ఆమోదించిరి. ఇది బీహారు టెనెన్సీ శాసనమును బోలియున్నది. చోటా నాగపూరు రయితులకు సౌకర్యములు చేయుటకు బిల్లు సంకల్పించు చున్నది. (అ. ప్రె.)

హిందూముస్లిం కొట్లాటలు

అలహాబాదు సభలో జవహరులాలుగారి ఉపన్యాసము

అలహాబాదు, మార్చి 30:—

నేడు సాయంకాలము నగరకాంగ్రెసుసంఘ కార్యాలయమునందు నగరకాంగ్రెసు వర్కరుల సభ జరిగినది. ఆ సభలో జవహరులాలుగారు పన్యసించిరి.

"అలహాబాదువంటి పెద్ద నగరములో మత కలహముల వలన 12 గురు మృతినొందుటయు 60-70 మందికి గాయములు తగులుటయును ఒక మహాప్రమాదము జూలును. ఇట్టి మతకలహములు లక్షలుగా కూడ చేయుటకు కాంగ్రెసువారు పూనుకొనుటయేగాక ప్రజలలోగూడ నట్టిభావమును కలుగజేయవలెను. కొందరు పిరికిపందలు ప్రజలలో బీతావహమును కలిగించుటకు కొంతమంది మనుష్యులనుకొట్టిరి. నచీస్వభావముగల దుర్మోతిపరులిట్టి దౌర్జన్యముల నొనరించినపుడు పౌరులం పట్టుదలతో వారికి తగినశిక్ష చేయవలెను. ఇటీవల ఆట్టియా శేషములో 1700 మంది ఆత్మహత్యచేసుకొనిరి. దానితో పోల్చినచో అలహాబాదులో అల్లరలాకొలక్కలోనినికావు. గొప్ప గొప్పదౌర్జన్యముల నెదుర్కొనుటకుగూడ మనము సిద్ధముగానుండవలెను.

కాంగ్రెసువారు ముస్లిములకే గాని హిందువులకు పహాయము చేయలేదని హిందువులును, దీనికి వ్యతిరేకముగా ముస్లిములును నా కెరిగించిరి. ఆహారపదార్థముల నిమ్మట్లలో గూడ కాంగ్రెసువారు అన్యాయ మొనరించిరని మరి కొందరనిరి. ఇట్టి ఆక్షేపణలు కలుగకుండ పోవు.

దౌర్జన్య మొనరించినవారిపై కేసులను చేయగూడదని కొంద రనిరి. కేసులను చేయవలెననియే నేను తలచుచున్నాను కాని కాంగ్రెసువారు పోలీసువారికి ఫిర్యాదు చేయగూడదు అని జవహరలాలుగా రనిరి. లేపు సాయంకాలము బహిరంగ పభలో నుపన్యసించిన పిమ్మట జవహరలాలుగారు కలకత్తా వెళ్లెదరు. (యు. ప్రె.)

ఆంధ్ర ప్రచారిణి లిమిటెడ్

ఆంధ్ర ప్రచారిణీగ్రంథ నిలయమును పేరుతో పెక్కునవలలను ప్రకటించి గొప్ప భాషాసేవ యొనర్చిన శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు ఆంధ్ర ప్రచారిణి లిమిటెడ్ అను పేరుతో లక్ష రూప్యాల మూలధనముతో ఒక జాయింటు స్టాపు కంపెనిని స్థాపించినారు. యం. పట్టంరాజు గారు డైరక్టర్లబోర్డు అగ్రగణ్యులగను జమీందారు సైదా వెంకట నారాయణగారు ప్లీడరు జి. వి. కృష్ణారావుగారు, జి. రామచంద్రయ్య శెట్టిగారు డైరక్టర్లబోర్డువం దున్నారు.

శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు పంపాదకులుగ నున్నారు. వీరికింనిలహో నిమ్మటకై బలహో బోర్డు ఏర్పడుప బడినది. కుకంపెనివారు చక్రమువుగ ఆంధ్రగ్రంథములను ప్రచురించెదరని ప్రకటింప బడినది. ఆంధ్రభాషాభివృద్ధికై ప్రారంభింపబడిన ఈప్రయత్నము గొప్పఫలితము గాంచ గలదని నమ్మచున్నాము.

జీవామృతము

మనోహ్లాదకరమైన యీ టానిక్ పానకము యొక్క ప్రతి చెంచాయున్న ఆరోగ్యమే. అమూల్యములయిన పెక్కు మూలికల పంపుటతోను, లోహము యొక్క ప్రధానసుగుణములతోను తయారుచేయబడి మెదడు దేహములకు మంచి నిర్మాణశక్తి యొసంగును. బలహీనతచెందిన నరములకు ప్రకృతిమార్గమున అత్యద్భుతమగు దార్ఢ్యత నొసంగును. అది శాశ్వతమైనగుణ మొసంగునేగాని తాత్కాలికముగా కొంచెము ఉపశమనము గావించునది కాదు.


ప్రతి మందులదుకాణములోను దొరకును.

ఆయుర్వేదాశ్రమం - మద్రాసు.


డిస్ట్రిబ్యూర్లు:— అమర్చంద్ బోబాచంద్, మద్రాసు.

నేషనల్ హెవీ ఆయిల్ యింజనులు

అతి తక్కువ ఖర్చులో పనిచేయునట్లు ప్రత్యేకముగా తయారుగావింపబడినవి



అన్ని సైజులు స్టాకులో నున్నవి.
సోల్ ఏజంట్లు:—
ALFRED HERBERT (India) Ltd.,
First Line Beach, MADRAS.
హెడ్ ఆఫీసు, కలకత్తా.
ఏజంట్లు:— ప్యారీ అండ్ కో లిమిటెడ్
(2) మదరాసు.



ఆదర్శమగు టీవేళల బిస్కత్తులు

కార్సు మధ్యాహ్న టీవేళల బిస్కత్తులు.

("ఏ" తరగతి)

సరసమగు ధరలో పలురకములగు టీవేళల బిస్కత్తులు వాడుడు.

తయారు చేసిన వారు (290)

కారు ఆఫ్ కార్లయిల్, ఇంగ్లండు.

ఘాటు, సువాసన, రుచి ఆరోగ్యము కలిగించు

టిటి లేక టిటి దశావతారము

మిస్కి యింగువనే ఉపయోగింపుడు

అన్ని హోట్లను దొరకును.

డైరెక్టు యింపోర్టర్సు:—

రాషిడ్ జామ్‌షెడ్ సన్సు అండ్ కంపెనీ,

222 గోవిందప్పనాయకన్ వీథి, జి. టి. మద్రాసు.

కే. ఎఫ్. నారీమనుగారిరాక

ఏ. నారాయణపిళ్ళగారిపక్షమున వాదించుటకు వచ్చుట

నల్లజండాలవారి నిరసనోక్తులు

త్రివేండ్రం, మార్చి 30:—

రాజద్రోహమునకు ఆరెస్టుచేయబడిన ఏ. నారాయణ పిళ్ళగారిపక్షమున వాదించుటకు ఢిల్లీనుండి పంపిన సంఘమువారి ఆహ్వానమునపైని యీ కేసులో వాదించుటకు విమానమునమీద కే. ఎఫ్. నారీమనుగారు నేడు మధ్యాహ్నము మించటికి వచ్చిరి.

కొంతమంది నల్లజండాలను పట్టుకొని ఆచటికివచ్చి "నారీమనుగారు బొంబాయి వెళ్లుడు" అని కేకలు వేసిరి.

నారీమనుగారి నాహ్వానించిన సంఘమువారు వారికి అనుకూలురుగానుండు వాదనుగూడ వచ్చిరి.

జిల్లామేజస్ట్రేటు నోటీసు

నారీమనుగారి రాకవిషయమున రెండువేలమంది వరకును సభలు జూకేగింపులు సాగకతములు మున్నగునని జరుగగూడదని జిల్లామేజస్ట్రేటు పంపిన నోటీసు సంఘ సభ్యుల కందజేయబడెను. నారీమనురాకకు ప్రతికూలవాదులు చాలమంది యున్నారు. నారీమనుగారిని పట్టుకొనుటకు సభలను జరిపినచో ఆల్లకుల జరుగును, నారీమనుగారు సభలలో నుపన్యసింపగూడదు. అని నోటీసులో నున్నది. ఈ నోటీసునకలు విమానశాలవద్ద నారీమనుగారికిగూడ నందజేయబడెను.

నల్లజెండాలవారిని పోలీసువారు తరిమివేసిరి. నారీమనుగారు మోటారులో తనకొర కేర్పరుపబడిన బంగళాకు వెళ్లిరి.

తిరువాన్కూరు భార్య కొన్నిలు చట్టము ప్రకారము నారీమనుగారు అడ్వకేటుగా నమోదు చేయబడియుండలేదు.

నేడు నారాయణపిళ్ళగారి పక్షమున వాదించుటకు వచ్చితినిగాని ఉపన్యాసముల నిచ్చుటకు కాదేదు. కాపున కేసువిచారణ పూర్తియునవరకును నే నేమియును చేయదలచుకొనలేదు. ఆవల నా కార్యక్రమమును నే నింకను నిర్ణయించుకొనియుండలేదు. మొదట బ్రాడ్లాలకొరకు యీ ప్రభుత్వమువారి నోటీసును పంపిరి. ఈనోటీసును పంపుట కొక నెపముండవలెనుగాన నల్లజండాల వారుగూడ పంపబడిరి. ఇట్టి యుక్తి లన్నియును నాకు తెలియనివి కావు అని నారీమనుగారు నవ్విరి.

(ఆ. ప్రె)

ఆక్టింగు గవర్నరుల నియామకము

సింధు గవర్నరు

కరాచి, మార్చి 30:—

సింధు గవర్నరు సర్ లాన్సలెటు గ్రాహాము గారు జూన్ 15-వ తేదినుండి 4 నెలలు సెలవు పై వెళ్లెదరనియు, బొంబాయి రాజధానిలో కమిషనరుగనున్న జి. హెచ్. గారెటుగారు వీరి స్థానమున సింధు గవర్నరుగ పార్శ్వభాగమునిచే నియమింపబడిరనియు సింధు ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శి నే డొక ప్రకటన గావించిరి.

బీహారు

సంయుక్త రాష్ట్రీయుల గవర్నరులు

ఢిల్లీ, మార్చి 30:—

సంయుక్త రాష్ట్రీయుల గవర్నరు సర్ హరి సింగ్ గారు మేనెలలో సెలవుపై వెళ్లెదరు. వీరి స్థానమున బీహారు గవర్నరుగ నున్న సర్ మారిస్ హాలెటుగారు యు. పి. గవర్నరుగ నియమింపబడెదరు.

బీహారు గవర్నరు సర్ మారిస్ హాలెటు గారి స్థానమున ఇండియా ప్రభుత్వ సభ్యుడు సర్ థామస్‌స్టూయార్టుగారు బీహారు గవర్నరుగ నియమింపబడెదరు.

సర్ థామస్‌స్టూయార్టుగారు బీహారు గవర్నరుగ పనిచేయుచున్నంతకాలము కార్మిక శాఖ కార్యదర్శి ఎ. జి. క్లోగారు ఇండియా ప్రభుత్వ సభ్యుడుగ పనిచేయును.

ఇండియా ప్రభుత్వపు లా మెంబరు సర్ యస్. యస్. సద్కారుగారు జూన్ నెలలో సెలవుతీసికొనెదరు. వారిస్థానమున కలకత్తా హైకోర్టు జడ్జిగ పనిచేసిన సర్. యం. ముకర్జీగారు లా మెంబరుగ పనిచేయుదురట్లే (ఆ. ప్రె)

వందేమాతరం పాట

అహమ్మదాబాదు జిల్లాబోర్డులో మహమ్మదీయసభ్యుల ఆక్షేపణ

అహమ్మదాబాదు, మార్చి 30:—

అహమ్మదాబాదు జిల్లాబోర్డుపరిధిలోని పాఠశాలలో ప్రతిదినము దినకార్యక్రమము ప్రారంభమునటకు వకముగ విద్యార్థులందరు వందేమాతరం గీతమును గాడరలయునని బోర్డువారు కొంతకాలము క్రింద ఒకతీర్మానముగావించియుండిరి. కాని బోర్డువారి పరిపాలనమునందున్న మహమ్మదీయ పాఠశాలల ఉపాధ్యాయులు ఈనిర్ణయమును ఆక్షేపించిరి. నేటిదినము జరిగిన బోర్డు సమావేశములో ఒక ముహమ్మదీయసభ్యుడు ఈవిషయమై ప్రస్తావనతెచ్చి వందేమాతరం గీతము పాడుసమయమున ముహమ్మదీయవిద్యార్థులు ప్రార్థనయందు పాల్గొనకుండుటకు అనుమతినివ్వవలయునని యు ఊరుదూ పాఠశాలలలో వందేమాతరగీతమువకుబదులు "లానలాంమదారెబటం" అనగీతమును పాడుటకు అనుమతింపవలయుననియు ఒక ప్రకరణమునుపపాదించిరి. కొంతచర్చ జరిగినపిమ్మట ఏకగ్రీవముగ ఈ ప్రకరణ ఆమోదింపబడెను. (ఆ. ప్రె.)

బీహారు జమీందారుల కాంగ్రెసు ఒడంబడిక

జమీందారులరాయబారము మహాత్ముని సందర్శింపనుండుట

పాట్నా, మార్చి 30:—

ఇటీవల బీహారులో జమీందారులకు కాంగ్రెసువారికి ఒకఒడంబడిక కుదిరినది. కాని బీహారుప్రభుత్వమువారు ఈ ఒడంబడికలో కొన్ని మరతులను పాటించుట లేదని జమీందారులు అసంతృప్తి ప్రకటించుచున్నారు. బీహారు భూస్వాముల సంఘమువారు ఇటీవలనే సమావేశమై బీహారుకాంగ్రెసు ప్రభుత్వమువారు ఒడంబడికకు విరుద్ధముగ ప్రవర్తించుటను గురించి గాంధిమహాత్మునకు తెలియజెప్పుటకై దర్భాంగ మహారాజు, రాజాంధరిసింగు, రావుబహదుర్ కామనందనసాహేబు, జయప్రకాశ నారాయణసింగుగార్లను ఒకరాయబారవర్గముగ నేర్పరచిరి. (ఆ. ప్రె.)

పండిత నెహ్రూ గారు

అలహాబాదుకు ప్రయాణమగుట

లక్నో, మార్చి 30:—

పత్తు దినములు విశ్రాంతితీసికొనుటకై ఆల్మోర కొండలకు వచ్చిన పండిత నెహ్రూగారు నిన్నటిదినమురాత్రి అలహాబాదునకు ప్రయాణమైరి. అలహాబాదునుండి కాంగ్రెసు కార్యసంఘసమావేశమునకై నెహ్రూగారు కలకత్తాకు ప్రయాణమయ్యెదరట. (ఆ. ప్రె.)

జమీందారీ ఎస్టేట్లపై హోచ్చుశిస్తు

మహారాష్ట్ర శాసనసభలో బిల్లు ఆమోదింపబడుట

నాగపూరు, మార్చి 30:—

రెవెన్యూమంత్రి పి. వి. గొల్ గారు ప్రతిపాదింపగా మధ్యరాష్ట్రీయుల ఎస్సెంబ్లీవారు రివిజన్ అఫ్ లాండు రెవెన్యూ ఎస్టేట్సు బిల్లును శాసనముగావించిరి. 105 జమీందారీ ఎస్టేట్లపైనున్న రెండు లక్షలవరకు పెంచి గ్రామస్థుల అవసరములకై ఈద్రవ్యమును వినియోగించుటకు బిల్లు సంకల్పించుచున్నది. బిల్లులో తెలుపబడిన మొత్తమును తగ్గించుటకు ప్రభుత్వ ప్రతికూల పక్షపాతులు గావింపబడిన ప్రయత్నములు విఫలములయ్యెను. మార్పులు లేకుండ బిల్లును సభవారంగీకరించిరి.

అడ్ జోర్న్‌మెంటు ప్రతిపాదనము

మార్చి 27 తారీఖున చిట్నిస్ పార్కులో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వాధికారులు మంత్రులకు తగిన రక్షణము సంఘక పోయినందుకు అసమ్మతి తెలుపుచు బ్రాహ్మణేతర పార్టీ సభ్యుడగు పి. ఎస్, పటిల్ గారు ఒక అడ్ జోర్న్‌మెంటు ప్రతిపాదనమును గావింపదలచిరి. ప్రధాని అభ్యంతరము చెప్పుచు విషయ మంతముఖ్యమైనది గాదనియు, ఆఘ్యముగా దానికి నోటీసివ్వ బడెననియు చెప్పెను. జఫర్ హుస్సేన్ విదుదల విషయమై మంత్రివర్గము యొక్క అభిప్రాయమును ప్రజలకు తెలుపుటకు ఆ సభ యేర్పాటు చేయబడెనని, సభలో మంత్రులకు పరిపూర్ణమైన రక్షణ మెసంగ బడియుండలేదను మాట సత్యము కాదనియు ప్రధాని చెప్పెను. ప్రతిపాదకుడు అవసరమని తలచినంత రక్షణము ప్రజాప్రతినిధులను ప్రభుత్వమువారికి అవసరము లేదని ఆయన చెప్పెను. అధికారులు తోడ్పాటు లేక యే కాంగ్రెసు మంత్రులు ప్రజల నెదుర్కొన జాలియున్నారని ఆయన చెప్పెను.

అధ్యక్షుడు ప్రధాని వాదము నంగీకరించి అడ్ జోర్న్‌మెంటు ప్రతిపాదనమును త్రోసివేసెను. (ఆ. ప్రె.)

జప్తుచేయబడిన భూములు

బొంబాయిమంత్రుల ప్రకటనము

బొంబాయి, మార్చి 30:—

జప్తుచేయబడిన భూములలో కొన్ని తిరిగి భూమండలు కిప్పింపబడెననియు, తిక్కినదానిని మయిమై రాయబారములు జరుగుచున్నవనియు బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిలులో ఆర్థికమంత్రి యగు ఏ. బీ. లాతేగారు చెప్పిరి. పెరతుపెట్టి విశానుండునో తెలుపవిలైనను తెలుపుట ప్రజాక్షేమకరముగాదని ఆయనచెప్పెను. ఆమరణపు లెట్టివో ప్రస్తుత సమయమున చెప్పుటకుగూడ వీలు లేదని ఆయన చెప్పెను.

ఈ భూములకు ప్రభుత్వమువారు విపరీతమైన ధరపెరవరని సభవారనుకొనగూడదని లెవెన్యూ మంత్రియగు మురార్జిదేశాయిగారు చెప్పిరి. తాను కొన్న భూమిని మరమ్మతు చేసి బాగుచేసెనని యెవ్వరైనను చెప్పగలో కండ్లకు యెంత అభివృద్ధి కనబడుచున్నదో అంతధరను యిత్తురని యు బాగుచేసితిమని చెప్పినవారు కోరిన ధనమంతయు నెన్నటికిని యివ్వరనియు అయన చెప్పెను (ఆ. ప్రె.)

మునిసిపాలిటీలలో నామినేషనుపద్ధతి

రద్దుచేయుటకు బొంబాయిప్రభుత్వబిల్లు

హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గములు రద్దగును

బొంబాయి, మార్చి 30.—

బొంబాయి మునిసిపలు బరోస్ ఆక్టును పవరించుబిల్లు నేడు ఎసెంబ్లీలో స్థానిక స్వపరిపాలనశాఖామంత్రిపటేల్ గారిచే ప్రతిపాదింపబడెను. మునిసిపల్ బోర్డు లన్నిటిలోను నామినేషనుల పద్ధతిని రద్దుచేయుటకు బిల్లు సంకల్పించుచున్నది. బిల్లుద్వారా అవసరమైనప్పుడెల్ల హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి స్త్రీలకు ఎన్నికల పద్ధతిపై స్థానములు ప్రత్యేకింపబడును. స్థానములను ప్రత్యేకించు పద్ధతి ఆయా సంఘముల జనాభానుబట్టి యుండును. సంయుక్త నియోజక వర్గములు కావలెనా లేక ప్రత్యేక నియోజక వర్గములు కావలెనా యని నిర్ణయించుకొనుటకు మహమ్మదీయులకు హక్కొసంగ బడుచున్నది.

బిల్లును స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి ప్రతిపాదించుచు ప్రత్యేక నియోజకవర్గములు కలిగియుండు అధికారము మహమ్మదీయులకు తొలగింపబడియుండలేదని చెప్పెను. మహమ్మదీయులకెట్టి ఓటింగుపద్ధతి కావలెనో తెలుపుహక్కు భారతదేశ రాజ్యాంగ చరిత్రలో ప్రథమతః నిప్పుడొసంగబడుచుండెను. హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గములట్టి వెట్టుట పూనాపాక్టుప్రకారము విరుద్ధము. సంయుక్త నియోజకవర్గములవలన పైతరగతులవారన్న, వెనుకబడిన తరగతుల వారును పన్నిహితమనుటకు వీలుకలుగునని యు, మత పైనమ్యుమును తొలగించి జాతీయభావమును కలుగచేయుటకది తోడ్పడునని యు ఆయనచెప్పెను.

మహమ్మదీయుల ఓటింగు పద్ధతిని తొలగించుటకు ఖాన్‌సాహెబు ఫెయిజ్ మహమ్మద్ (లీగు) గారు రెండు సవరణలు ప్రతిపాదించిరి.

ప్రత్యేక నియోజకవర్గములు మహమ్మదీయులకు లాభముకలుగజేయునని ముస్లిమ్ లీగు పార్టివారు భ్రమపడవలదని జమ్ము చాను మెహతాగారు చెప్పిరి. ప్రత్యేక నియోజకవర్గములను తీవ్రముగా ఖండింపక మహమ్మదీయులు తమ యభిప్రాయమును ప్రకటించుటకు పీలగుచ్ఛాజును బిల్లులో నిమిడ్చినందుకు జమ్ము చాను మెహతాగారు ప్రభుత్వమువారిని ఖండించిరి.

